7th ANNIVERSARY
22nd October, 2025

www.prajapaksham.in

# ప్రజాపక్షం

ప్రతి అక్షరం ప్రజల కోసం

PRAJAPAKSHAM ★★★

సంపుటి 08, సంచిక: 305 | సోమవారం | 06-10-2025 | కరీంనగర్ | Published from: Karimnagar, Hyderabad, Khammam, Mahabubnagar | పేజీలు: 12+8 | వెల రూ. 5.00



సమాజం
రూ॥ 60/-
పేజీలు: 64
ప్రతులకు:
నవచేతన పబ్లిషింగ్ హౌస్
గిరిప్రసాద్ భవన్, బండ్లగూడ(నాగోల్),
హైదరాబాద్-68, ఫోన్: 29884454/53
Email ID: navachethanaph@gmail.com
నవచేతన బుక్ హౌస్
అబిడ్స్, బండ్లగూడ,
హిమాయత్‌నగర్ (హైదరాబాద్)
హన్మకొండ.


# శ్రద్ధాంజలి



## కీ.శే. శ్రీమతి పురిటిపాటి విజయలక్ష్మి

(1951 – 05/10/2025)

ప్రేమకు ప్రతిరూపంగా.. ధైర్యానికి నిలువుటద్దంగా..
మా వెన్ను తట్టి నడిపించిన మీరు భౌతికంగా దూరమైనా..
మా హృదయాల్లో ఎప్పటికీ నిలిచే వుంటారు.

భర్త
**పి. వీరా రెడ్డి**

సోదరుడు
**పి.పి. రెడ్డి - పి. రమ**

కుమారులు
**పి.వి. కృష్ణా రెడ్డి – పి. సుధారాణి**
**పి.వి. సుబ్బా రెడ్డి – పి. సుమలత**

కుమార్తె
పి. ప్రసన్న కుమారి – పి. నాగి రెడ్డి

## పెద్దకర్మ

2025 అక్టోబరు 15వ తేదీ
బుధవారం


**స్థలం:**
**హైటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్,**
**హైదరాబాద్.**

meil family




# సాహిత్యంలో 'నోబెల్' ఎవరికో?

అత్యంత ప్రతిష్టాత్మకంగా భావించే నోబెల్ బహుమతి, సాహిత్యంలో ఈసారి ఎవరికి లభిస్తుందనేది ఆసక్తి రేపుతున్నది. ప్రపంచ సాహిత్యవేత్తలు ఆసక్తిగా ఎదురు చూసే 2025 నోబెల్ సాహిత్య బహుమతి ఫలితాలు ఈనెల 9వ తేదీ గురువారం నాడు, స్వీడిష్ అకాడమీ ప్రకటించనుంది. ఎప్పటి మాదిరిగానే ఈసారి కూడా పేర్లు అత్యంత రహస్యంగా ఉంచారు. అయితే, ఎప్పటిలాగానే, ఈసారి కూడా ఊహాగానాలు వినిపిస్తున్నాయి. చర్చలు జరుగుతున్నాయి. అభిమానుల ఆత్రుత ప్రపంచ సాహిత్యవర్గాల్లో ఉత్సాహాన్ని నింపుతున్నది. ఈసారి 'నోబెల్' ఒక ప్రసిద్ధ నవలా రచయితకా? లేక లోతైన కవిత్వానికి విఖ్యాతి చెందిన కవికా? లేకపోతే సమాజానికి సవాళ్లు విసిరే వేదికపై ఆలోచనల విస్ఫోటనం చేసే నాటక రచయితకా? ఎవరిని ఈ అదృష్టం వరిస్తుందో చెప్పలేని పరిస్థితి. కొన్ని సందర్భాల్లో అకాడమీ ఊహించని రచయితలను ఎన్నుకోవడం, లేదా పలువురి మన్ననలు పొందినా ఇంతవరకు బహుమతి రాని మహాకవులను సత్కరించడం జరుగుతూ ఉంటుంది. గత ఏడాది ఈ గౌరవాన్ని దక్షిణ కొరియా రచయిత్రి హాన్ కాంగ్ గెలుచుకుంది. చరిత్రాత్మక గాయాలను లోతైన కావ్యాత్మక ప్రోజ్ ద్వారా ఎదుర్కొంటూ, మానవ జీవిత నాజూకుతనాన్ని ప్రతిబింబించే సాహిత్య సృష్టిని దృష్టిలో ఉంచుకొని ఆమెను సత్కరించారు. ఈ విజయంతో కొరియన్ సాహిత్యం ప్రపంచ వేదికపై మరింత ప్రత్యేక స్థానం సంపాదించింది. కాగా, ఈ ఏడాది ఈ ఘనమైన పురస్కారాన్ని గెలిచే అవకాశమున్నవారిగా సాహిత్య ప్రపంచంలో తరచూ చర్చకు వస్తున్న పేర్లలో, ఆస్ట్రేలియాకు చెందిన కథనతత్వశాస్త్రసంపన్న గద్యరచయిత జెరాల్డ్ మర్‌నేన్ ముందు వరుసలో ఉన్నాడు. హంగరీకు చెందిన




ఆపోకలిప్టిక్ భావనలతో కూడిన తత్వభరిత నవలా రచయిత లాస్లో క్రాస్నహోర్కై, జపాన్‌కు చెందిన భావోద్వేగ పూరిత, అలౌకిక కల్పిత కథల మాంత్రికుడు హారుకి మురకామి, రుమేనియాకు చెందిన సాంకేతికంగా సంక్లిష్టమైన, స్వప్నాత్మక రాయకళలో నిష్ణాతుడు మిర్చా కర్తరెస్కు, కెనడాకు చెందిన ప్రఖ్యాత కవయిత్రి, వ్యాసరచయిత్రి అన్నే కార్సన్, మెక్సికోకు చెందిన క్రిస్టినా రివేరా గార్సా, అమెరికా పోస్ట్‌మోడర్న్ మహాగిరి థామస్ పించ/ ప్యునైటెడ్ కింగ్‌డమ్ (యుకె), భారత మూలాలుగల మాంత్రిక వాస్తవవాద ప్రతినిధి, అభివ్యక్తి స్వేచ్ఛకు అంకితధారి సల్మాన్ రష్దీ కూడా రేసులో ఉన్నారని అంటున్నారు. ఎంతో మంది హేమాహేమీలు ఈ పురస్కారం కోసం ఎదురుచూడడం రివాజు. ప్రపంచ నోబెల్ చరిత్రలో సాహిత్య బహుమతి ఎల్లప్పుడూ ప్రతీకాత్మకమే. ఎందుకంటే ఇది కేవలం ఒక రచయితకే గౌరవం కాదు, ఆయన లేదా ఆమె ప్రాతినిధ్యం వహించే భాష, సంస్కృతి, చరిత్ర, సామాజిక అనుభవాలకూ గుర్తింపు లభిస్తుంది. ఈ అవార్డు సాధారణంగా పదుల సంవత్సరాల పాటు రహస్యంగా ఉంచిన నామినేషన్లలోంచి ఎంపికయినా, సాహిత్యాభిమానులు తమ ఊహాగానాలను పంచుకోవడం ఆనందంగా స్వీకరించే సంప్రదాయం కొనసాగుతోంది. ఈ ఏడాది విజేత ఎవరైనా, ఆయన లేదా ఆమె రచనలు సమకాలీన ప్రపంచాన్ని లోతుగా ప్రతిబింబిస్తూ, మానవ అనుభవాన్ని మలచే శక్తి కలిగి ఉంటారన్నది మాత్రం నిజం. ప్రపంచంలోనే అత్యున్నత సాహిత్య బహుమతిగా పేర్కొనే నోబెల్ సాహిత్య పురస్కారాన్ని స్వీడిష్ అకాడమీ ప్రతి ఏటా అందిస్తుంది. ఈ పురస్కారాన్ని స్వీడన్ పరిశ్రమవేత్త ఆల్ఫ్రెడో నోబెల్ 1895లో తన ఆఖరి రోజుల్లో ఏర్పాటు చేశాడు. ఆయన ఇందుకోసం 31 మిలియన్ స్వీడిష్ క్రోన్ల సొంత ఆస్తిని ఉపయోగించి సాహిత్యం, శాస్త్రం, శాంతి రంగాల్లో అత్యుత్తమ కృషికి సంవత్సరానికి బహుమతులు ప్రకటించాలనుకున్నారు. కాగా, నోబెల్ సాహిత్య పురస్కారం సాహిత్య రంగంలో అత్యుత్తమ, ప్రేరణాత్మక, సమకాలీన రచనలు చేసిన రచయితలకు ఇస్తారు. సాధారణంగా ఈ పురస్కారం ఒక రచయిత సమగ్ర రచనా జీవితాన్ని ఆధారంగా తీసుకుని ఇస్తారేతప్ప, కేవలం ఏ ఒక్క రచనకు కాదు. సాహిత్య పురస్కారం ఆలోచనాత్మక దిశలో అత్యుత్తమ కృషి చేసిన రచయితకి ఇవ్వాలని ఆల్ఫ్రెడో నోబెల్ స్పష్టం చేశాడు. 1901 నుండి ఇప్పటి వరకూ ఈ అవార్డును ప్రతి సంవత్సరం అందిస్తున్నారు. స్వీడిష్ అకాడమీ సభ్యులు, ఇతర సాహిత్య సమాజాల ప్రతినిధులు, పూర్వ నోబెల్ విజేతలు, ప్రొఫెసర్లు రచయితల పేర్లను సూచిస్తారు. ప్రతి సంవత్సరం ఫిబ్రవరి ఒకటో తేదీ వరకు పేర్లను స్వీకరిస్తారు. తర్వాత వచ్చిన జాబితాను 20 మందికి కుదిస్తారు. అనంతరం మళ్లీ చర్చించి, 'టాప్–' జాబితా సిద్ధమవుతుంది. నాలుగు నెలలు వీరి రచనలు చదువుతారు. అనంతరం కమిటీ ఓటింగ్ ద్వారా విజేతను ఎంపిక చేస్తుంది. నోబెల్ సాహిత్య పురస్కారాన్ని పొందడం అనేది సాహిత్య ప్రపంచంలో ఉన్నతమైన గౌరవంగా పరిగణిస్తారు. ఇది రచయిత, వారి రచనా సృజనలకు అంతర్జాతీయ గుర్తింపు లభిస్తుంది. అంతేగాక, వారి రచనలు ప్రపంచవ్యాప్తంగా పాఠకుల దృష్టిని ఆకర్షిస్తాయి. ప్రతి సంవత్సరం డిసెంబర్ 10న, నోబెల్ మరణాంక దినంపై స్వీడన్ రాజకు చేతులమీదుగా ఈ బహుమతి అందజేస్తారు. అందుకోసం ఒక వైభవమైన వేడుక నిర్వహిస్తారు.

**— సత్యశ్రీ**


> ఇప్పటి వరకూ 25 భాషలకు చెందిన 121 మంది రచయితలు (103 మంది పురుషులు, 18 మంది మహిళలు) నోబెల్ సాహిత్య బహుమతి పొందారు. 1907లో రుద్యార్డ్ కిప్లింగ్ ఈ అవార్డును స్వీకరించినప్పుడు అతని వయసు 41 సంవత్సరాలు. ఇప్పటి వరకూ నోబెల్ పురస్కారాన్ని అందుకున్న అత్యంత పిన్న వయస్కుడు ఆయనే. గత ఏడాది దక్షిణ కొరియా రచయిత్రి హాన్ కాన్‌కు ఈ ప్రతిష్టాత్మక అవార్డు లభించింది. మె మానవత్వంపై గాఢమైన భావోద్వేగంతో పోత ప్రోసే ఎరో-టిక్ ప్రోసను రాసిన రచయిత్రిగా గుర్తింపు పొందింది.
>
> ముఖ్య నోబెల్ పురస్కార గ్రహీతలు
> సలీ ప్రుధోమ్ (1901)
> రుద్యార్డ్ కిప్లింగ్ (1907)
> సెల్మా లాగర్‌లఫ్ (1909)
> రవీంద్రనాథ్ ఠాగూర్ (1913)
> ఎర్నెస్ట్ హెమింగ్వే (1954)
> అబ్దుల్‌రజాక్ గర్నాహ్ (2021)
> హాన్ కాంగ్ (2024)

## 'తొలి కవి' ప్రుధోమ్



నోబెల్ పురస్కారాన్ని అందుకున్న తొలికవిగా ఫ్రాన్స్‌కు చెందిన సలీ ప్రుధోమ్ చరిత్రలో నిలిచి పోతాడు. 1901లో ఈ అవార్డును స్వీకరించిన ప్రుధోమ్ సాహిత్యంలో అంతర్ముఖత, తాత్వికత, పర్నాసియన్ ఉద్యమ భావనలు స్పష్టంగా కనిపిస్తాయి. నాటి సామాజిక, ఆర్థిక పరిస్థితులు, కట్టుబాట్లను కూడా వివరిస్తాడు. అతనిని మొదటి లిరికల్ (ఆత్మాభివ్యక్తి) కవిత్వ నిపుణుడిగా పేర్కొంటారు. పర్నాసియన్ ఉద్యమంలోని వైఖరి, అంటే నిగూఢత, శ్రేణి, సౌందర్య ప్రమాణాలను పునరుద్ధరించటానికి విశేషంగా కృషి చేశాడు. ప్రుధోమ్ కవిత్వాన్ని ప్రధానంగా రెండు దశలుగా విభజించవచ్చు. మొదటి దశలో అతని కవిత్వం వ్యక్తిగత ప్రేమ విఫలతలు, విచారం, మెలాంచాలియా వంటి భావోద్వేగాలతో నిండివుంటుంది. 'లే వేస్ బ్రిస్' వంటి కవిత్వం ఈ దశకు ఉదాహరణ. తర్వాత అతను వ్యక్తిగత భావోద్వేగాలను వదిలి, తత్వ, విజ్ఞానం, న్యాయ నిర్మాణాలపై అధ్యయనం చేసే దిశగా ఆలోచనలు మార్చుకున్నాడు. అతని 'లా జస్టిస్' (న్యాయం), 'లే బొన్హర్' (సంతోషం) వంటి కవితలు ఈ తాత్విక భావాలకు అద్దం పడతాయి. ప్రుధోమ్ తన కవిత్వంలో శాస్త్ర ఆధారిత, తాత్విక అంశాలను ప్రవేశపెట్టడం ద్వారా సాహిత్యంలో సైన్సును తాత్వికతతో కలిపే ప్రయత్నం చేశాడు. సాహిత్య శైలిలో అతని కవిత్వం సున్నితమైన ఆలోచనలను ప్రతిబింబిస్తుంది. అతని బాణీలలో ఒక త్యాగసూత్రం ఉంది. ప్రుధోమ్ రచనలు ప్రారంభంలో వ్యక్తిగత ప్రేమపై దృష్టి పెట్టినప్పటికీ, కాలానుగుణంగా అతను సమాజానికి, న్యాయానికి, మానవ శక్తికి ప్రతీకలుగా మారాయి. కొత్త అంశాలను పాఠకులకు పరిచయం చేయడంతో పాటు, వాటిపై ఆలోచించేలా గొప్ప కవిత్వం రాశాడు. అతని రచనలు భావోద్వేగాల అతి సూక్ష్మ మైన వ్యక్తీకరణతో పాటు హృదయానికి హత్తుకొనే తాత్వికత కలిగి ఉంటుంది. మొత్తం మీద, ప్రుధోమ్ సాహిత్యం పర్నాసియన్ ఉద్యమ ఆశయాలను ప్రతిబింబిస్తూ, కళను శాస్త్రం, తత్వం, మానవీయతతో సంయోగపరిచే ఒక ప్రత్యేక శైలిగా ముద్రపడింది. ఈ లక్షణమే అతనిని 19వ శతాబ్దపు ఫ్రెంచ్ కవులలో ముఖ్యస్థానంలో నిలబెట్టింది.

## లోతైన భావం..





సలీ ప్రుధోమ్ ప్రసిద్ధ రచన 'లే వేస్ బ్రిస్' (పగిలిన జాడీ) అత్యంత భావ గర్భితమైనది. రచయిత ఇందులో గొప్ప ప్రయోగం చేస్తాడు. ప్రుధోమ్ జాడీని తీసుకొని, దానిపై దుమ్మును పోగొట్టడానికి ఊదుతున్నప్పుడు, సన్నటి చారికలా ఉన్న పగులు కనిపిస్తుంది. మనిషి హృదయానికి తగిలిన గాయంతో రచయిత ఆ పాత్రకు ఉన్న పలుగును పోలుస్తాడు రచయిత. ఆ పలుగు ఎవరికీ కనిపించదు. జాడీలోని నీరు కూడా బయటకు రాదు. అన్నిటినీ తట్టుకుంటూ, గాయాన్ని భరిస్తున్న ఆ జాడీని అతను హృదయం గాయపడిన మనిషితో పోలుస్తాడు ప్రుధోమ్. గిన్నెలో అతి సున్నితమైన లోపం ఉంటుంది. ఎవరైనా బలంగా పట్టుకుంటే ముక్కచెక్కలైపడోతుంది. అత్యంత జాగ్రత్తగా దానిని చూసుకోవాలి. ఈ లక్షణాలను అతను విఫల ప్రేమకు, పగిలిన గుండె పడే వేదనకు, అనవసర దెబ్బరు హృదయ మరణాన్ని శాసించే విధానానికీ ముడిపెడతాడు. ఈ కవితలో ప్రుధోమ్ భావప్రయోగం సున్నితమైన మెలాంచాలియా, గాఢమైన మానసిక వేదనకు అద్దకాలు వేసి, మనిషి హృదయ సున్నితత్వాన్ని వివరిస్తాడు. హృదయానికి తగిలే దెబ్బ కూడా గిన్నె (వేస్)పై ఉన్న పగులు మాదిరిగానే ఎవరికీ కనిపించదు. పలిగిందనే సందేహం కూడా ఎవరికీ రాదు. కానీ, చిన్నపాటి ఒత్తిడికి ముక్కలైపోతుంది... గుండెమాదిరిగానే. ప్రేమ హృదయానికి చెందిన పరిమితి, అధిగమించలేని విచారం... కలిసిపోయే ఆశల మధ్య సాన్నిహిత్యం. సాధారణ దృక్కోణానికి అతని పరిశీలన పూర్తి భిన్నం. మరణ ఊహలను, వివక్ష, దయనీయత భావాలను ఆలోచించ చేయడం ప్రుధోమ్ కవిత్వ లక్షణం. ప్రేమ, న్యాయం, మానవ స్వభావం వంటి సున్నితమైన అంశాలను అతను నర్మగర్భంగా చెప్తాడు. తన సాహితీ ప్రస్థాన తొలిదశలో అతని తాత్విక ధోరణికి 'లే వేస్ బ్రిస్' తిరుగులేని ఉదాహరణ.

# ప్రధాన సమస్యలపైనే నైపాల్ రచనలు



భారత మూలాలున్న విద్యాధర్ సూరజ్‌ప్రసాద్ నైపాల్ (వివిఎస్ నైపాల్) ట్రినిడాడ్ అండ్ టొబాగోలోని చగువానాస్‌లో జన్మించాడు. యునైటెడ్ కింగ్‌డమ్ (యుకె)లో స్థిరపడ్డాడు. 2001లో నోబెల్ సాహితీ పురస్కారాన్ని అందుకున్నాడు. వలసరాజ్యాల పతనం తర్వాత పుట్టుకొచ్చిన ఉదారవాద విధానాలపై నిరంతరం సందేహాలు వ్యక్తం చేసిన వ్యక్తి నైపాల్. అతని రచనల్లోనూ ఇవే అంశాలు కీలకంగా ఉంటాయి. సమకాలీన కీలక సమస్యలపై తన అభిప్రాయాలను వెల్లడించడానికి నైపాల్ ఎప్పుడూ భయపడలేదు. పరిస్థితులతో రాజీ పడలేదు. కొంతమంది అతనిని ధైర్యవంతుడిగా పేర్కొంటే, మరి కొంత మంది వివాదాస్పద రచయిగా ముద్ర వేశారు. ఏరకంగా చూసినా, నైపాల్ మాదిరి తన ప్రతిష్టను తానే దెబ్బతీసుకునే రీతిలో రచనలు చేసిన వ్యక్తులు చాలా అరుదు. వలసవాదం నుండి ఇస్లాం వరకు దేనినీ అతను విడిచిపెట్టలేదు. ఆఫ్రికాలో జాతీయవాదం అపహాస్యానికి గురవుతున్న విషయాన్ని సైతం అతను ప్రస్తావించాడు. 20వ శతాబ్దపు చివరి దశాబ్దంలో, యువతరం పాఠకులు ఆయన సాహిత్యానికి విపరీతంగా ప్రభావితమయ్యారు. అణచివేతకు గురైన చరిత్రలను ఆయన రచనల్లోనే తెలుసుకున్నారు. నైపాల్ రచనలు అశాంతికి, మానసిక సంఘర్షణకు నిదర్శమని పేర్కొనేవారు కూడా ఉన్నారు. ప్రారంభ జీవితం వలసరాజ్యాల ఒప్పంద చరిత్ర.. తత్ఫలితంగా దక్షిణాసియా ఉపఖండం నుండి ఆఫ్రికా, కరేబియన్ ప్రాంతాలకు ప్రజల బలవంతపు తరలింపు వంటి సంఘటనల నడుమ గడిచింది. 1833 (బానిసత్వం రద్దు) తర్వాత, 1922 వరకూ ఐరోపా దేశాల వలసపాలన కింద ఉన్న ప్రాంతాలలో చెరకు తోటల్లో పని చేయడానికి సుమారు 35 లక్షల మంది భారతీయులను బలవంతంగా తరలించారు. రుణ బకాయిలు చెల్లించడంలో విఫలం కావడమే వారు చేసిన నేరం. ఈ విధంగా వెళ్లిన భారతీయులు, ఇండియన్, పసిఫిక్ మహాసముద్రాలకు ఆవల వివిధ దీవుల్లో శ్రామికులుగా చేరాల్సి వచ్చింది. దక్షిణాఫ్రికా, ట్రినిడాడ్, ఫిజి వంటి భిన్నమైన దేశాలలో స్థానిక సంప్రదాయలకు, భారతీయ విశ్వాసాలకు మధ్య వారు ఎన్నో సమస్యలు ఎదుర్కొన్నారు. ఎంతో ఘర్షణను చవిచూశారు. మానసిక, శారీరక బాధలను దిగమించి, బతుకు పోరాటం సాగించారు. ఇలాంటి లక్షలాది కుటుంబాల్లో నైపాల్ కుటుంబం కూడా ఒకటి. నైపాల్ తండ్రి సీపర్సాడ జర్నలిస్టుగా మారాడు. గార్డియన్ పత్రికకు తొలి ఇండో–ట్రినిడాడియన్ రిపోర్టర్‌గా పని చేశాడు. కుటుంబాన్ని ఆర్థిక సమస్యల నుంచి గట్టెక్కించాలన్న ఆశతో చిన్నచిన్న కథలు రాసేవాడు. అనంతరం లండన్‌కు తరలివెళ్లాడు. కుటుంబంతోపాటు యుకె చేరుకున్న నైపాల్ అక్కడే పెరిగాడు. చిన్నతనంలో తాను చూసిన సామాజిక పరిస్థితులు, ఎదుర్కొన్న సమస్యలు అతని సాహిత్యానికి ప్రధాన ఇతివృత్తాలుగా మారాయి. 'ఎ హౌస్ ఫర్ మిస్టర్ బిశ్వాస్', 'ఫ్లాగ్ ఆన్ ది ఐలాండ్', 'ది సఫరేజ్ ఆప్ ఎల్విరా', ది మిస్టిక్ మాన్సూర్' వంటి రచనలు నైపాల్‌కు కీర్తిప్రతిష్టలను ఆర్జించిపెట్టాయి. ట్రినిడాడియన్ జీవితాల రిజిస్టర్‌ను సార్వత్రికంగా మార్చేందుకు నైపాల్ చేసిన కృషిని నేటికీ కొంతమంది పోస్ట్‌కలోనియల్ రచయితలు గుర్తిస్తున్నారు. ఆ ఆశయాన్ని ఆచరిస్తున్నారు. నైపాల్‌కు మన దేశంతో సంబంధం లేకపోయినా, అతని రచనల్లో భారతీయ సామాజిక, ఆర్థికాది అంశాలు లేకపోయినా, కేవలం భారత మూలాలు ఉన్నందుకే అతనిని మన జాబితాలోనే చేర్చుకుంటున్నాం. ఇలావుంటే, దేశానికి స్వాతంత్ర్యం రాకముందు, 1907లో రుడ్యాండ్ కిప్లింగ్ కూడా నోబెల్ సాహిత్య అవార్డును స్వీకరించాడు. మన దేశంలో కాలం గడిపిన కారణంగా, ఆ పేరును కూడా భారతీయుల జాబితాలో చేర్చడం అలవాటుగా మారింది.

## కాలాతీత కవిత్వం




# సాహిత్యానికి ఠాగూర్ 'గీతాంజలి'

ప్రపంచ సాహితీ రంగానికి రవీంద్రనాథ్ ఠాగూర్ అందించిన 'గీతాంజలి' అతనికి ప్రతిష్టాత్మకమైన నోబెల్ సాహిత్య పురస్కారాన్ని అందించింది. ఇది భారతీయ కవిత్వానికి అంతర్జాతీయ గుర్తింపు తీసుకొచ్చిన తేజోమయమైన సంపుటి. బెంగాలీ భాషలో 1910లో వెలువడిన గీతాంజలి పద్యాలను ఠాగూర్ స్వయంగా ఆంగ్లంలోకి అనువదించాడు. ఆ కవితా సంపుటి ఆంగ్ల అనువాదం కారణంగా ప్రపంచమంతటా విస్తరించింది. విశేష ఆదరణ పొందింది. 'గీతాంజలి: సాంగ్ ఆఫరింగ్స్' పేరుతో 1912లో ప్రత్యేక ఆంగ్ల సంపుటి ముద్రితమైంది. ఐరిష్ కవి డబ్ల్యుబి ఏట్స్ ముందుమాట రాసిన ఈ సంకలనాన్ని కవిత్వం, సంగీతం, భక్తి, తాత్వికతల మిశ్రమంగా వెలిసిన ఈ కావ్యంగా పేర్కోవచ్చు. ఈ కావ్యంలో మొత్తం 157 బెంగాలీ పద్యాల్లోంచి 53ను, ఇతర రచనల నుండి మరికొన్ని కలిపి మొత్తం 103 ఆంగ్ల కవితలను ఠాగూర్ స్వయంగా సంకలనం చేసి, ముద్రించారు. యూరప్ సాహిత్యములోనూ తన కవితావ్యాఖ్యానాలకు ప్రాముఖ్యత సంపాదించారు. భక్తి – ప్రేమ – ప్రకృతి – జీవన తాత్వికత అనేవి ఈ భావపల్లవితమైన కవితా సంకలనంలో కీలకాధారాలు. ఠాగూర్ కవిత్వంలోని అత్యద్భుత సౌందర్యం, స్వచ్ఛమైన దైవానుభూతి, జీవన పరమార్థం, స్వేచ్ఛత, ప్రజల సుఖదుఃఖాల్లో వెదజల్లే మానవీయత మెరుపులు ప్రతి పంక్తిలో దర్శనమిస్తాయి. గీతాంజలిలోని ముఖ్యాంశాలపై పరిశీలిస్తే, ఠాగూర్ పేర్కొన్న దేవునితో సంభాషణ – భగవత్ భక్తి – ప్రకృతిని మానవుతో మిళితం చేయడం కనపడుతుంది. అతి సాధారణ పదాల్లో ప్రగాఢ భావనలకు రూపమిస్తోంది. దేశభక్తి, జీవిత మాధుర్యం, లేక లోకానికి వ్యక్తిగత వెతలు, లోతైన తాత్విక ప్రశ్నలు ఈ కవితల్లో ప్రతిధ్వనిస్తాయి. దేశాన్ని శాంతిమయంగా, భయరహితంగా మారుస్తుందనే ఆశ సుస్పష్టంగా కనిపిస్తాయి. ఈ సంకేత సమాలోచనలే గీతాంజలి మహాత్వాన్ని నిరూపించాయి. ఠాగూర్ అత్యంత సరళమైన భాషను ప్రయోగించి మహత్తర భావజాలాన్ని వ్యక్తీకరించగలిగాడు కాబట్టే, ఇది ఖండాంతరాలను దాటుకొని పరుగులు తీసింది. 'విశ్వకవి'గా నిలబెట్టింది. ఆంగ్ల అనువాదంలోనూ ఆయన పదజాలంలో ఉన్న మాధుర్యాన్ని, భావగంభీరతను దీర్ఘంగా నిలిపారు. పాటలైన గీతాంజలి కవితలు స్వాంతానాన్ని, భక్తిని, ఔన్నత్యాన్ని ప్రతిబింబించే గీతాలుగా మారాయి. ఆంగ్ల అనువాదమే కాకుండా, తెలుగు సహా అనేక భారతీయ భాషల్లోకి వివిధ కలం కవులు అనువదించారు. తెలుగులో ఎంతో మంది గీతాంజలిని అనువదించారు. అయితే, చలంగా సుప్రసిద్ధుడైన గుడిపాటి వెంకట చలం అనువాదాన్ని ప్రముఖంగా పేర్కొంటారు. గీతాంజలిని అప్పటి భారతీయ సమాజంలోని ఆధ్యాత్మిక చైతన్యానికి, మానవీయ విలువలకు పట్టం కట్టింది. సంపుటిలో ఎన్నో జీవన సందేశాల్ని ఆనవాళ్ళుగా నిలుస్తాయి. క్షణిక సుఖాన్ని కంటే సార్వకాలిక మౌలిక సత్యాలపై ఠాగూర్ దృష్టి.... తాత్విక దృష్టికోణం... నిరాశను అధిగమించే ఆశాభావం ప్రతి పద్యంలోనూ దర్శనమిస్తాయి. గీతాంజలిలో ప్రకృతి అంతర్గతంగా, జీవిత భాగంగా ఉంటుంది. ప్రకృతి దృశ్యాలు, సుగంధాలు, పక్షులు, నదులను కేవలం పక్కన ఉన్న వస్తువులుగా కాక, జీవాత్మతో కలిసిపోలిన భాగంగా ఠాగూర్ ప్రస్తావిస్తాడు. ప్రకృతికి, జీవజాలానికి ఉన్న అనుబంధాన్ని అన్వేషించినట్లు కవిత్వం వ్యక్తమవుతుంది. ఠాగూర్ కవిత్వంలో మానవీయతా కోణం కూడా కనిపిస్తుంది. జీవితం సుఖదుఃఖాల సమీకరణమని అంటాడు ఠాగూర్. తనను తాను శోధించుకుంటూ, అన్వేషించుకుంటూ ఉంటాడు. జీవితం, మరణం, సృష్టి, అదృశ్య నిజాలు, ఆశ, నిరాశ వంటి భావాలను గొప్పగా ఆవిష్కరిస్తాడు ఠాగూర్. వ్యక్తిగత స్వాధీనం, స్వేచ్ఛ భావనలను 'గీతాంజలి' ద్వారా ప్రధానంగా ప్రతిపాదించాడు. జీవితంలో దైవ సేవ, మానవ సేవ మధ్య సమతుల్యత, అలాగే ఆత్మలోని వెలుగును గుర్తించడం, వెలుగును వదిలిపెట్టకుండా పోరాడడం ఆయన భావన. స్వేచ్ఛ అనేది కేవలం బాహ్య పరిమితుల నుండి విముక్తి మాత్రమే కాక, అంతఃస్వరూపం నుంచి వెలువడి దిగుబడుకోగలకి సామర్థ్యమని ఈ భావం చెపుతుంది. వసుధైక కుటుంబాన్ని, నిస్వార్థ ప్రేమను, అంతులేని కరుణను, ప్రకృతికి జీవుడి ఆత్మసమర్పణను ఠాగూర్ గీతాల్లో గొప్పగా వ్యక్తీకరించాడు. భక్తితత్వం కనిపించినా, అది ఏదో ఒక మతానికి పరిమితంగా చెప్పడానికి వీలులేదు. అదే విధంగా వసుధైక సూత్రం కూడా కులమతాలకు అతీతంగా ఉంటుంది. ఈ రెండు అంశాలే 'విశ్వకవి' ఠాగూర్ కీర్తిని నిలబెట్టాయి. అతనికి నోబెల్ బహుమతిని సంపాదించి పెట్టాయి.

> ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా భారత దేశానికి సంబంధించి ఇప్పటి వరకూ 13 మందికి నోబెల్ పురస్కారం లభించింది. అయితే, భారత పౌరసత్వంతో, భారత్‌లోనే ఉంటూ నోబెల్‌ను పొందిన వారు రవీంద్రనాథ్ ఠాగూర్ (సాహిత్యం, 1913), సివి రామన్ (భౌతికశాస్త్రం, 1930), మదర్ థెరిసా (శాంతి, 1979), అమర్త్య సేన్ (ఆర్థిక శాస్త్రం, 1998), కైలాష్ సత్యార్థి (శాంతి, 2014) మాత్రమే. కాగా, హర్ గోవింద్ ఖోరానా (మెడిసిన్, 1968), సుబ్రహ్మణ్యన్ చంద్రశేఖర్ (భౌతిక శాస్త్రం, 1983), వెంకట్రామన్ రామకృష్ణన్ (రసాయన శాస్త్రం, 2009), అభిజిత్ బెనర్జీ (ఆర్థిక శాస్త్రం, 2019) విదేశాల్లో స్థిరపడిన భారత మూలాలు ఉన్న వ్యక్తులు. వీరితోపాటు, భారత్‌తో ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా సంబంధం ఉన్నవారిలో రొనాల్డ్ రోస్ (వైద్యరంగం, 1902), రుడ్యాండ్ కిప్లింగ్ (సాహిత్యం, 1907), 14వ దలైలామా (శాంతి, 1989), వివిఎస్ నైపాల్ (సాహిత్యం, 2001) కూడా నోబెల్ అందుకున్నారు.

ఈ వారం కవితలు

## బ్రతుకు బహిరంగ రహస్యం!

బ్రతుకుతాయి జీవులు తావులలో
బ్రతుకుతాయి ఏదో ఒక ఆదేరువులో
బ్రతుకుకు బ్రతుకు ఒక క్రతువు
బ్రతుకు బ్రతుకుది ఓ తెరువు !

తెరువు అది అవసరాల దరువు
దరువు తెరువులే బ్రతుకు పరువు

దారి తెన్ను లేని బ్రతుకు బరువు
పరువు బరువు దరువుల బ్రతుకు పరుగు!

బ్రతుకు బ్రతుకు ఒక విచిత్రం
రంగస్థలంపై ఆడే నీడల చిత్రం
చిత్రం ఓ చిత్రాతి విచిత్రం
చిత్రమైన బ్రతుకు నిత్య కొత్త చిత్రం!

బ్రతుకు నిత్య కొత్త సమరం
బ్రతుకు బాధ్యతలు నిరంతరం
తపనులతో సాగు బ్రతుకు తరంతరం
పట్టుదల పెట్టుబడే కలల సాకారం!
బ్రతుకు పరిమళ పథ లాస్యం
పండిన బ్రతుకుల హాస్యం
బ్రతుకుదెరువు చెప్పలేని జోశ్యం

బ్రతుకు కనిపించని బహిరంగ రహస్యం!

**— బక్కారెడ్డి పట్లోళ్ల**

## కోరిక

అలసిసొలసిన వేళ
ఒక్కోసారి అనిపిస్తుంది....
కాలం వెనక్కొస్తే బాగుండునని,
గడచిన అనుభూతులను
తిరిగి పొందడానికి.

శిశువునైతే బాగుండుననుకుంటున్నా,
అమ్మ ఒడిలో మళ్లీ ఆడుకోడానికి.
బాలుడనై స్కూలుకెళ్లాలనుకుంటున్నా,
చిన్ననాటి స్నేహితులతో
సంతోషంగా గడపడానికి.

కాలేజీకి వెళ్లే
విద్యార్థినైతే ఎంతబావుంటుందో!
నా స్థాయి తెలుసుకోడానికి.

అనుకుంటున్నాను నాటి
నూతనోద్యోగిగా మారాలని,
తొలి జీతం తీసుకున్న ఆనందక్షణాలు
తిరిగిపొందడానికి.

నాటి... వరుడ్నై బాగుంటుంది
యవ్వనానుభూతులను తిరిగి
ఆస్వాదించడానికి.

నా బిడ్డ ఇంకా చిన్నవాడిగా ఉంటే
ఎంత బాగుండునో!
ఇంకా ఎక్కువ కాలం వాడితో గడపొచ్చుగా.

మరింతకాలం బతకాలనిపిస్తోంది,
సమాజానికి ఇంకా ఏమివ్వగలనో
తెలుసుకోడానికి.

మిత్రులారా!
ప్రవహించే నదిలో నీళ్లు వెనక్కిరానట్లే
గడచిన కాలమూ తిరిగిరాదని గుర్తెరిగి,
ప్రతి క్షణాన్నీ మధురానుభూతులను
మిగిల్చేదిగా మలచుకుందామా మరి!

**— వేమూరి శ్రీనివాస్**




www.prajapaksham.in

# ప్రజాపక్షం

ప్రతి అక్షరం ప్రజల కోసం

PRAJAPAKSHAM ★★★

జార్జియాలో ప్రభుత్వ కూల్చివేత యత్నం విఫలం

సిరియాలో తొలిసారి ఎన్నికలు

అవినీతి నిర్మూలన, విద్య, వైద్యం కోసం మొరాకోలో కొనసాగుతున్న జనరేషన్ జెడ్ నిరసన

06

సంపుటి 08, సంచిక: 305 | సోమవారం | 06-10-2025 | కరీంనగర్ | Published from: Karimnagar, Hyderabad, Khammam, Mahabubnagar | పేజీలు: 12+8 | వెల రూ. 5.00



## ఇవిఎంలో అభ్యర్థుల కలర్ ఫొటోలు

ఈసారి నుంచే దేశవ్యాప్తంగా పెద్ద సీరియల్ నెంబర్ ఫాంట్లు

బిహార్ ఎన్నికల్లో అనేక కొత్త కార్యక్రమాలు : సిఇసి



## బిహార్ సిఎం నితీశ్ మానసిక ఆరోగ్యంపై సందేహాలు

ఆర్‌జెడి నాయకుడు తేజస్వి యాదవ్

## దగ్గు మందుతో చిన్నారుల మృతి.. మధ్యప్రదేశ్ వైద్యుడి అరెస్టు

05




# ఉద్యమ గుమ్మం నుంచి రణనినాదం

- ప్రజాస్వామ్య పరిరక్షణకు పునరంకితం
- చరిత్రలో నిలిచిపోయేలా శత వసంత ముగింపు సభ
- దేశ భక్తులుగా చెలామణి అవుతున్న దేశ ద్రోహులు

**సిపిఐ శత వసంత బహిరంగ సభ ఆహ్వాన సంఘ సన్నాహక సమావేశంలో వక్తలు**

ప్రజాపక్షం/ ఖమ్మం

ఉద్యమ గుమ్మం నుంచి రణ నినాదంతో పునరుత్తేజంతో కమ్యూనిస్టు పార్టీ విస్తరణకు కృషి జరగాలని సిపిఐ జాతీయ నాయకులు పిలుపునిచ్చారు. రానున్న కాలం కమ్యూనిస్టులదేనని కమ్యూనిస్టులు లేని వ్యవస్థ మనజాలదని విస్తరణకు పునరంకితం కావడమే మనముందున్న కర్తవ్యమని వక్తలు పేర్కొన్నారు. సిపిఐ శత వసంతాల ముగింపు సభ డిసెంబర్ 26న జరగనున్న నేపథ్యంలో సన్నాహక సమావేశం ఆదివారం ఖమ్మంలోని ఎస్ఆర్ గార్డెన్స్‌లో జరిగింది. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అధ్యక్షతన జరిగిన సభలో సిపిఐ జాతీయ కంట్రోల్ కమిషన్ చైర్మన్ డా॥ కె. నారాయణ మాట్లాడుతూ భారత దేశ చరిత్రలో ఖమ్మంకు ఒక ప్రత్యేక స్థానం

తరువాయి 12లో



స్థానిక సంస్థల ఎన్నికల్లో

# గెలుపే లక్ష్యం

## అందుకు అనుగుణంగా కార్యాచరణ రూపకల్పన చేసి పనిచేయాలి

- సిపిఐ శ్రేణులకు రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు పిలుపు
- స్థానిక పరిస్థితులకు అనుగుణంగా ప్రజల్లోకి పార్టీని తీసుకువెళ్లాలని సూచన
- బిసి రిజర్వేషన్లపై బిజెపి దొంగాట ఆడుతుందని మండిపాటు




ప్రజాపక్షం/ ఖమ్మం

స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా కార్యాచరణ రూపొందించి అందుకనుగుణంగా పని చేయాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. సిపిఐ రాష్ట్ర సమితి సమావేశం ఆదివారం ఖమ్మం సరిగమ ఫంక్షన్ హాల్‌లో ఖమ్మం జిల్లా సిపిఐ కార్యదర్శి దండి సురేష్ అధ్యక్షతన జరిగింది. సమావేశంలో కూనంనేని కార్యదర్శి నివేదికను ప్రవేశపెట్టారు. రాష్ట్ర, జాతీయ మహాసభల నిర్ణయాలను వెల్లడించిన కూనంనేని స్థానిక పరిస్థితులకనుగుణంగా ప్రజల్లోకి పార్టీని తీసుకెళ్లాలని సైద్ధాంతిక పార్టీ భావజాల ప్రచారం జరగాలని క్యాడర్‌కు పిలుపునిచ్చారు. బిజెపి బిసి రిజర్వేషన్ల విషయంలో దొంగాట ఆడుతుందని కూనంనేని ఆరోపించారు. బిసి రిజర్వేషన్ల పట్ల రాజకీయ పార్టీలు ద్వంద్వ విధానాన్ని అవలంబిస్తున్నాయన్నారు. పార్టీ శత సంవత్సర ముగింపు చరిత్రలో నిలిచిపోయేలా నిర్వహించాలన్నారు. ఈ సమావేశంలో సిపిఐ జాతీయ కార్యదర్శి పల్లా వెంకటరెడ్డి, జాతీయ నాయకులు అజీజ్ పాషా, చాడ వెంకటరెడ్డి, రాష్ట్ర సహాయ కార్యదర్శులు టి. శ్రీనివాసరావు, ఇటి నర్సింహా, ఎంఎల్‌సి నెల్లకంటి సత్యం, బాగం హేమంతరావు తదితరులు పాల్గొన్నారు. దేశంలో ఈ ఏడాది చివరిలో వచ్చే ఏడాది మొదటి త్రైమాసంలో పలు రాష్ట్రాల శాసనసభలకు ఎన్నికలు జరగనున్నాయని ఎన్నికల్లో లబ్ధి కోసమే బిజెపి ఎన్నికల బొనాంజ పేరుతో ఆర్థిక లబ్ధి చేకూరుస్తుందని

తరువాయి 12లో

బిసిలకు 42 శాతం రిజర్వేషన్‌పై

# బలమైన వాదనలు వినిపిద్దాం

- సుప్రీంకోర్టులో ప్రభుత్వం తరపున గట్టిగా వాదనలు వినిపించాలని మంత్రులకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సూచన
- తగిన సమాచారం మంత్రులకు అందుబాటులో ఉంచాలని అధికారులకు ఆదేశం
- సుప్రీంకోర్టులో బిసి రిజర్వేషన్లపై విచారణ నేపథ్యంలో ఢిల్లీ వెళ్లిన ఉపముఖ్యమంత్రి భట్టి, మంత్రులు పొన్నం, వాకిటి తదితరులు



ప్రజాపక్షం/హైదరాబాద్

స్థానిక సంస్థల ఎన్నికల్లో బిసి లకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు (జిఓ) ఇచ్చిన నేపథ్యంలో సుప్రీంకోర్టులో బిసిల రిజర్వేషన్లపై పిటిషన్ దాఖలు కావడంతో రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. బిసిలకు 42 శాతం రిజర్వేషన్ల అమలుపై సుప్రీంకోర్టులో అఫిడవిట్ దాఖలైన నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం బలమైన వాదనలు వినిపించడానికి సిద్ధమైంది. సుప్రీంకోర్టులో ప్రభుత్వ వాదనలను గట్టిగా వినిపించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంబంధిత మంత్రులకు సూచించారు. ఈ మేరకు తగిన సమాచారాన్ని మంత్రులకు అందుబాటులో ఉంచేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను సిఎం ఆదేశించారు. కోర్టులో వ్యవహరించాల్సిన అంశాలపై న్యాయ కోవిదులతో సలహాలు, సూచనలు స్వీకరించి ప్రభుత్వం తరఫున బలమైన వాదనలు వినిపించేలా కార్యాచరణను రూపొందించేందుకు డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క, రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి ఆదివారం సాయంత్రం ఢిల్లీకి బయలుదేరి వెళ్లారు. ప్రభుత్వం తరపున సుప్రీంకోర్టులో బలమైన వాదనలు వినిపించేందుకు వారు న్యాయవాదులకు అవసరమైన సూచనలు, సమాచారాన్ని ఇవ్వనున్నారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం

తరువాయి 6లో



## జూబ్లీహిల్స్‌పై కాంగ్రెస్‌లో కాక

టికెట్ ఎవరిని వరిస్తుందోనని సర్వత్రా ఉత్కంఠ

జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక అభ్యర్థి ఎంపికలో కాంగ్రెస్‌లో కాక పుట్టిస్తుంది. జూబ్లీహిల్స్ అభ్యర్థి ఎంపికే కాంగ్రెస్ సవాల్‌గా మారిందని పార్టీలో ప్రచారం జరుగుతోంది. దీంతో జూబ్లీహిల్స్ కాంగ్రెస్ టికెట్ ఎవరిని వరిస్తుందనేది సర్వత్రా ఆసక్తి రేపుతోంది. ఆశావాహుల జాబితా పెరిగిపోవడంతో పార్టీ పరిశీలకులు అభ్యర్థి ఎంపిపై గత కొన్ని రోజులుగా తర్జనభర్జన పడుతున్నారు. అభ్యర్థి ఎంపికపై

తరువాయి 6లో

# డార్జిలింగ్‌లో భయోత్పాతం



- భారీ వర్షాలకు విరిగిపడిన కొండచరియలు
- 20 మంది మృతి, మరికొంత మందికి గాయాలు
- కొట్టుకుపోయిన ఇళ్లు, దెబ్బతిన్న రోడ్లు
- మారుమూల గ్రామాలకు నిలిచిన రాకపోకలు



**డార్జిలింగ్ :** పశ్చిమ బెంగాల్‌లోని ఉత్తర భాగంలో ఆదివారం భారీ వర్షాలు భయోత్పాతాన్ని సృష్టిస్తున్నాయి. మిరిక్, డార్జిలింగ్‌హిల్స్‌లో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల వల్ల పలుచోట్ల కొండచరియలు విరిగిపడ్డాయి. ఈ ఘటనల్లో అనేకమంది చిన్నారులు సహా 20 మంది ప్రాణాలు కోల్పోయారు. పలువురు గాయపడినట్లు అధికారులు తెలిపారు. వరదలకు పలు ఇళ్లు కొట్టుకుపోయాయి. రోడ్లు దెబ్బతిన్నాయి. దీంతో మారుమూల గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయని వారు చెప్పారు. సర్సాలి, జస్బిర్గావ్, మిరిక్ బస్తీ, ధార్ గావ్ (మేచి), నాగరకత, మిరిక్ సరస్సు ప్రాంతం వంటి అనేక ప్రదేశాలో మరణాలు సంభవించినట్లు ఎన్‌డిఆర్‌ఎఫ్, జిల్లా అధికార యంత్రాంగం నివేదించాయి. కొండచరియలు విరిగిపడిన ప్రాంతంలోని మిరిక్‌లో కనీసం 11 మంది మరణించారని, గాయపడిన ఏడుగురిని రక్షించామని ఎన్‌డిఆర్‌ఎఫ్ ఒక ప్రకటన తెలిపింది. డార్జిలింగ్ జిలా, ఉత్తర సిక్కింలో రోడ్డు కనెక్టివిటీ తీవ్రంగా దెబ్బతిన్నదని, సిలిగురిని మిరిక్–డార్జిలింగ్ మార్గంతో కలిపే ఇనుప వంతెన కూప్పకూలగా, ఈ ప్రాంతానికి రాకపోకలు తెగిపోయాయని

తరువాయి 6లో

## నేపాల్‌లో వరద విలయం

- 43 మంది మృతి
- ప్రమాదస్థాయి దాటి ప్రవహిస్తున్న ఎనిమిది నదులు

**ఖాట్మండు:** రెండు రోజులుగా భారీ వర్షాలు, వరద బీభత్సం నేపాల్‌ను అతలాకుతలం చేశాయి. ఈ వరదల కారణంగా కొండచరియలు విరిగిపడ్డాయి. నదులు ప్రమాదస్థాయిని దాటి ప్రవహిస్తున్నాయి. ఆకస్మిక వరదలు, సంబంధిత ఇతర ప్రమాదాల్లో దేశవ్యాప్తంగా మొత్తం 43 మంది మరణించారు. శనివారంనాడు విమానాల రాకపోకలను రద్దుచేశారు. ప్రధాన జాతీయ రహదారులపై కొండచరియలు విరిగిపడటంతో త్రిభువన్ విమానాశ్రయం నుండి ఆదివారం 140 దేశీయ విమానాల రాకపోకలను

తరువాయి 6లో

## మూడు రోజులు భారీ వర్షాలు

నేడు పలుచోట్ల ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులు

పలు జిల్లాలకు 'ఎల్లో అలర్ట్' జారీచేసిన వాతావరణ కేంద్రం

ప్రజాపక్షం/హైదరాబాద్

రాష్ట్రంలో రాగల మూడురోజులు భారీ వర్షాలు కురిసే అవకావం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం అధికారులు హెచ్చరించారు. ఆదివారం నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, నారాయణపేట జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. సోమవారం

తరువాయి 6లో

## తిరుగుప్రయాణం నరకప్రాయం



దసరా సెలవులు ముగియడంతో పల్లెల నుంచి హైదరాబాద్‌కు తిరిగివస్తున్న ప్రజలు

విజయవాడ-హైదరాబాద్ జాతీయ రహదారిపై వాహన రద్దీ

**హైదరాబాద్ :** బతుకమ్మ, దసరా పండుగలు ముగియడంతో సొంతూళ్లకు వెళ్లిన ప్రజలు తిరిగి హైదరాబాద్‌కు చేరుకుంటున్నారు. సెలవులు ముగియడంతో విజయవాడ–హైదరాబాద్ జాతీయ రహదారిపై వాహన రద్దీ నెలకొంది. పల్లెల నుంచి నగరాల వైపు ప్రజలు తిరిగి వెళ్లడం ప్రారంభించడంతో రద్దీ ఏర్పడింది. కార్లు, ఆర్టీసీ బస్సులు, ప్రైవేటు వాహనాలు పెద్ద సంఖ్యలో రోడ్డుపైకి రావడంతో చిట్యాల, చౌటుప్పల్, పంతంగి టోల్‌ప్లాజాల వద్ద వాహనాలు బారులు తీరాయి. ఆర్టీసీ, ప్రైవేటు బస్సులు ప్రయాణికులతో కిక్కిరిసిపోయాయి. ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా ట్రాఫిక్ పోలీసులు చర్యలు తీసుకుంటున్నారు. రాష్ట్ర నలుమూలల నుంచే కాకుండా ఎపి, కర్ణాటక, మహారాష్ట్రల నుంచి హైదరాబాద్‌కు వస్తుండటంతో ఆదివారం, సోమవారం ఆర్టీసీ ప్రత్యేక బస్సు సేవలు అందిస్తుంది. బతుకమ్మ, దసరా పండుగ సందర్భంగా సొంతూళ్లకు వెళ్లిన ప్రజలు తిరిగి హైదరాబాద్ చేరే క్రమంలో వారికి ఎలాంటి

తరువాయి 6లో

సంపద కేంద్రీకరణకు

# మోదీ సర్కార్ ప్రోత్సాహం

**ఈ చర్య ప్రజాస్వామ్య ఆత్మపై ప్రత్యక్ష దాడి : కాంగ్రెస్ తీవ్ర విమర్శ**

**న్యూఢిల్లీ :** నరేంద్ర మోదీ ప్రభుత్వ ఆర్థిక విధానాల వల్ల సంపద కొందరి చేతుల్లోనే కేంద్రీకృతమవుతుందని కాంగ్రెస్ ఆరోపించింది. ఇది కేవలం ఆర్థిక వ్యవస్థకు సమస్య మాత్రమే కాదని, ప్రజాస్వామ్య ఆత్మపైనే ప్రత్యక్ష దాడి అని పేర్కొంది. భారతదేశం ఇప్పుడు బిలియనీర్ల నూతన హబ్‌గా మారుతోందని, దేశంలో ధనవంతుల సంఖ్య సంవత్సరం సంవత్సరానికి వేగంగా పెరుగుతోందని పేర్కొన్న మీడియా నివేదికను కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ జైరాం రమేష్ ఎక్స్‌లో పంచుకున్నారు. భారతదేశంలో విస్తృతమైన సంపద కేంద్రీకరణ గురించి ఒకదాని తర్వాత ఒకటి నివేదికలు హెచ్చరిస్తున్నాయని, లక్షలాది మంది భారతీయులు రోజువారీ అవసరాలను తీర్చడానికి కష్టపడుతున్నప్పటికీ, కేవలం 1,687 మంది మాత్రమే దేశ సంపదలో సగం కలిగి ఉన్నారని జైరామ్ రమేష్ ఎక్స్‌లో పోస్టు చేశారు. మోదీ ప్రభుత్వ ఆర్థిక విధానాల వల్ల ఈ భారీ సంపద కేంద్రీకరణ మన దేశంలో భారీ



తరువాయి 6లో



# జనరల్
STATE & REGIONAL NEWS

## బస్సు చార్జీల కనీస ధరను రూ.10లు పెంచడం దుర్మార్గం : కెటిఆర్



ప్రజాపక్షం/హైదరాబాద్ :హైదరాబాద్ జంట నగరాల్లో ఆర్‌టిసి బస్సు కనీస ఛార్జీలను రూ.10లు పెంచాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం దుర్మార్గమని బిఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటి.రామారావు అన్నారు. పేద, మధ్యతరగతి ప్రయాణికుల జేబులను కొల్ల గొట్టేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర పన్నిందనిఆయన ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలతో రాష్ట్ర ప్రజలు అల్లాడుతున్న తరుణంలో ఈ ఛార్జీల పెంపు పిడుగులాంటిదన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో జంటనగరాల్లో కాంగ్రెస్ పార్టీని పూర్తిగా తిరస్కరించారనే కసితోనే రేవంత్ రెడ్డి ఈ ప్రతీకార చర్యలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. తుస్సుమన్న ఉచిత బస్సు పథకంతో ఆర్‌టిసి సంస్థను దివాళా తీయించిన కాంగ్రెస్ ప్రభుత్వం, ఇప్పుడు సామాన్య ప్రయాణికుల నడ్డి విరచాలని చూడటం క్షమించరానిదని తెలిపారు.



## ‘మైనారిటీల విద్యారంగం’లో విప్లవాత్మక మార్పులు

మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

ప్రజాపక్షం/హైదరాబాద్ : మైనారిటీల విద్యా రంగంలో విప్లవాత్మక మార్పులు చోటుచేసుకుంటున్నాయని, ప్రతి ముస్లిం మైనారిటీ విద్యార్థి కూడా ఉన్నత స్థాయిలో నిలవాలని ప్రభుత్వం కట్టుబడి ఉన్నదని రాష్ట్ర మైనారిటీ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. హైదరాబాద్‌లోని ఎర్రగడ్డలో మైనారిటీ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలను రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్‌తో కలిసి లక్ష్మణ్ కుమార్ ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కళాశాల తెలంగాణ మైనారిటీల విద్యా పునరుజ్జీవనంలో కీలక మైలురాయిగా నిలుస్తుందన్నారు. విద్య అనేది సామాజిక. సమానత్వానికి, ఆర్థిక స్వావలంబనకు ప్రధాన శక్తిగా ఉంటుందన్నారు. మైనారిటీ విద్యార్థులు కూడా ఐఐటి, ఎన్ఐటి, ఎఐఐఎంఎస్ వంటి సంస్థల్లో స్థానం సంపాదించాలన్నదే ప్రభుత్వ ఆకాంక్ష అని అన్నారు. ఈ దిశగా సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ (సిఒఇ) ఏర్పాటు ద్వారా మైనారిటీలకు కూడా అందరితో సమాన స్థాయిలో పోటీపడే విధంగా శిక్షణ అందిస్తున్నామని వివరించారు. రాష్ట్రంలో మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలలు 205కు పెరిగి, దాదాపు 1.33 లక్షలకు పైగా విద్యార్థులు ఇప్పుడు చదువుకుంటున్నారని వివరించారు. ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా మైనారిటీ విద్యాలయాల్లో సదుపాయాలు కల్పించడమే తమ లక్ష్యమన్నారు. ప్రతి పేద మైనార్టీ కుటుంబాల పిల్లలలో ఉన్న ప్రతిభను గుర్తించి సరైన దిశలో మలచడమే తమ ప్రత్యేకత అని అన్నారు. ప్రొఫెషనల్ కోర్సులలో మైనారిటీ విద్యార్థుల ప్రవేశం గతంతో పోలిస్తే 22 శాతం పెరిగినట్టు గణాంకాలు వెల్లడిస్తున్నాయని చెప్పారు.

# ‘కూటమి –2028’ ఆపరేషన్

అసెంబ్లీ ఎన్నికలే లక్ష్యం
హైదరాబాద్‌లో తిష్ట వేసిన 40 మంది ఎపి నిఘా అధికారులు
మాజీ టిడిపి, ఆయా పార్టీల్లో నారాజ్ నేతలతో మంతనాలు

ప్రజాపక్షం/హైదరాబాద్ : తెలంగాణలో 2028లో జరిగే అసెంబ్లీ ఎన్నికలను లక్ష్యంగా చేసుకుని ఎపిలోని కూటమి ప్రభుత్వం పావులు కదులుపుతుంది. ‘కూటమి–2028’ ఆపరేషన్‌లో భాగంగా ఎపి ఇంటెలిజెన్స్ అధికారులను రంగం లోకి దించినట్లు విశ్వసనీయ సమాచారం. ఇందు కోసం 40 మంది ఎపి ఇంటెలిజెన్స్ అధికారులు హైదరాబాద్‌లో మకాం వేసినట్లు సమాచారం. వీరిలో ఐదుగురు సిఐ స్థాయి అధికారుల కాగా ఏడుగురు ఎస్ఐ స్థాయి అధికారులతో పాటు హెడ్‌కానిస్టేబుల్స్, కానిస్టేబుళ్లు ఉన్నారు. వీరంతా ఉమ్మండి ఆంధ్రప్రదేశ్‌లో తెలంగాణ జిల్లాలో పట్టుకలిగిన అధికారులేనని తెలుస్తుంది. వీరైతేనే ఇక్కడి రాజకీయ పార్టీల నేతలతో పాటు అసెంబ్లీ, పార్లమెంట్, జిల్లా, మండల నేతలతో గతంలో ఉన్న సంబంధాల అనుభవాల నేపథ్యం ఇప్పుడు ఉపయోగించుకోవాలని ఎపి కూటమి ప్రభుత్వం భావించినట్లు తెలిసింది. 2028లో తెలంగాణలో జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి, టిడిపి, జనసేనా కలిసి పోటీ చేయాలని యోచిస్తున్నట్లు సమాచారం. ఈ మేరకు ఈ మూడు పార్టీల కూటమికి తెలంగాణలో కలిసొచ్చే అంశాలను నిర్ధారించడంపై నిఘా వర్గాలు దృష్టి సారించాయి. దీంతో పాటు గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో టిడిపి ప్రభుత్వంలో ఒక ఊపు ఊపిన తెలంగాణలోని టిడిపి మాజీ మంత్రులు, ఎంపిలు, ఎంఎల్‌ఎలు, ఎంఎల్‌సిలు, ఛైర్మన్‌లు, జెడ్‌పిసి, మండల పరిషత్ సభ్యుల జాబితాను సిద్ధం చేస్తున్నట్లు తెలిసింది. వీరి వ్యక్తిగత బలాలు, బలహీనతలపై నిఘా వర్గాలు ఆరా తీస్తున్నట్లు తెలిసింది. దీంతో పాటు ఎపి సిఎం చంద్రబాబు నాయుడు, జనసేన అధినేత ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్, ఎపి బిజెపి మంత్రులు హైదరాబాద్‌లో ఎక్కువ సమయం గడుపుతున్నారు. ఈ సమయంలో నిఘా వర్గాలు ఇచ్చిన నివేదిక ప్రకారం తెలంగాణ నేతలతో సంప్రదింపులు కూడా జరుపుతున్నట్లు తెలిసింది. గతంలో ఏఏ నియోజక వర్గాల్లో టిడిపి బలం ఉందో ఆ నియోజక వర్గాల్లో ప్రస్తుతం పార్టీ పరిస్థితులను నిఘా వర్గాలు క్షుణ్ణంగా విశ్లేసిస్తున్నాయి. అయితే ప్రసుత్తం తెలంగాణ స్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తుండడంతో చాపకింద నీరులా పనిచేయాలని కూటిమి నేతలు ఒక అంచనాకు వచ్చినట్లు తెలిసింది. ఈ ఎన్నికల్లో ప్రధాన పార్టీల నుంచి బి ఫారమ్ లభించని నేతలకు గాలం వేయాలనే ఆలోచన కూడా ఉంది. హైదరాబాద్ చుట్టుపక్కల ప్రాంతాలలో ఎపి ఇంటెలిజెన్స్ అధికారులు ఎక్కువ దృష్టి సారించినట్లు తెలిసింది. ఇక్కడ సుమారు 24 అసెంబ్లీ నియోజక వర్గాలు ఉండడం, ఈ నియోజక వర్గాల్లో బిజెపి, టిడిపికి మంచి పట్టు ఉండడం, ఆ పార్టీల అధినేతల సామాజిక వర్గానికి చెందిన ప్రజలకు కూడా ఎక్కువగానే ఉన్నారు. దీంతో పాటు పవన్ కళ్యాణ్ అభిమానులు కూడా ఉండడం భవిష్యత్తులో కూటమి బలం పుంజుకోవడానికి ఉపయోగపడుతుందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. తెలంగాణలోని 119 నియోజక వర్గాల్లో కూటమి నేతల జాబితాతో పాటు ఇతర రాజకీయ పార్టీల్లో నిరాశతో ఉన్న నేతల జాబితాపై ఎపి నిఘా వర్గాలు దృష్టి సారించాయి. పొరుగు రాష్ట్రంలో ఇంటెలిన్స్ అధికారులు ఇంత పెద్ద సంఖ్యలో ఉండడం ఎపి నిఘా వర్గాలకే దక్కింది. పొరుగు రాష్ట్రాల్లో నిఘా పెద తారు అయితే వారానికో పక్షం రోజులకో ఒక సారి నిఘా అధికారులు పర్యటించి వెళ్లిపోవడం సహజం. అయితే ఎపి నిఘా అధికారులు మాత్రం ఏకంగా 40 వరకు ఇక్కడే తిష్ట వేయడంపై విస్మయం వ్యక్తం అవుతుంది.



## కార్మికుల హక్కుల రక్షణకు పోరాటాలు నిర్మించాలి

ఐఎన్‌టియుసి జాతీయ అధ్యక్షులు డాక్టర్ జి.సంజీవ రెడ్డి

ప్రజాపక్షం/హైదరాబాద్ : దేశంలో కార్మికుల హక్కులను కాలరాస్తూ ప్రధాని మోదీ ప్రభుత్వం అంబాని, అదాని వంటి కార్పొరేట్ గ్రూప్‌లకు అనుకూలంగా తీసుకువచ్చిన నాలుగు కార్మిక కోడ్‌లను రద్దు చేయాలని, కార్మికుల ప్రయోజనాలను, హక్కుల రక్షణ కోసం అప్పటి కేంద్ర కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకువచ్చిన 44 కార్మిక చట్టాలను పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ బలమైన పోరాటాలు నిర్మించాలని ఐఎన్‌టియుసి జాతీయ అధ్యక్షులు డాక్టర్ జి.సంజీవ రెడ్డి పిలుపునిచ్చారు. ఐఎన్‌టియుసి తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు, హెచ్‌ఎండబ్ల్యూఎస్ఎస్‌బి ట్రేడ్ యూనియన్స్ జెఎసి ఛైర్మన్ మొగుళ్ళ రాజిరెడ్డి నేతృత్వంలో నగర మాజీ మేయర్ బొంతు రామ్మోహన్, జెఎసి స్టీరింగ్ కమిటీ సభ్యులు టిజెఈయు ప్రధాన కార్యదర్శి రాఘవేంద్ర రాజ్, అల్లి శ్రవాన్ కుమార్, ఎండి.జహంగీర్, ఈ.చంద్రశేఖర్ తదితరులు హైదరాబాద్ బర్కత్‌పురలోని డాక్టర్ జి.సంజీవ రెడ్డి నివాసంలో ఆదివారం మర్యాదపూర్వకంగా కలసి శాలువాతో ఘనంగా సన్మానించి, దసరా శుభాకాంక్షలు తెలిపారు. జలమండలిలో ఇటీవల జరుగుతున్నటువంటి పరిణామాలు, గుర్తింపు సంఘం ఎన్నికలు, దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న అనేక కార్మికుల సమస్యలను డాక్టర్ సంజీవ రెడ్డి దృష్టికి మొగుళ్ళ రాజిరెడ్డి తీసుకెళ్లారు. జలమండలి ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరానికి కృషి చేస్తానని డాక్టర్ సంజీవ రెడ్డి ఈ సందర్బంగా హామీ ఇచ్చారు.

# పత్తి కొనుగోళ్లపై నేడు కీలక సమావేశం

రాష్ట్ర సచివాలయంలో సిసిఐ సిఎండి, జినింగ్ మిల్లర్లుతో సమావేశం

ప్రజాపక్షం/హైదరాబాద్ : పత్తికొనుగోళ్లకు సంబంధించి నెలకొన్న ప్రతిష్ఠంభనకు నేడు స్పష్టత రానుంది. ఇందుకు సంబంధించి సోమవారం (నేడు) రాష్ట్ర సచివాలయంలో సోమవారం ఉదయం 11 గంటలకు కీలక సమావేశం జరగనుంది. పత్తికొనుగోళ్లకు గాను సిసిఐ కాటన్ కార్పొరేషన్ ఇండియా విడుదల చేసిన లింట్ పర్సంటేజ్ L1 స్లాట్ బుకింగ్ ఏరియా మ్యాపింగ్ అంశంలో మార్పుల చేర్పులకారణంగా రాష్ట్రంలో ఉన్న 341 జిన్నింగ్ మిల్లులు ఇప్పటి వరకు టెండరు ప్రక్రియలో పాల్గొన్నలేదు.. దీంతో రాష్ట్రంలో పత్తి కొనుగోళ్లకు సంబంధించి ప్రతిష్ఠంభన కొనసాగుతోంది. దీంతో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు ఇప్పటికే కేంద్ర అధికారులతో పాటు సిసిఐ సిఎండితో సమావేశమై ఈ అంశంలో కొంత వెసులుబాటు కల్పించాల్సిందిగా కోరారు.
దీంతో ఈ ఏడాది కొత్తగా తీసుకువచ్చిన నిబంధనలలో ఒకటి,రెండు నిబంధనల్లో కొంతమేర సడలింపులు ఉంటాయని, మిగతావన్నీ యధాతథంగా అమలు చేయస్తామని కేంద్ర ప్రభుత్వం హామీ ఇచ్చింది. ఈ నేపథ్యంలో సిసిఐ సిఎండితో పాటు జినింగ్ మిల్లర్లతో రాష్ట్ర సచివాలయంలో సోమవారం సమావేశం కానున్నారు. పత్తి కొనుగోళ్లకు సంబంధించి ఈ సమావేశంలో స్పష్టత రానుంది. సిసిఐ రాష్ట్రంలో ఎప్పటి నుంచి పత్తి కొనుగోలు చేయనుందో కూడ తేలనుంది. మద్దతు ధరకే పత్తి కొనుగోలు చేసే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. ఈ నేపథ్యంలో పత్తి రైతులకు ఎవరూ అన్యాయం చేయాలని చూసిన ఉపేక్షించబోమని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఇప్పటికే హెచ్చరికలు జారీ చేశారు.

## బస్సు ఎక్కడమే పాపమా : కవిత



ప్రజాపక్షం/హైదరాబాద్ : ఆర్‌టిసి బస్ చార్జీలను అమాంతం పెంచేశారని,బస్సు ఎక్కడమే పాపం అన్నట్టుగా ప్రజల జేబులను గుల్ల చేస్తున్నారని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆరోపించారు. గ్రీన్ జర్నీ పేరుతో సామాన్యుల రక్తాన్ని జలగల్లా పీల్చేస్తున్నారని ఆమె ట్విట్టర్‌లో పోస్ట్ చేశారు. సామాన్య ప్రజలంటే ఎందుకింత కోపం అంటూ సిఎంను ప్రశ్నించారు. ఇది వరకే సిటీ బస్‌పాస్‌ల ధరలు భారీగా పెంచి చిరుద్యోగులు, నగర ప్రజలపై పెనుభారం మోపారని పేర్కొన్నారు.



## బస్సుచార్జీల పెంపు నిర్ణయాన్ని విరమించుకోవాలి : రూప్ సింగ్ నాయక్

ప్రజాపక్షం/హైదరాబాద్ : గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో సిటీ బస్సు చార్జీల పెంపు నిర్ణయాన్ని విరమించుకోవాలని తెలంగాణ జాగృతి వర్కింగ్ ప్రెసిడెంట్ ఎల్. రూప్‌సింగ్ నాయక్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. హైదరాబాద్‌లోని తెలంగాణ జాగృతి కార్యాలయంలో ఆదివారం మీడియా సమావేశంలో మాట్లాడుతూ మహిళలకు ఉచిత బస్సు ఇస్తున్నామని గొప్పలు చెప్పుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం, బస్సుల సంఖ్యను గణనీయంగా తగ్గించి, బస్సు ప్రయాణాన్ని ఇబ్బందికరంగా మార్చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో జాగృతి నాయకులు శ్రీకాంత్ రావు, శివారెడ్డి, పాండురంగారెడ్డి, సత్యనారాయణ, జితేందర్, రవి రాథోడ్, పాలె నిష తదితరులు పాల్గొన్నారు.





## మేఘా ఎండి కృష్ణారెడ్డికి మాతృవియోగం

### పురిటిపాటి విజయలక్ష్మికి ప్రముఖుల నివాళి

ప్రజాపక్షం/హైదరాబాద్ : మేఘా ఇంజినీరింగ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ (మెయిల్) సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ పి.వి.కృష్ణా రెడ్డి మాతృమూర్తి పురిటిపాటి విజయలక్ష్మి (76) ఆదివారం కన్నుమూశారు. పురిటిపాటి విజయలక్ష్మి, పురిటిపాటి వీరారెడ్డి దంపతులకు ఇద్దరు కుమారులు కృష్ణా రెడ్డి, సుబ్బా రెడ్డి, ఒక కుమార్తె పి.ప్రసన్న కుమారి ఉన్నారు.
విజయలక్ష్మి అంత్యక్రియలు ఆదివారం కృష్ణా జిల్లా దోకిపర్రులో జరిగాయి. వివిధ రంగాలకు చెందిన పలువురు ప్రముఖులు, రాజకీయ నాయకులు విజయలక్ష్మి అంత్యక్రియలలో పాల్గొని నివాళులు అర్పించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రి కొట్టు రవీంద్ర, ఎంపి సిఎం.రమేష్, ఎంఎల్‌ఎ రాము, ఎపి రాష్ట్ర ప్రభుత్వ మాజీ సలహాదారులు డాక్టర్ కెవిపి.రామచంద్ర రావు, మాజీ ఎంఎల్‌ఎ వంశీ, కోడాలి నాని తదితరులు విజయలక్ష్మి భౌతికకాయంపై పుష్పగుచ్చాలుంచి నివాళులు అర్పించారు.

### ‘పిజి వైద్యవిద్య’ మేనేజ్‌మెంట్ కోటాలో..

## 85 శాతం స్థానిక రిజర్వేషన్లు అమలు చేయండి

సిఎం రేవంత్ రెడ్డికి హరీశ్ రావు బహిరంగ లేఖ

ప్రజాపక్షం/హైదరాబాద్ : పిజి వైద్య విద్యా ప్రవేశాల్లో రిజర్వేషన్ లేకపోవడంతో తెలంగాణ రాష్ట్ర విద్యార్థులకు అన్యాయం జరుగుతుందని, తక్షణమే మేనేజ్‌మెంట్ కోటా సీట్లలో 85 శాతం స్థానిక రిజర్వేషన్‌ను అమలు చేయాలని బిఆర్‌ఎస్ మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రస్తుతం విడుదల చేసిన పిజి ప్రవేశాల నోటిఫికేషన్‌ను తక్షణమే రద్దు చేయాలని, కొత్త జిఒను జారీ చేసి, తెలంగాణ విద్యార్థుల ప్రయోజనాలను రక్షించే విధంగా స్పష్టమైన విధానాన్ని రూపొందించాలని కోరారు. ఈ మేరకు హరీశ్‌రావు ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డికి ఆదివారం బహిరంగ లేఖ రాశారు. రాష్ట్రంలోని మెడికల్ కళాశాలల్లో మొత్తం 1,801 పిజి సీట్లు ఉన్నాయని, వీటిలో 50 శాతం సీట్లు ఆల్ ఇండియా కోటా కింద వెళ్తాయని, మిగిలిన 50 శాతం రాష్ట్ర కోటాలో ఉండే సీట్లలో 25 శాతం (సుమారు 450 సీట్లు) మేనేజ్‌మెంట్ కోటాగా ఉంటాయని వివరించారు. ఈ సీట్లలో స్థానిక రిజర్వేషన్ అమలు చేయకపోవడంతో మొత్తం సీట్లు ఆల్ ఇండియా విద్యార్థులకు వెళ్ళిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఎపిలో ఇప్పటికే మేనేజ్‌మెంట్ కోటా సీట్లలో 85 శాతం స్థానిక విద్యార్థులకే రిజర్వేషన్ కల్పిస్తూ, కేవలం 15 శాతం సీట్లు మాత్రమే నాన్ లోకల్ విద్యార్థులకు కేటాయించిందని పేర్కొన్నారు. తెలంగాణ వైద్య విద్యార్థులకు జరుగుతున్న నష్టాన్ని దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం వెంటనే మొద్దు నిద్ర విడాలని, వెంటనే తగిన చర్యలు చేపట్టాలని హరీశ్‌రావు డిమాండ్ చేశారు.

# తోట వెంకటమ్మ మృతికి సిపిఐ నాయకుల నివాళులు



ప్రజాపక్షం/పరకాల : తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (టియుడబ్ల్యుజెఐజెయు) హనుమకొండ జిల్లా కార్యదర్శి, ప్రజాపక్షం హనుమకొండ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ తోట సుధాకర్ మాతృమూర్తి తోట వెంకటమ్మ అనారోగ్యం కారణంగా ఆదివారం మృతిచెందారు. నడికుడ మండలం చౌటపర్తి గ్రామానికి చెందిన తోట వెంకటమ్మ భౌతిక కాయాన్ని సిపిఐ, బిఆర్ఎస్ నాయకులు ఆదివారం సందర్శించి నివాళులు అర్పించారు. వెంకటమ్మ భౌతిక కాయంపై ఎర్ర వస్త్రం కప్పి నివాళులర్పించారు. శాంతి సంఘీభావ సంఘ రాష్ట్ర నాయకులు మేడిపల్లి శోభన్ బాబు, నేదునూరి శ్రీహరి, నాగవరపు శ్రీధర్, మెతుకు శ్రీనివాస్, బిఆర్ఎస్ మండల అద్యక్షుడు చందు, సిపిఐ జిల్లా నాయకులు బుస్సా రవీందర్, నవచేతన బుక్ హౌస్ మేనేజర్ ఎర్ర నాగరాజు, జర్నలిస్టు సంఘ నాయకులు, చౌటుపర్తి గ్రామ స్థులు పలువురు తోట వెంకటమ్మ మరణం పట్ల తీవ్ర సంతాపం తెలిపారు. వెంకటమ్మ కుమారులు తోట సాంబయ్య, తోట బాబురావు, తోట మల్లయ్య, తోట లక్ష్మయ్య, తోట సుధాకర్ లను పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

## ఆర్‌టిసి ఛార్జీల పెంపును తక్షణమే ఉపసంహరించుకోవాలి

సిపిఐ(ఎం) డిమాండ్

ప్రజాపక్షం/హైదరాబాద్ : హైదరాబాద్, సికింద్రాబాదు జంట నగరాలలో ఆర్‌టిసి బస్సు చార్జీల పెంపును తక్షణమే ఉపసంహరించుకోవాలని సిపిఐ(ఎం) రాష్ట్ర కమిటి ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. మొదటి మూడు స్టేజీలకు రూ.5లు, నాలుగవ స్టేజీకి రూ.10ల చొప్పున పెంచడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు ప్రకటించింది. కొత్త డిపోలు, కొత్త ఛార్జింగ్ స్టేషన్లను ఏర్పాటుకు రూ.392 కోట్లు ఖర్చు అవుతుందని, ఈ ఛార్జీలను పెంచుతున్నట్లు, అందుకు ప్రజలు సహకరించాలని ప్రభుత్వం చెప్పడం హాస్యాస్పదమని సిపిఐ(ఎం) పేర్కొంది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత హైదరాబాదులో ఎలక్ట్రికల్ బస్సు చార్జీలను, బస్సు పాస్ చార్జీలను భారీగా పెంచిందని, అలాగే పండగల పేరుతో ప్రజల నుండి 50 శాతం ప్రత్యేక చార్జీలు వసూలు చేస్తూనే ఉన్నారని , . మౌలిక సదుపాయాలకు ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషించకుండా ప్రజలపై మరోసారి అదనంగా భారాలు వేయడం సమంజసం కాదని తెలిపింది. ఆర్‌టిసికార్గో సర్వీసులను ప్రైవేటీకరించడానికి ప్రయత్నిస్తున్నట్లు వార్తలొస్తున్నాయని అలాంటి ప్రయత్నాలను విరమించుకొని కార్గోసేవలను ప్రజలకు మరింత అందుబాటులోకి తేవాలని, అవసరమైతే అదనపు సిబ్బందిని నియమించుకోవాలని సిపిఐ(ఎం) ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది.

# ఆగని పోలీసు ఆత్మహత్యలు

రాష్ట్రంలో ఏటా 15-25 మంది
హైదరాబాద్,రంగారెడ్డి, వరంగల్,ఖమ్మం,మహబూబ్ నగర్, నల్గొండలోనే ఎక్కువ
డ్యూటీ షెడ్యూల్‌ను హ్యూమన్ ఫ్రెండ్లీగా మారిస్తే సత్ఫలితాలు

(బి.వాసుదేవరాజు)



ప్రజాపక్షం/హైదరాబాద్ : తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన 2014 నుంచి ఇప్పటి వరకు రాష్ట్ర పోలీస్ శాఖలో ఆత్మహత్యల ఘటనలు ఆందోళన కలిగించే స్థాయిలో చోటు చేసుకుంటున్నాయి. ఈ పదేళ్లలో 175 నుంచి 200 మంది వివిధ కారణాల వల్ల విధినిర్వహణలో ఉన్న పోలీసులు ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలిసింది. శాంతి భద్రతల కోసం 24 గంటలూ డ్యూటీలో ఉంటూ ప్రజల రక్షణలో నిమగ్నమయ్యే పోలీసు సిబ్బంది వ్యక్తిగత, మానసిక, ఉద్యోగ సంబంధ ఒత్తిడులతో చివరికి తమ ప్రాణాలపై చేయి వేసుకోవడం సమాజానికి మెలకువ కలిగించే విషయం. పోలీసులు ప్రజల భద్రత కోసం రాత్రింబవళ్లు శ్రమిస్తారు. కానీ వారి అంతరంగంలో నడిచే మానసిక పోరాటాలను సమాజం గమనించదు. తెలంగాణలో చోటుచేసుకుంటున్న పోలీసుల ఆత్మహత్యలు ఒక అలారమ్ బెల్ లాంటివి. పోలీసు వ్యవస్థలో మానసిక ఆరోగ్యం ప్రాధాన్యత పొందేలా చర్యలు తీసుకోవడమే దీర్ఘకాలిక పరిష్కారం అవుతుంది.2014 – 2024 మధ్య సగటు అంచనా ప్రతి సంవత్సరం 15 నంచి 25 మంది వరకు తెలంగాణలో పోలీసులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నట్లు వివిధ నివేదికలు చెబుతున్నాయి. వీరిలో ఎక్కువ శాతం కానిస్టేబుల్, హెడ్ కానిస్టేబుల్ స్థాయి సిబ్బందే. వయస్సు పరంగా చూస్తే 25–40 ఏళ్ల వయసు గల యువ సిబ్బంది ఎక్కువగా ఈ ఘటనలకు పాల్పడుతున్నారు. హైదరాబాద్, రంగారెడ్డి, వరంగల్, ఖమ్మం, మహబూబ్ నగర్, నల్గొండ జిల్లాల్లో ఎక్కువ కేసులు నమోదయ్యాయి.202124 మధ్య కాలంలో సిఆర్‌పిఎఫ్‌లో దేశ వ్యాప్తంగా 181 మంది ఉద్యోగులు ఆత్మహత్యకు పాల్పడ్డారని గణాంకాలు తెలియజేస్తున్నాయి.ఇందులో అత్యధికంగా ఉత్తరప్రదేశ్, బీహార్, హార్యనా, అస్సాం రాష్ట్రాల్లో చోటుచేసుకున్నాయి. అన్ని పోలీసు విభాగాల కంటే సిఆర్‌పిఎఫ్‌లోనే ఆత్మహత్యలు పెరుగుతున్నాయి.డ్యూటీ షెడ్యూల్ ను హ్యూమన్ ఫ్రెండ్లీగా మార్చినట్లయితే మంచి ఫలితాలు వచ్చే అవకాశాలు ఉన్నాయని నిపుణులు భావిస్తున్నారు.

### చోటుచేసుకున్న కొన్ని ఘటనలు..

నాచారం పోలీస్ స్టేషన్ పరిధిలో 2022లో కానిస్టేబుల్ తేజావత్ రాజు (30) ప్రేమ వ్యవహార సమస్యలతో డిప్రెషన్లోకి వెళ్లి ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. పెళ్లి విషయంలో కుటుంబ ఒత్తిడి ప్రధాన కారణం.
కామారెడ్డిలో డిసెంబర్ 26, 2024లో ఎస్ఐ సాయికుమార్, కానిస్టేబుల్ శృతి, ఆపరేటర్ నిఖిల్ ముగ్గురు కలిసి చెరువులో దూకి ఆత్మహత్యకు పాల్పడ్డారు.

**సంఘటన : 2024, కామారెడ్డి**

> మీర్పేట్ పోలీసు స్టేషన్‌లో ఈ ఏడాది మనీషా అనే మహిళా కానిస్టేబుల్, కుటుంబ కలహాలతో పురుగుల మందు తాగి ఆత్మహత్యకు ప్రయత్నించి, ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించారు. భర్త వేధింపుల నేపథ్యంలో కేసు దర్యాప్తు జరుగుతోంది.
> రంగారెడ్డి జిల్లాలో ఆన్లైన్ గేమ్స్ కారణంగా మానసిక ఒత్తిడితో తుపాకితో కాల్చుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు ఒక కానిస్టేబుల్.
> పరేటర్ కలిసి ఒక చెరువులో దూకి ఆత్మహత్యకు పాల్పడ్డారు.
> హస్తినాపూర్‌కు చెందిన ఆకులా దీపిక (38) నాగోల్ పోలీస్ స్టేషన్‌లో పనిచేసే కానిస్టేబుల్, ఆర్థిక ఒత్తిడితో బాధపడుతూ తన ఇంట్లో ఫ్యాన్‌కు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకుంది.
> అనారోగ్య కారణాల వల్ల మల్కాజ్‌గిరి స్టేషన్ కానిస్టేబుల్ యాచారంకు చెందిన వినోద్ జూన్ 10, 2023లో ఆత్మహత్యకు పాల్పడ్డాడు.
> ములుగు జిల్లాలో డిసెంబర్ 2, 2024లో వాజేడు మండల ఎస్ఐ రుద్రారపు హరీష్ తన సర్వీస్ రివాల్వర్‌తో కాల్చుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ప్రేమ వ్యవహారమే కారణమని తెలిసింది.
> సిరిసిల్లా జిల్లా 17వ బెటాలియన్‌కు చెందిన హెడ్‌కానిస్టేబుల్ బండారి బాలకృష్ణ (34) ఆర్థిక ఇబ్బందులతో ఆత్మహత్యకు పాల్పడ్డాడు.
> కొల్చారం పోలీసు స్టేషన్‌కు చెందిన సాయికుమార్ (50) గత ఏడాది డిసెంబర్ 30న ఆత్మ హత్యకు పాల్పడ్డాడు.

### ఆత్మహత్యలకు ప్రధాన కారణాలు..


డ్యూటీలో పనిఒత్తిడి..దీర్ఘకాలం నిరంతరంగా పని చేయడం, సెలవులు లభించకపోవడం, కుటుంబ సమస్యలు – ఆర్థిక ఇబ్బందులు, గృహ కలహాలు, ఆరోగ్య సమస్యలు – మానసిక ఒత్తిడి, డిప్రెషన్, నిద్రలేమి. సర్వీస్ సంబంధ సమస్యలు – బదిలీలు, పదోన్నతులు ఆలస్యం కావడం, సీనియర్ అధికారి ప్రెజర్, ఆత్మస్థైర్యం లోపం – కౌన్సిలింగ్, మానసిక సహాయం లోపం.

### ఉన్నతాధికారులు తీసుకున్న చర్యలు

ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం పోలీసు హెల్త్ వెల్ఫేర్ వింగ్ ను బలోపేతం చేసింది. సైకలాజికల్ కౌన్సిలింగ్ సెంటర్లు కొన్ని జిల్లాలలో ఏర్పాటు చేశారు.
ప్రతి సంవత్సరం కనీసం 30 రోజుల సెలవులను ఉపయోగించుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. పోలీసు సిబ్బందికి స్ట్రెస్ మేనేజ్‌మెంట్, యోగా, మెడిటేషన్ ట్రైనింగ్ నిర్వహిస్తున్నారు.

### నిపుణుల అభిప్రాయాలు...

ప్రతి పోలీస్ సిబ్బందికి క్రమం తప్పకుండా మానసిక పరీక్షలు జరగాలి అని అంటున్నారు నిపుణులు. డ్యూటీ షెడ్యూల్ ను హ్యూమన్ ఫ్రెండ్లీగా మార్చాల్సిన అవసరం ఉందని కూడా అభిప్రాయపడుతున్నారు. వారి వ్యక్తిగత ఇబ్బందులు తెలుసుకుని సహచరులు, అధికారులు మద్దతు ఇవ్వడం చాలా అవసరమని అంటున్నారు.



# జాతీయం

NATIONAL & GENERAL NEWS

## కరూర్ తొక్కిసలాట.. ప్రచారరథం సీజ్..

డ్రైవర్‌పై కేసు నమోదు


**కరూర్ :** కరూర్ తొక్కిసలాట ఘటనకు ముందు టివికె చీఫ్, నటుడు విజయ్ ప్రచారరథం ఇద్దరు యువకులను ఢీకొట్టింది. ఈ ఘటనలో ఆ ఇద్దరూ తీవ్రంగా గాయపడ్డారు. వారు ప్రస్తుతం ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు ఆ ప్రచారరథాన్ని సీజ్ చేశారు. ఆ వాహనం నడిపిన డ్రైవర్‌ను విచారిస్తున్నారు. ఇటీవల తమిళనాడులోని కరూర్ జిల్లాలో విజయ్ నిర్వహించిన ర్యాలీలో తొక్కిసలాట జరిగింది. ఈ తొక్కిసలాట ఘటన దేశవ్యాప్తంగా తీవ్ర కలకలం రేపింది. ఎందుకంటే ఈ ఘటనలో ఏకంగా 41 మంది మరణించారు. 80 మందికి పైగా గాయపడ్డారు. ఇదిలావుంటే ఈ ఘటనపై దర్యాప్తు కోసం ఏర్పాటైన ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) విచారణను వేగవంతం చేసింది. ఈ క్రమంలో పోలీసులు మరో కేసు నమోదు చేసి వాహనాన్ని సీజ్ చేశారు.

# ఇవిఎంలో అభ్యర్థుల కలర్ ఫొటోలు

ఈసారి నుంచే దేశవ్యాప్తంగా పెద్ద సీరియల్ నెంబర్ ఫాంట్లు

బిహార్ ఎన్నికల్లో అనేక కొత్త కార్యక్రమాలు : సిఇసి

**పాట్నా :** బిహార్ ఓటర్ల జాబితాను 22 సంవత్సరాల తర్వాత స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) శుద్ధి చేసిందని సిఇసి జ్ఞానేష్ కుమార్ పేర్కొన్నారు. రాష్ట్రంలో రానున్న అసెంబ్లీ ఎన్నికలకు అనేక కొత్త కార్యక్రమాలు చేపడుతున్నామని, వీటిని తగిన సమయంలో దేశవ్యాప్తంగా పునరావృతం చేస్తామన్నారు. ఇవిఎంలపై సీరియల్ నెంబర్ ఫాంట్ పెద్దదిగా, అభ్యర్థుల ఫోటోలు కలర్‌లో ఉంటాయని, ఈ ప్రక్రియ బిహార్ ఎన్నికల నుంచే మొదలవుతోందిని చెప్పారు. ఇవిఎంలలో బ్యాలెట్ పెపర్ ఇన్‌సర్ట్ చేసినప్పుడు ఫోటో బ్లాక్ అండ్ వైట్‌లో ఉంటే గుర్తించడం కష్టమవుతోందని, ఎన్నికల గుర్తుల విషయమూ అంతేనని అన్నారు. ఈసారి నుంచి దేశవ్యాప్తంగా సీరియల్ నెంబర్ ఫాంట్లు పెద్దవిగా ఉండేలా, అభ్యర్థుల ఫోటోలు కలర్‌లో ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. బిహార్ అసెంబ్లీ ఎన్నికలు దగ్గరపడుతుండటంతో ఎన్నికల కమిషన్ చురుకుగా సమావేశాలు నిర్వహిస్తోంది. రాష్ట్రంలో రెండ్రోజుల పర్యటనలో భాగంగా శనివారంనాడు రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించగా, ఆదివారంనాడు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఏజెన్సీలతో పాట్నాలో ఎన్నికల కమిషన్ సమావేశమైంది. స్వేచ్ఛగా, సజావుగా ఎన్నికలు నిర్వహించేందుకు అవసరమైన కార్యాచరణ పథకంపై సమీక్ష జరిపింది. అనంతరం చీఫ్ ఎలక్టోరల్ అధికారులు, రాష్ట్ర పోలీస్ నోడల్ అధికారి, సెంట్రల్ సెక్యూరిటీ ఫోర్స్ ప్రతినిధులతో సమావేశమంది. ఆ వెంటనే చీఫ్ సెక్రటరీ, డెరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్, ఇతర బ్యూరోక్రాట్లతో రాష్ట్ర స్థాయిలో సమన్వయంపై సమీక్ష జరిపింది. రాష్ట్ర పర్యటనను ముగించే ముందు పాట్నాలో విలేకరుల సమావేశంలో జ్ఞానేష్ కుమార్ మాట్లాడారు. ఈ కార్యక్రమాలలో ఇపిఐసి కార్డులు రిజిస్ట్రేషన్ అయిన 15 రోజుల్లోపు ఓటర్లకు అందజేయబడతాయని, నిర్ధారించుకోవడానికి కొత్త ఎస్ఒపి (ప్రామాణిక ఆపరేటింగ్ విధానం), పోలింగ్ బూత్‌లలో మొబైల్ డిపాజిట్ సౌకర్యం ఉన్నాయని



చెప్పారు. 243 మంది సభ్యులున్న అసెంబ్లీకి నవంబర్ 22న దాని పదవీ కాలం ముగిసేలోపు ఎన్నికలు పూర్తవుతాయని ఆయన అన్నారు. 243 నియోజకవర్గాల్లో ప్రతి దానికి ఒక ఒక ఇఆర్ఒ (ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్) ఉన్నారని, ఎస్ఐఆర్ ప్రక్రియను పూర్తి చేయడంలో వారికి 90,207 మంది బిఎల్ఒలు సహాయం చేశారన్నారు. ఇది 22 సంవత్సరాల తర్వాత ఓటర్ల జాబితాను శుద్ధి చేసిందన్నారు. రాష్ట్రంలో చివరిసారిగా ఓటర్ల జాబితా సవరణ 2003లో జరిగిందన్నారు. ఛాత్ పండుగను ఎంత ఉత్సాహంగా జరుపుకుంటామో అంతే ఉత్సాహంతో బిహార్ ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని కోరారు. ఎస్ఐఆర్ ప్రక్రియ విజయవంతమైనందుకు ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని చెప్పారు. కాగా, ఎన్నికల కమిషన్‌తో జరిపిన సమావేశంలో బిహార్ ఎన్నికలు ఒకటి లేదా రెండు విడతల్లో పూర్తి చేయాలని వివిధ పార్టీలు కోరారు. ఒకే దశలో ఎన్నికలు నిర్వహించాలని నితీష్ సారథ్యంలోని జనతాదళ్ యునైటెడ్ (జెడియు) కోరగా, జెడియు భాగస్వామ్య పార్టీగా ఉన్న బిజెపి ఒకటి లేదా రెండు దశల్లో ఎన్నికలు జరపాలని సూచించింది. లాలూ ప్రసాద్ యాదవ్ ఆర్‌జెడి ఒకటి లేదా రెండు విడతల్లో ఎన్నికలు నిర్వహించేందుకు సుముఖత తెలిపింది.

## కలైనర్ యూనివర్సిటీ బిల్లు- 2025పై గవర్నర్ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ...

# ‘సుప్రీం’ను ఆశ్రయించిన తమిళనాడు ప్రభుత్వం

రాజ్యాంగంలోని ఆర్టికల్ 200 (సమ్మతి మంజూరు)ను అమలు చేసేలా గవర్నర్‌ను ఆదేశించాలని అప్పీల్





**న్యూఢిల్లీ :** రాష్ట్ర మంత్రివర్గం సూచించిన విధంగా ప్రతిపాదిత చట్టానికి ఆమోదం తెలిపే బదులు కలైనర్ విశ్వవిద్యాలయం బిల్లు 2025ను రాష్ట్రపతి నిర్ణయానికి రిజర్వ్ చేయాలన్న గవర్నర్ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ తమిళనాడు ప్రభుత్వం సుప్రీంకోర్టులో సవాల్‌చేసింది. గవర్నర్ నిర్ణయాన్ని, దాని ఫలితంగా ఉత్పన్నమయ్యే అన్ని పర్యవసాన చర్యలను ‘చట్టవిరుద్ధమైనవి’, ‘రాజ్యాంగ విరుద్ధమైనవి’, ‘చెల్లనివి’గా ప్రకటించాలని రాష్ట్ర ప్రభుత్వం అత్యున్నత న్యాయస్థానం నుంచి ఆదేశాలను అభ్యర్థించింది. మంత్రి మండలి సలహా మేరకు రాజ్యాంగంలోని ఆర్టికల్ 200 (సమ్మతి మంజూరు)ను అమలు చేయాలని గవర్నర్‌ను ఆదేశించాలని కూడా తమిళనాడు ప్రభుత్వం సుప్రీంకోర్టును కోరింది.గతంలో రాష్ట్ర శాసనసభ ఆమోదించిన కలైగ్నర్ యూనివర్సిటీ బిల్లు 2025 ను రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పరిశీలన కోసం తమిళనాడు గవర్నర్ ఆర్.ఎన్.రవి రిజర్వ్ చేశారు. అరియలూరు, నాగపట్టిణం, తంజావూర్, తిరువారుర్ జిల్లాల విద్యార్థుల ఉన్నత విద్యార్థుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని భారతీదాసన్ విశ్వవిద్యాలయాన్ని విభజించడం ద్వారా కుంబకోణంలోని కలైనర్ యూనివర్సిటీ ఏర్పాటు బిల్లును ప్రతిపాదించింది. దీనికి దివంగత మాజీ ముఖ్యమంత్రి, ద్రవిడ మున్నేట్ర కజగం (డిఎంకె) వ్యవస్థాపకులు ఎం. కరుణానిధి పేరు పెట్టారు. ఆయన ప్రస్తుత తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్‌కు తండ్రి. ఆమోదం పొందిన తర్వాత దాని మొట్టమొదటి వైస్‌చాన్స్‌లర్‌గా స్టాలిన్ వ్యవహరిస్తారు. ఈ బిల్లు రాష్ట్రపతికి సూచించిన రెండింటిలో ఒకటి. రెండవది తమిళనాడు ఫిజికల్ ఎడ్యుకేషన్ మరియు స్పోర్ట్ యూనివర్సిటీ చట్టానికి సంబంధించినది. ఈ చట్టాన్ని సవరించి రాష్ట్ర ప్రభుత్వానికి స్పోర్ట్స్ యూనివర్సిటీ వైస్ ఛాన్స్‌లర్‌ను నియమించే అధికారం కల్పించాలని చూస్తున్నదని ఒక అధికారి తెలిపారు. ఈ రెండు బిల్లులను ఏప్రిల్‌లో అసెంబ్లీ ఆమోదించి అటు పిమ్మట గవర్నర్ ఆమోదం కోసం పంపించారు. రాష్ట్ర ఉన్నత విద్యా మంత్రి గోవిచెజియాన్ అంతకుముందు మాట్లాడుతూ కొత్త విశ్వవిద్యాలయం 2025–26 విద్యా సంవత్సరం నుండి కార్యకలాపాలను ప్రారంభిస్తుందని ప్రకటించారు. అయితే అనుమతి పొందడంలో జాప్యం ప్రారంభోత్సవానికి ఆటంకం కలిగించిందని అధికారి చెప్పారు.

# బిహార్ ముఖ్యమంత్రి నితీశ్ మానసిక ఆరోగ్యంపై సందేహాలు

ఆర్‌జెడి నాయకుడు తేజస్వి యాదవ్

**పాట్నా:** బిహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ మానసిక ఆరోగ్యంపై సందేహాలు పొడసూపుతున్నాయని, ఇంకెంతోకాలం ఆయన ప్రభుత్వాన్ని నడిపించే శక్తిసామర్థ్యాలు ఆయనలో కనిపించడం లేదని ఆర్‌జెడి నాయకుడు తేజస్వి యాదవ్ విమర్శించారు. న్యూఢిల్లీలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నిర్వహించిన ఒక కార్యక్రమంలో నితీశ్ కుమార్ తన నివాసం నుండే దృశ్యమాధ్యమ పద్ధతిలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన ప్రవర్తనకు సంబంధించిన ఒక వీడియోను తేజస్వి యాదవ్ ఎక్స్‌వేదికగా అప్‌లోడ్ చేశారు. దీనిపై ఆయన వ్యాఖ్యానిస్తూ, మోదీ సభలో నితీశ్ ప్రవర్తన చూస్తే ఆయన మానసిక ఆరోగ్యంపై, ఒక ప్రభుత్వాన్ని ముందుకు నడిపించడంలో ప్రదర్శించే శక్తిసామర్థ్యాలపైన తాజాగా కొత్త సందేహాలు వ్యక్తమవుతున్నాయన్నారు. గతంలో తేజస్వి యాదవ్ బీహార్ ఉపముఖ్యమంత్రిగా పనిచేశారు. ప్రస్తుతం ఆయన ప్రతిపక్ష నాయకుడి హోదాలో ఉన్నారు. తేజస్వి యాదవ్ విలేకరులతో కూడా మాట్లాడుతూ, కొద్దికాలంగా ముఖ్యమంత్రి ప్రవర్తన సరిగ్గా లేదని అన్నారు. మాజీ ముఖ్యమంత్రి, తన తల్లి రబ్రీదేవిపైన కూడా నితీశ్ కుమార్ క్రూరమైన వ్యాఖ్యలు చేశారని గుర్తుచేశారు. ఒక సందర్భంలో వెనకాల జాతీయ గీతాలాపన జరుగుతుంటే నితీశ్ కుమార్ మూర్ఖత్వంగా ప్రవర్తించారని కూడా గుర్తుచేశారు. “నిన్ననే మనం ఒక తాజా ఉదాహరణ చూశాం, ఆయన ప్రవర్తనలో లోపం ఉందని అందరికీ తెలిసింది, ఒకవైపు బిజెపి నాయకుడు, ఉపముఖ్యమంత్రి సామ్రాట్ చౌధురి కంప్యూటర్ స్క్రీన్ మీద మాట్లాడుతూ ఉంటే నితీశ్ కుమార్ చేతులు జోడించి నిలబడి ఉన్నారని, ఇది ఆయన ప్రవర్తనా లోపానికీ, మానసిక లోపానికీ ఒక మచ్చుతునక అనీ అన్నారు. ఒక ఎంతోకాలం ఆయన ప్రభుత్వాన్ని నడిపించే శక్తిసామర్థ్యాలు ఉన్నట్లు కనిపించడంలేదని, ఈ



కూటమి బద్దలవుతుందని, త్వరలోనే ఈ విషయాలన్నీ బయట పడతాయని అన్నారు.

తేజస్వి యాదవ్ ఈ విధంగా నితీశ్ కుమార్‌పై విమర్శలు చేసిన కొద్దిసేపటికే జెడి (యు) అధికార ప్రతినిధి, ఎంఎల్‌సి నీరజ్ కుమార్ తీవ్రంగా స్పందించారు. బీహార్ రాష్ట్ర రాజకీయ,సామాజక, ఆర్థిక ఆరోగ్యాన్ని చక్కదిద్ది, వాటిని పునరుద్ధరించిన ఘనత నితీశ్ కుమార్‌దేనని అన్నారు. ఆయన ఆరోగ్యం విషయంపై తేజస్వి యాదవ్ అంతగా బాధపడి, ఆందోళన చెందాల్సిన అవసరం ఏమీ లేదని అన్నారు. అనారోగ్యంతో ఉన్న ఆయన తండ్రి, ఆర్‌జెడి అధ్యక్షుడు లాలూ ప్రసాద్ యాదవ్ ఆరోగ్యం గురించి ఆయన బాధపడాలని సూచించారు. కేంద్ర హోంశాఖా సహాయమంత్రి నిత్యానంద్ రాయ్‌తో కలిసి పాట్నాలో పత్రికాగోష్ఠిలో మాట్లాడిన నీరజ్ కుమార్ లాలూప్రసాద్ యాదవ్ బీహార్ ముఖ్యమంత్రిగా ఉండగా 15 ఏళ్ళ పాలనలో విచ్చలవిడిగా కొనసాగిన అవినీతి చర్యలను గుర్తుచేశారు. లాలూప్రసాద్ బీహార్‌ను అవినీతి రాష్ట్రంగా మార్చారని, ఆ తర్వాత రబ్రీదేవి కూడా అవినీతిలో కూరుకుపోయారని విమర్శలు గుప్పించారు. దీనిపై తేజస్వి యాదవ్ తిరిగి స్పందిస్తూ, బీహార్‌లో ఇరవై ఏళ్ళుగా బిజెపి అధికారంలో భాగస్వామిగా కొనసాగుతోందని, కానీ ఆ పార్టీ చేసింది గోరంతేనని, ఇక భవిష్యత్తు విషయంలో ఆ పార్టీకి ఎలాంటి అవగాహనా లేదని, చివరకు ప్రతిపక్షాలపై బురద జల్లుతోందని విమర్శించారు.

## దగ్గు మందుతో చిన్నారుల మృతి...

# మధ్యప్రదేశ్ వైద్యుడి అరెస్టు



కోల్డ్రిఫ్ దగ్గు సిరప్ అమ్మకాలను నిషేధించిన ప్రభుత్వం

**భోపాల్ :** మధ్యప్రదేశ్ చింద్వారాలో 14 మంది పిల్లలు మూత్రపిండ వైఫల్యం కారణంగా మరణించిన విషయం తెలిసిందే. అయితే నిర్లక్ష్యంగా వ్యవహరించారనే ఆరోపణలపై పోలీసులు ఒక వైద్యుడిని అరెస్టు చేశారు. విషపూరిత దగ్గు సిరప్ తయారీదారుపై కేసు నమోదు చేశారని అధికారులు ఆదివారం తెలిపారు. అదే విధంగా మధ్యప్రదేశ్ ప్రభుత్వం కోల్డ్రిఫ్ దగ్గు సిరప్ అమ్మకాలను నిషేధించింది. ఔషధ నమూనాలలో అత్యంత విషపూరితమైన పదార్థం ఉన్నట్లు అధికారులు పేర్కొన్నారు. మరణించిన పిల్లలలో 11 మంది పరాసియా సబ్‌డివిజన్‌కు చెందినవారు ఉండగా, ఇద్దరు చింద్వారా నగరానికి చెందినవారు, ఒకరు చౌరాయ్ తహసీల్‌కు చెందినవారు ఉన్నారు. తమిళనాడు కాంచీపురంలోని శ్రేసన్ ఫార్మాస్యూటికల్ తయారు చేసిన కోల్డ్రిఫ్ దగ్గు సిరప్, చింద్వారా జిల్లాలోని పరాసియా ప్రాంతంలో 11 మంది పిల్లల మరణానికి కారణమని పోలీసు సూపరింటెండెంట్ అజయ్ పాండే విలేకరులకు తెలిపారు. కంపెనీపై, ప్రభుత్వ వైద్యుడు అయినప్పటికీ ఒక ప్రైవేట్ క్లినిక్‌లో ప్రాక్టీస్ చేస్తూ సిరప్‌ను సూచించిన డాక్టర్ ప్రవీణ్ సోనిపై పరాసియా పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేశారని ఆయన చెప్పారు. శనివారం రాత్రి చింద్వారాలోని రాజ్‌పాల్ చౌక్‌లో డాక్టర్ సోనీపై ఎఫ్ఐఆర్ నమోదు చేసిన తర్వాత కొత్వాలి పోలీసుల ప్రత్యేక బృందం ఆయనను అరెస్టు చేసిందని ఎస్‌పి తెలిపారు. దాదాపు నెల రోజులుగా పిల్లలపై ప్రతికూల ప్రభావాలు చూపినప్పటికీ నిర్లక్ష్యంగా వ్యవహరించి మందును సూచించినందుకు వైద్యుడిపై కేసు నమోదు చేశారని, పరీక్ష నివేదిక ప్రకారం, కలుషితమైన సిరప్‌ను సరఫరా చేస్తున్నందున తయారీదారుపై అభియోగాలు మోపినట్లు పాండే పిటిఐకి తెలిపారు. ఆదివారం ప్రభుత్వం డాక్టర్ సోనీని కూడా సస్పెండ్ చేసింది. జబల్‌పూర్‌లోని ఆరోగ్య శాఖ ప్రాంతీయ అధికారికి ఆయనను అటాచ్ చేశారు. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి మోహన్ యాదవ్ శనివారం తెలిపారు. కల్తీ మందులను వాడటం వల్ల మరణానికి కారణమయ్యే డ్రగ్స్ అండ్



కాస్మెటిక్స్ చట్టం, 1940లోని సెక్షన్ 27ఎ కింద కూడా వారిపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. ఈ చట్టం ప్రకారం కల్తీ మందులు వాడటం వల్ల మరణానికి 10 సంవత్సరాలకు పైగా జైలు శిక్ష లేదా జీవిత ఖైదు విధించబడుతుంది. శనివారం, మరణించిన 14 మంది పిల్లల కుటుంబాలకు ప్రభుత్వం రూ.4 లక్షల ఆర్థిక సహాయం మంజూరు చేసింది. కాగా, మధ్యప్రదేశ్‌లో అనుమానిత మూత్రపిండాల ఇన్ఫెక్షన్ల కారణంగా మరణాలు, రాజస్థాన్‌లో కనీసం మూడు ఇలాంటి మరణాలు సంభవించిన నివేదికల నేపథ్యంలో తమిళనాడు ప్రభుత్వం శుక్రవారం కోల్డ్రిఫ్‌ను నిషేధించింది. బాధిత పిల్లల నుండి నమూనాలను పుణెలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ వైరాలజీకి పంపారు. అయితే సిరప్ కల్తీ, కాలుష్యంపై మరిన్ని పరీక్షలు జరుగుతున్నాయి. సెంట్రల్ డ్రగ్స్ స్టాండర్డ్ కంట్రోల్ ఆర్గనైజేషన్ (సిడిఎస్‌సిఒ) ఆరు రాష్ట్రాలలోని దగ్గు సిరప్‌లు, యాంటీబయాటిక్‌లతో సహా 19 ఔషధాల తయారీ యూనిట్లలో రిస్క్‌ఆధారిత తనిఖీలను ప్రారంభించిందని కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ శనివారం తెలిపింది.

# పికప్ వ్యాన్ ఢీకొని నలుగురు మృతి

15 మందికి గాయాలు

**పటాన్ (గుజరాత్) :** గుజరాత్‌లోని పటాన్ జిల్లాలోని రాధన్‌పూర్ సమీపంలో ఆదివారం ట్రక్కు, రెండు ద్విచక్ర వాహనాలను పికప్ వ్యాన్ ఢీకొన్న ప్రమాదంలో నలుగురు మృతి చెందగా, 15 మంది గాయపడ్డారని ఒక పోలీసు అధికారి తెలిపారు. మోతీ పిప్లి గ్రామ సమీపంలోని జాతీయ రహదారిపై ఉదయం 10 గంటల ప్రాంతంలో ఈ ప్రమాదం జరిగిందని పోలీసు సూపరింటెండెంట్ వసంత్ నాయి తెలిపారు. రహదారి నిర్మాణ పనుల కారణంగా ఒక వైపు ట్రాఫిక్ నిలిచిపోయిన ప్రాంతంలో సుమారు 15 మంది ప్రయాణికులతో ప్రయాణిస్తున్న పికప్ వ్యాన్ ఓవర్‌టేక్ చేసే ప్రయత్నంలో ట్రక్కును ఢీకొట్టింది. ఈ క్రమంలో, వ్యాన్ రెండు ద్విచక్ర వాహనాలను కూడా ఢీకొట్టింది, అందులో నలుగురు వ్యక్తులు ఉన్నారని ఎస్పీ చెప్పారు. మృతులలో ఇద్దరు వ్యాన్ ప్రయాణికులు, ఇద్దరు మోటార్ సైకిల్ నడిపేవారు ఉన్నారు. పదిహేను మందికి గాయాలు అయ్యాయి, వారిలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉందని ఆయన తెలిపారు. మృతులను లక్ష్మణ్ దేశాయ్, యష్ ఉంచోసన్, కను రావల్, నసీబ్ ఖాన్‌గా గుర్తించినట్లు రాధన్‌పూర్ పోలీస్ స్టేషన్ అధికారి తెలిపారు.

# లేహ్ నిరసనకారుల మృతిపై న్యాయవిచారణ

వాంగ్‌చుక్ డిమాండ్



**జోథ్‌పూర్:** లద్దాఖ్ ప్రజలు రాష్ట్ర హోదా కోసం చేపట్టిన పోరాటాన్ని గాంధేయవాద పద్ధతిలో అహింసా మార్గంలో కొనసాగించాలని పర్యావరణ కార్యకర్త సోనమ్ వాంగ్‌చుక్ కోరారు. లేహ్ నిరసనల్లో నలుగురు మృతి చెందడంపై ఆయన స్వతంత్ర న్యాయ విచారణకు డిమాండ్ చేశారు. లద్దాఖ్‌లో హింసాత్మక ఘటనల అనంతరం జాతీయ భద్రతా చట్టం (ఎన్ఎస్ఎ) కింద అరెస్టయిన వాంగ్‌చుక్ ప్రస్తుతం రాజస్థాన్‌లోని జోథ్‌పూర్ జైలులో ఉన్నారు. వాంగ్‌చుక్‌ను ఆయన అన్నయ్య డోర్జీ లే, న్యాయవాది ముస్తఫా హాజి జైలులోనే కలుసుకున్నారు. తన లాయర్ ద్వారా వాంగ్‌చుక్ లద్దాఖ్ వాసులను ఉద్దేశించి తాజా ప్రకటన చేశారు. ‘నేను శారీరకంగా, మానసికంగా బాగున్నా. నా కోసం ఆందోళన చెందుతున్న వారందరికీ కృతజ్ఞతలు. లెహ్ ఘటనలో ప్రాణాలు కోల్పోయిన నలుగురు లద్దాఖ్ వాసుల కుటుంబాలకు ప్రగాఢ సంతాపం తెలియజేస్తున్నా. వారి మృతిపై స్వతంత్ర న్యాయ విచారణ జరగాలి. ఇది జరగనంత వరకూ నేను జైలులోనే ఉండేందుకు సిద్ధంగా ఉన్నా’ అని వాంగ్‌చుక్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు. రాష్ట్ర హోదా డిమాండ్‌కు తాను బలంగా కట్టుబడి ఉన్నట్టు వాంగ్‌చుక్ తెలిపారు. లద్దాఖ్‌కు రాష్ట్ర హోదా కల్పించడం, రాజ్యాంగంలోని ఆరో షెడ్యూల్‌లో దానిని చేర్చడం అనే న్యాయబద్ధమైన డిమాండ్లకు సంబంధించి అపెక్స్ బాడీ, కెడిఎకు బాసటగా నిలుస్తానని, లద్దాఖ్ ప్రజల ప్రయోజనాల కోసం అపెక్స్ బాడీ ఏ నిర్ణయం తీసుకున్నా తాను వెన్నంటి ఉంటానని చెప్పారు. ప్రజలు గాంధేయవాద పద్ధతిలో శాంతియుతంగా పోరాటం కొనసాగించాలని విజ్ఞప్తి చేశారు. లెహ్‌లో శాంతియుత నిరసనలు హింసాత్మకంగా మారడంతో ఒక జవానుతో సహా నలుగురు మృతి చెందగా, పలువురు గాయపడ్డారు. ఘటన జరిగిన రెండ్రోజుల తర్వాత వాంగ్‌చుక్‌ను జాతీయ భద్రతా చట్టం కింద పోలీసులు అరెస్టు చేశారు. లద్దాఖ్ గతంలో జమ్ముకశ్మీర్‌లో భాగంగా ఉండగా, జమ్ముకశ్మీర్‌కు ప్రత్యేక హోదాను తొలగిస్తూ రెండు కేంద్రపాలిత ప్రాంతాలుగా కేంద్రం విభజించడంతో 2019లో లద్దాఖ్ కేంద్రపాలిత ప్రాంతమైంది. కాగా, వాంగ్‌చుక్‌ను ఎన్ఎస్ఎ కింద అరెస్టు చేయడం అన్యాయమంటూ ఆయన భార్య గీతాంజలి జే అంగ్మో.. సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్ సోమవారం నాడు విచారణకు రానుంది.

# మళ్లీ కలుసుకున్న థాక్రే సోదరులు

**న్యూఢిల్లీ :** థాక్రే సోదరులు మరోసారి ముంబయిలో జరిగిన ఒక కార్యక్రమంలో ఆదివారం నాడు కలుసుకున్నారు. శివసేన యుబిటి అధ్యక్షుడు ఉద్ధవ్ థాక్రే, మహారాష్ట్ర నవనిర్మాణ సేన (ఎంఎన్ఎస్) వ్యవస్థాపకుడు రాజ్ థాక్రే ముంబయిలో జరిగిన సంజయ్ రౌత్ మనవడి నామకరణోత్సవానికి హాజరయ్యారు. సోదరులిద్దరూ ఆప్యాయంగా పలకరించుకున్నారు. త్వరలో మహారాష్ట్రలో జరుగనున్న మున్సిపల్ ఎన్నికల్లో శివసేన యుబిటి–ఎంఎన్ఎస్ కలిసి పోటీ చేయనున్నాయనే ఊహాగానాల నేపథ్యంలో థాక్రే సోదరులు మరోసారి సమావేశం కావడం ప్రాధాన్యత సంతరించుకుంది. ఉద్ధవ్ థాక్రే, రాజ్‌థాక్రే, ఆదిత్య థాక్రే, ఉద్ధవ్ శివసేన నేతలు అనిల్ దేశాయ్, మిలంద్ నార్వేకర్ సందడిగా నామకరణోత్సవంలో పాల్గొన్న వీడియో సోషల్ మీడియాలో



వైరల్ అవుతోంది. మహారాష్ట్ర విజయ్ ర్యాలీ గత జులైలో జరిగినప్పుడు థాక్రే సోదరులిద్దరూ ఒకే వేదికపైకి వచ్చారు. అప్పటి నుంచి కూడా ఇద్దరు నేతలూ పలుమార్లు సమావేశమయ్యారు. గత నెలలో రాజ్ నివాసమైన శివ్‌తీర్థ్‌కు ఉద్ధవ్ వెళ్లి కలుసున్నారు. దీనికి ముందు గణేశ్ చతుర్థి ఉత్సవాల సందర్భంగానూ ఇద్దరూ కలిసారు. గత ఆగస్టులో బిఎస్ట్ ఎంప్లాయీస్ కోఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ ఎన్నికల్లో యుబిటి, ఎంఎన్ఎస్ కలిసి పోటీ చేసాయి. అయితే బిజెపి చేతిలో 21 సీట్లు కోల్పోయాయి. 21 మందిలో 18 మందిని యుబిటి నిలబెట్టగా, ఎంఎన్ఎస్ ఇద్దరిని పోటీకి దింపింది.

## మావోయిస్టు భావజాలం తుడిచిపెట్టేందుకు

# కేంద్ర హోంశాఖ చర్యలు

బస్తర్‌లో 10వేల రేడియోలు పంపిణీ

**న్యూఢిల్లీ/బిజాపూర్:** నక్సల్స్ హింసాత్మక కార్యకలాపాల బారిన పడిన దూరంగా విసిరేసినట్టుండే మారుమూల ప్రాంతాలకు 10,000 పైగా రేడి యో సెట్లను సిఆర్‌పిఎఫ్ పంపిణీ చేసింది. ఛత్తీస్‌గఢ్‌లోని బస్తర్ ఏరియాలో ఉన్న ప్రజల్లో జాతీయ భావాలను, జాతీయస్థాయి ఆలోచనలను పెంపొందించేందుకు వీలుగా ప్రత్యేకంగా సిఆర్‌పిఎఫ్ ప్రజల్లో ఈ ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించింది. ఈ ప్రాంతంలోని ప్రజల్లో ఉన్న మావోయిస్టు భావజాలాన్ని తుడిచిపెట్టేందుకు ఈ రేడియోసెట్లను పంపిణీ చేస్తున్నారు. ఈ ప్రాంతం లో క్రమంగా వామపక్ష ఉగ్రవాద కార్యకలాపాలు క్షీణిస్తున్న సాక్ష్యాధారాలు కనిపిస్తున్న నేపథ్యంలో ఈ చర్యలు తీసుకున్నారు. పారామిలిటరీ బలగాలు ఈ రేడియో సెట్ల పంపిణీ కార్యక్రమాన్ని ఇప్పటికే పూర్తి చేసింది. నాలుగు నెలలుగా ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. గ్రామాలలో ప్రజలను సమీకరించి వందలసంఖ్యలో అనేక చిన్న, పెద్ద కార్యక్రమాలను పారామిలిటరీ దళాలు నిర్వహించాయి. బస్తర్ ప్రాంతంలోని ఏడు జిల్లాలలో ప్రత్యే క పౌర కార్యచరణ చర్యలను నిర్వహించారు. కేంద్ర హోంమంత్రిత్వశాఖ ఈ ఏడాది ఆరంభంలోనే ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. దీనికోసం రూ.1.62 కోట్లు బడ్జెట్ కూడా కేటాయించింది. హోంశాఖ సీనియర్ అధికారి ఒకరు ఢిల్లీ లో పిటిఐ ప్రతినిధికి ఈ విషయం చెప్పారు. ఒక్కొ క్క రేడియో ఖరీదు రూ.1500 ఉంటుంది. వీటిని నేరుగా పవర్‌బోర్డుకు కనెక్టు చేయవచ్చు. ఎఫ్ఎం, ఎండబ్ల్యు, ఎస్‌డబ్ల్యు మోడ్‌లలో ఈ రేడియోలు పనిచేస్తాయి. బస్తర్ జిల్లాలో ఉన్న సెంట్రల్ రిజర్వ్ పోలీసు ఫోర్స్ కమాండర్ ఈ విషయంపై మాట్లాడుతూ, బస్తర్ ఏరియాలో 10,800 రేడియో సెట్లను పంపిణీ చేశామని, 180 కంపెనీల పారామిలిటరీ సిబ్బందిని ఈ ప్రాంతంలోని మారుమూల గ్రామాలలో మోహరించామని చెప్పారు. ఐదుగురు కుటుంబ సభ్యులను ఒక యూనిట్‌గా తీసుకుని దాదాపు 54,000 మంది వ్యక్తులను అనుసంధానం చేసే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు చెప్పారు. స్థానికులకు ఈ రేడియోలను పంపిణీ చేస్తున్నామన్నారు. బస్తర్ ఏరియాలో గ్రామీణ ప్రజలను జాతీయ ప్రధాన స్రవంతిలోకి తీసుకురావడంలో భాగంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు చెప్పారు. “కేంద్ర ప్రభుత్వం 2026 మార్చి నాటికి ఈ ప్రాంతంలో నక్సలిజాన్ని పూర్తిగా నిర్మూలించేందుకు కట్టుబడి ఉంది, ఒక వైపు ఈ లక్ష్యం సాధించేందుకు పనిచేస్తూ మరోవైపు ప్రజలను ప్రధాన జనజీవన స్రవంతిలోకి తీసుకువచ్చే కార్యక్రమాలను కూడా చేపడుతున్నాం, ఈ ప్రాంతం నుండి మావోయిస్టు భావజాలాన్ని తుడిచిపెట్టేందుకు చర్యలు తీసుకుంటున్నాం, ఇందుకు స్థానిక కమ్యూనిటీల సహకారం తీసుకుంటున్నాం, వారి సంక్షేమ చర్యలకు చొరవ తీసుకుంటున్నాం” అని సిఆర్‌పిఎఫ్ మరో అధికారి చెప్పారు. ప్రభుత్వం ప్రజలకోసం అమలు చేస్తున్న వివిధ వినోద కార్యక్రమాల గురించి స్థానిక ప్రజలకు ఈ బలగాలు తెలియజేస్తున్నాయని, రేడియోద్వారా వచ్చే కార్యక్రమాల వివరాలు వాటి ప్రయోజనాలను చెబుతున్నారని చెప్పారు. ప్రధానమంత్రి మన్ కీ బాత్ కార్యక్రమం దగ్గర నుండి అనేక అంశాలు రేడియోలో వస్తున్న విషయాన్ని స్థానికులకు ముందుగా తెలియజేస్తున్నామన్నారు. మరిన్ని రేడియో టవర్లను ఈ సుదూర గ్రామీణ ప్రాంతాలలో నిర్మించాలని కూడా కేంద్ర ప్రభుత్వం ఈ దళాలను కోరింది. మొత్తం 180 సిఆర్‌పిఎఫ్ కంపెనీలు ఈ ప్రాంతంలో పనిచేస్తుండగా, ఒక్కొక్క కంపెనీకి 60 రేడియోలు ఇచ్చి ప్రజలకు పంపిణీ చేసే బాధ్యతలు అప్పగించారు. చాలా తీవ్రస్థాయిలో నక్సలైటు కార్యకలాపాలు కొనసాగే మారుమూల ప్రాంతాలలో, గ్రామాలలో ఈ దళాలను కేంద్ర ప్రభుత్వం మోహరించింది.

## ఖలిస్థానీ ఉగ్రవాదులకు నిధులపై

# నిఘా పెట్టిన కెనడా

**కెనడా :** ఖలిస్థానీ వేర్పాటువాద సంస్థల నెట్‌వర్క్‌కు నిధులు వస్తున్న మార్గాలపై కెనడా ఇంటెలిజెన్స్ వర్గాలు నిఘా వేశాయి. కెనడాలోని సేవా సంస్థలకు వస్తున్న నిధులను ఉగ్ర కార్యకలాపాలకు మళ్లిస్తున్నారన్న ఆరోపణలతో కెనడా సర్కారు ఈ నిర్ణయం తీసుకుంది. కెనడా ఆర్థికశాఖకు చెందిన మోర్నో నివేదిక ఖలిస్థానీ ఉగ్రవాదాన్ని హమాస్, హెజ్‌బొల్లాతో పోల్చింది. వేర్పాటువాదులు సేవా సంస్థల నిధులను ఉగ్ర కార్యకలాపాలకు వాడుతున్నారని ఆరోపించింది. స్థానిక రేడియో స్టేషన్ అధిపతి మణీందర్ ఆ దేశ ప్రధాని మార్క్ కార్నీ సహా పలువురు నాయకులకు కొన్నాళ్ల క్రితం లేఖ రాశారు. సామాజిక సేవకు వచ్చే విరాళాల దుర్వినియోగంపై ఫిర్యాదు చేశారు. గత పాలకులు దీనిపై చర్యలు తీసుకోవడంలో విఫలమయ్యారని వెల్లడించారు. కెనడాలోని నాన్‌ప్రాఫిట్ ఆర్గనైజేషన్‌లో ఉగ్ర స్లీపర్ సెల్స్ ఉంటున్నాయనే అనుమానాలు వ్యక్తంచేశారు. ఇప్పటికే బబ్బర్ ఖల్సా ఇంటర్నేషనల్ ఉగ్ర సంస్థ సభ్యుడు తల్వీందర్ సింగ్ పర్మర్ కుమారుడు సురిందర్ సింగ్ పర్మర్ కేసు ఈ కోవలోనే పరిశీలిస్తున్నారు. సురిందర్ కెనడాలోని నాన్ ప్రాఫిట్ సంస్థలోనే పనిచేస్తున్నాడు. ఆ సమయంలో అతడు తన పూర్తి పేరును వెల్లడించలేదని తేలింది. ఇతడికి కూడా బబ్బర్ ఖల్సాతో సంబంధాలున్నాయి. ఈ నేపథ్యంలో కెనడా ప్రభుత్వం ఈ అంశంపై నిర్ణయాత్మకంగా వ్యవహరించాలని భావిస్తోంది. ఛారిటబుల్ సంస్థలకు వచ్చే నిధుల దుర్వినియోగంపై దృష్టి పెట్టనుంది. భారత్–కెనడా భద్ర తా సంబంధాలను మరింత బలోపేతం చేసుకోవాలని నిర్ణయించుకొన్నాయి. ఈ క్రమంలోనే కెనడా లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్‌ను ఉగ్ర సంస్థగా ప్రకటించింది.



# ప్రపంచం
WORLD NEWS

## లండన్ పాలస్తీనా ర్యాలీ 500 మంది అరెస్టు

**లండన్ :** లండన్‌లో వేలాదిమంది పాలస్తీనా అనుకూల ప్రదర్శన నిర్వహించారు. ఈ ప్రదర్శనలో పాల్గొన్న 500 మందిని పోలీసులు అరెస్టు చేశారు. ప్రభుత్వం ఆదివారం ఉదయం ఈ విషయం వెల్లడించింది. నిషేధిత పాలస్తీనా అనుకూల గ్రూప్‌కు చెందినవారుగా పోలీసులు అనుమానించి ర్యాలీలో పాల్గొన్న 500 మందిని అరెస్టు చేశారు. పాలస్తీనా అనుకూల ప్రదర్శకులపై లండన్ పోలీసులు అనేక ఆంక్షలు విధించారు. నిషేధిత పాలస్తీనా యాక్షన్ అనుకూల ప్రదర్శకులను ఎక్కువమందిని పోలీసులు అరెస్టు చేశారు. అసమ్మతిని తెలియజేసే హక్కు ఉన్నప్పటికీ తరచుగా ప్రదర్శనలు చేయడాన్ని పోలీసులు తీవ్రంగా పరిగణిస్తున్నారని హోంశాఖ కార్యాలయం ప్రకటించింది. ఈ స్వేచ్ఛ సమతుల్యంగా ఉండాలని పేర్కొంది. ఇటీవలికాలంలో సెంట్రల్ లండన్‌లో అనేకసార్లు పాలస్తీనా అనుకూల ప్రదర్శనలు జరుగుతున్నాయి. ఈ ప్రదర్శనలల్లో వివిధ మతాలవారు అభద్రతకు గురవుతున్నారని పోలీసులు ప్రకటిస్తున్నారు.



## సిరియాలో తొలిసారి ఎన్నికలు

**దమాస్కస్ :** మధ్యధరాసముద్ర తూర్పుప్రాంత సిరియా (సిరియన్ అరబ్ రిపబ్లిక్) దేశంలో దాదాపు దశాబ్దంన్నర కాలం తర్వాత మొదటిసారి ప్రజలు ఆదివారం పోలింగ్‌లో పాల్గొన్నారు. పోలింగ్ ప్రక్రియ సాయంత్రానికి పూర్తయింది. వెంటనే ఓట్ల లెక్కింపు ప్రారంభించి ఆదివారం రాత్రి పొద్దుపోయిన తర్వాత ఫలితాలు వెల్లడవుతాయి. 210 స్థానాలకుగాను మూడింట రెండు వంతుల సీట్లకు ప్రజలు ప్రతినిదులను ఎన్నుకుంటారు. మిగిలిన స్థానాలకు అంటే 70 స్థానాలకు దేశాధ్యక్షుడే నేరుగా ప్రతినిధులను ఎంపికచేసి నియమిస్తారు. కానీ ఈ విధంగా చేయడంవల్ల పార్లమెంటుపై దేశాధ్యక్షుడే పెత్తనం చెలాయిస్తాడని దేశంలో ఉన్న 12 పౌర సంఘాల గ్రూపులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశాయి. ఖుర్దిష్ తెగల ఆధిపత్యంలో కొనసాగే రెండు రాష్ట్రాలలో, డ్రూజ్‌లు ఆధిపత్యంగల రాష్ట్రంలో భద్రతాకారణాల రీత్యా ప్రస్తుతం ఎన్నికలు నిర్వహించడంలేదు. అంటే రక్కా, హస్సకేష్, సువైదా రాష్ట్రాలలో ఉన్న 10 జిల్లాలో ఎన్నికలు నిర్వహించడంలేదు. ప్రస్తుతం 50 జిల్లాల్లో మాత్రమే 120 స్థానాలకు ఎన్నికలు జరుగుతున్నాయి. దాదాపు 1500 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు. మాజీ ప్రభుత్వ మద్దతుదారులు, ఉగ్రవాద సంస్థలను ఎన్నికలనుండి బహిష్కరించారు. 2010లో సేకరించిన జనాభా లెక్కల ప్రకారం 60 జిల్లాలకు పీపుల్స్ అసెంబ్లీలో స్థానాలను కేటాయించారు. సిరియా అంతర్యుద్ధంలో 6,00,000 మంది మరణించారు. మరో 12,00,000 మంది నిరాశ్రయులయ్యారు. నియంతృత్వపాలనతో అతలాకుతలమైన సిరియాలో ప్రస్తుతం పీపుల్స్ అసెంబ్లీకి తాత్కాలికంగా ప్రత్యక్ష ఎన్నికల విధానం లేదు. దేశంలో 13 సంవత్సరాలపాటు అంత్యరుద్ధం కొనసాగిన తర్వాత గత ఏడాది డిసెంబరు 8వ తేదీన నియంత అస్సాద్ పరిపాలన కుప్పకూలింది. అల్–షారా నాయకత్వాన పదినెలలక్రితం తిరుగుబాటుదారులు ప్రభుత్వాన్ని కూల్చివేశారు. ప్రస్తుతం తాత్కాలిక రాజ్యాంగం అమలులో ఉంది. అహ్మద్ అల్–షారా అధ్యక్షతన ఈ ఏడాది మార్చి 29న తాత్కాలిక ప్రభుత్వం ఏర్పడింది. అల్ షరా ప్రభుత్వం ప్రపంచంలో తిరిగి సిరియాను అనుసంధానం చేసేందుకు తనవంతు ప్రయత్నాలు చేస్తున్నారు. ఇందులోభాగంగా అంతర్జాతీయ పర్యవేక్షకుల సమక్షంలో మొదటిసారి ఎన్నికలు జరుగుతున్నాయి. సిరియా నాయకుడు ఒకరు దాదాపు 60 సంవత్సరాల తర్వాత మొదటిసారి ఇటీవల ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ సమావేశాలలో ప్రసంగించారు. తాత్కాలిక అధ్యక్షుడు అల్–షారా గతనెలాఖరున జనరల్ అసెంబ్లీలో మాట్లాడుతూ, సిరియాలో నియంత పాలనలో అణచివేతకు గురైన ప్రతి ఒక్క మనిషికీ న్యాయం చేస్తామన్నారు. సిరియాలో చట్టాలను, మానవహక్కులను, వ్యవస్థలను సరికొత్తగా పునర్నిర్మిస్తామన్నారు.

# జార్జియాలో ప్రభుత్వ కూల్చివేత యత్నం విఫలం

### స్థానిక ఎన్నికల్లో అధికారపార్టీ ఘన విజయం

**తిబ్లిసి :** జార్జియాలో ప్రజల నిరసన ప్రదర్శనలు, అధికార డ్రీమ్ పార్టీ ప్రభుత్వాన్ని శాంతియుతంగా కూల్చివేసేందుకు జరిగిన ప్రయత్నాల మధ్య దేశవ్యాప్తంగా మున్సిపాలిటీలకు ఎన్నికలు జరిగాయి. ఆదివారం వెలువడిన ఈ ఎన్నికల ఫలితాల్లో అధికారపార్టీ ఘన విజయం సాధించింది. అధికార పార్టీని అధికారం నుండి తొలగించాలని ప్రతిపక్షాలు కంకణం కట్టుకున్నాయి. వేలాదిమంది ప్రతిపక్ష అనుకూల ప్రదర్శకులు, మద్దతుదారులు శనివారంనాడు పార్లమెంటు భవంతిలోకి చొచ్చుకుపోయేందుకు ప్రయత్నించారు. పోలీసులు వారిని అడ్డుకున్నారు. వారిపై నీటి గొట్టాలను, బాష్పవాయువును ప్రయోగించారు. వారిని చెల్లాచెదురు చేశారు. ప్రతిపక్ష నాయకుడు ఖబీష్విలీని పోలీసులు అరెస్టు చేశారు. వేలాదిమంది పార్లమెంటు భవనంలోకి జొరబడి పార్లమెంటును ధ్వంసంచేసి ఆక్రమించేందుకు ప్రయత్నం చేశారని, ప్రభుత్వాన్ని కూల్చివేసేందుకు ప్రతిపక్షాల సహాయంతో జరిగిన ఈ ప్రజా దుందుడుకు హింసాత్మక చర్యలను విజయవంతంగా నిరోధించామని జార్జియా డ్రీమ్‌పార్టీ (కోట్సెబీ)కి చెందిన ప్రధానమంత్రి ఇరాక్లీ కోబాకిట్జే చెప్పారు. ఐతే ప్రతిపక్షాలు ఈ స్థానిక ఎన్నికలను బహిష్కరించాయి. ఈ ఎన్నికల్లో తమ డ్రీమ్ పార్టీ జిడి కోట్సెబీకి 10.10 లక్షల ఓట్లు లభించాయని, గత ఏడాది ఎన్నికల్లో తమ పార్టీ విజయానికి ఎంతమాత్రం తగ్గకుండా ప్రజాదరణను నిలబెట్టుకున్నామని చెప్పారు. రాజధాని తిబ్లిసిలో జరిగిన ఎన్నికల్లో తమపార్టీ బ్రహ్మాండమైన రికార్డు సాధించిదని, ఇక దేశవ్యాప్తంగా అన్ని మున్సిపాలిటీలలో తమ పార్టీ 70 శాతం పైగా ఓట్లు సంపాదించుకుందని ప్రధానమంత్రి కోబాకిట్జే చెప్పారు.





### అవినీతి నిర్మూలన, విద్య, వైద్యం కోసం
## మొరాకోలో కొనసాగుతున్న జనరేషన్ జెడ్ నిరసన




**రబాత్ :** ఆఫ్రికా వాయువ్యప్రాంత దేశం మొరాకోలో ప్రజల నిరసన ప్రదర్శనలు ఆదివారంనాటికి ఎనిమిదో రోజుకు చేరాయి. దేశంలో విద్యా సదుపాయాలు, ప్రజారోగ్య సదుపాయాలు ఉత్తమస్థాయిలో అందించాలని కోరుతూ ఆన్‌లైన్‌లో యువకులు ఎనిమిది రోజులుగా నిరసన తెలియజేస్తున్నారు. ఇటీవలి సంవత్సరాలలో శ్రీలంక, బంగ్లాదేశ్, నేపాల్, ఇండోనేసియా, మడగాస్కర్ తదితర దేశాలలో ఒకేవిధమైన పద్ధతులలో జనరేషన్ జెడ్ ఉద్యమాలు జరుగుతున్నాయి. ఇప్పుడు మొరాకోలో కూడా ప్రారంభమైంది. జనరేషన్ జెడ్ పేరుతో అసమ్మతి వ్యక్తం చేస్తున్నవారి సభ్యత్వం 1.80 లక్షలుపైగా ఉంది. అగాదిర్ నగరంలోని ఒక ప్రభుత్వ ఆసుపత్రిలో సరైన వైద్యం లభించక ఎనిమిది మంది గర్భవతులు మరణించడంతో ఈ ఉద్యమం తొలుత సెప్టెంబరులో ప్రారంభమై అనేక చోట్ల నిరసన ప్రదర్శనలు జరిగాయి. తర్వాత ఉద్యమం మెల్లగా ఉద్ధృతం అవుతున్నది. ప్రభుత్వ సేవల్లో ఏ మాత్రం నాణ్యత లేదని, ఈ విషయాన్ని జనరేషన్ జెడ్ చూస్తూ కూర్చోదని, ప్రభుత్వాన్ని నిలదీస్తామని వారు హెచ్చరిస్తున్నారు. సాధారణంగా మొరాకో రాజరిక పాలనతో యువకుల జోక్యం ఉండదు. కానీ వారం రోజులుగా ఆన్‌లైన్‌లో యువకులు జెనరేషన్ జెడ్ 212 పేరుతో క్రియాశీలంగా వ్యవహరిస్తున్నారు. జనరేషన్ జెడ్ యువకులు భౌతికంగా కూడా పలుచోట్ల గుమిగూడి అవినీతి నిర్మూలించాలని, ప్రజా సదుపాయాలను మెరుగుపరచాలని, ప్రజలకు స్వేచ్ఛ, హక్కులు, గౌరవ మర్యాదలు, సామాజిక న్యాయం కావాలని డిమాండ్ చేస్తున్నారు. మొరాకో పశ్చిమప్రాంత నగరం కాసబాంకలో విద్య, వైద్య సదుపాయాలు మెరుగుపరచాలని ప్రజలు నినాదాలు చేస్తున్నట్లు స్థానిక మీడియా తెలియజేసింది. మరోవైపు రాజధాని రబాత్‌లో పెద్దసంఖ్యలో ప్రజలు పార్లమెంటు ఎదుట గుమిగూడి శాంతియుత పద్ధతులలో నిరసన ప్రదర్శనలు చేస్తున్నారు. ఐతే ఇంతవరకూ ఈ జెనరేషన్ జెడ్ 212 వ్యవస్థాపకుడు ఎవరో బాహాటంగా తెలియరాలేదు. 14 నగరాలలో తొలుత ఆన్‌లైన్ ద్వారా జెనరేషన్ జెడ్ 212 ప్రదర్శనలకు పిలుపు ఇచ్చింది. రబాత్, అగాదిర్ సహా అనేక నగరాలు, చిన్న చిన్న పట్టణాలలో వందలసంఖ్యలో ప్రజలు శుక్రవారం భారీ ప్రదర్శనలు జరిపారు. చిన్న చిన్న పట్టణాలలో స్వల్ప ఘర్షణలు కూడా జరిగాయి.

## ఉక్రేన్‌పై రష్యా దాడి : ఐదుగురు మృతి

**కీవ్ :** ఉక్రేన్‌పై రష్యా ఆదివారం మరోసారి భారీ దాడులకు దిగింది. ఈ దాడుల్లో ఐదుగురు మరణించారు. మరో ఆరుగురు గాయపడ్డారు. తూర్పు డోనెట్స్క్‌లోని సోవియన్స్క్ ప్రాంతంలో జరిగిన దాడుల్లో ఆరుగురు గాయపడ్డారు. పౌర ప్రాంతాలు, పౌర మౌలిక సదుపాయాలపై ప్రధానంగా రష్యా క్షిపణులు గురిపెట్టి దాడులు చేశాయని ఉక్రేన్ విమర్శించింది. విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో జెపోరిఝియాలో 73,000 మంది ప్రజలు అంధకారంలో ఉండిపోయారు. దాదాపు 50కి పైగా బాలిస్టిక్ క్షిపణులు, 500 డ్రోన్లతో రష్యా దాడులకు దిగిందన ఉక్రేన్ సైనిక వర్గాలు తెలిపాయి. మరణించినవారిలో 15 ఏళ్ళ టీనేజర్ కూడా ఉన్నారు. రాజధాని కీవ్, ఇతర ప్రాంతాలపై ఈ క్షిపణులు పడ్డాయి.

### జెకొస్లొవేకియా ప్రధానమంత్రిగా
## ఎఎన్‌ఓ పార్టీ నేత బాబిస్ గెలుపు

**ప్రాగ్ :** మధ్య యూరప్ దేశం జెక్ రిపబ్లిక్ పార్లమెంటుకు జరిగిన ఎన్నికల్లో ఎఎన్‌ఓ మితవాద పార్టీ నాయకుడు మాజీ ప్రధానమంత్రి ఆండ్రేజ్ బాబిస్ (75) తిరిగి ఎన్నికయ్యారు.

కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేసేందుకు ఆయన ఇతర భావసారూప్యత గల పార్టీలతో లాంఛనంగా ఆయన చర్చలు జరుపుతారు. గ్రీన్ డీల్ మోటారిస్ట్స్, ఫ్రీడం అండ్ డైరెక్ట్ డెమోక్రసీ పార్టీలు ఇప్పటికే ఆయనతో టచ్‌లో ఉన్నాయి. ఆయన ఆ దేశంలో కుబేరుడు, వ్యాపారవేత్త. 2017 నుండి 2021 వరకూ ఇంతకుముందు ఆయన ప్రధానమంత్రి బాధ్యతలు నిర్వహించారు. అంతకుముందు 2014 నుండి 2017 వరకు ఆయన ఆర్థికమంత్రిగా, ఉప ప్రధానమంత్రిగా పనిచేశారు. ప్రాథమిక ఫలితాల్లో ఎఎన్‌ఓ పార్టీకి 35 శాతం ఓట్లు లభించాయి.

200 స్థానాలు ఉన్న పార్లమెంటు దిగువసభలో ఎఎన్‌ఓకు 80 స్థానాలు లభించాయి. ఇంతకుముందు ఎన్నికల్లో బాబిస్ పార్టీ 72 సీట్లు మాత్రమే గెలుచుకుంది.

## మోదీ సర్కార్ ప్రోత్సాహం
(3వ పేజీ తరువాయి)

ఆర్థిక అసమానతను సృష్టిస్తోందని, ఈ అసమానత విస్తృతమైన సామాజిక అభద్రత, అసంతృప్తికి దారితీస్తోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇతర దేశాలలో ఇటీవలి జరిగిన ఘటనలను చూస్తే ఇదే తీవ్రమైన ఆర్థిక అసమానత, వికలాంగ ప్రజాస్వామ్య సంస్థలు రాజకీయ అరాచకానికి ఉత్ప్రేరకంగా మారినట్లు తెలుస్తోందన్నారు. ఈ ప్రభుత్వం భారతదేశాన్ని కూడా అదే దారిలోకి నెడుతోందని రమేష్ ఆరోపించారు. అధికార సంబంధాల కారణంగా కొంతమంది పారిశ్రామిక వేత్తలు మరింత ధనవంతులుగా మారుతున్నారని, ప్రధానమంత్రి విధానాలు ఆయన కొద్దిమంది పారిశ్రామిక స్నేహితుల ప్రయోజనాలపై మాత్రమే దృష్టి సారించాయని ఆరోపించారు. భారతదేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక అయిన ఎంఎస్‌ఎంఇ రంగం అపూర్వమైన ఒత్తిడిని ఎదుర్కొంటోందని, ఈ ఒత్తిడి దేశీయ విధానాల వల్లనే కాకుండా విదేశాంగ విధాన వైఫల్యాల వల్ల కూడా సంభవిస్తుందని ఆయన పేర్కొన్నారు. సాధారణ ప్రజలకు సంపాదన అవకాశాలు తగ్గిపోతుండగా, ద్రవ్యోల్బణం చాలా ఎక్కువగా పెరిగిపోయిందని, ఉపాధి పొందుతున్న వారు కూడా పొదుపుకు బదులుగా అప్పుల బారిన పడుతున్నారని మండిపడ్డారు. విద్య, ఆరోగ్యంలో పెట్టుబడులు క్రమంగా తగ్గుతున్నాయని, సామాజిక భద్రతా పథకాలు బలహీనపడుతున్నాయన్నారు. లక్షలాది మందికి సామాజిక, ఆర్థిక భద్రతా వలయాన్ని అందించిన ఉపాధిహామీ పథకం వంటి విజయవంతమైన పథకాలు ఇప్పుడు వేతన సంక్షోభాలతో సతమతమవుతున్నాయని, కార్మికులకు సకాలంలో జీతాలు కూడా అందడం లేదన్నారు. ఇంత తీవ్రమైన సంపద కేంద్రీకరణ ఆర్థిక వ్యవస్థకు సమస్య మాత్రమే కాదు, ప్రజాస్వామ్యం ఆత్మపైనే ప్రత్యక్ష దాడిగా ఆయన అభివర్ణించారు. ఆర్థిక శక్తి కొద్దిమంది చేతుల్లో కేంద్రీకృతమైనప్పుడు, రాజకీయ నిర్ణయాలు కూడా వారికి అనుకూలంగా మారడం మొదలవుతాయన్నారు. ఇది సామాజిక, ఆర్థిక అసమానతలకు దారితీస్తోందన్నారు. దీని ఫలితంగా మిలియన్ల మంది పౌరులు క్రమంగా ప్రజాస్వామ్యం, అభివృద్ధి ప్రక్రియ నుండి మినహాయించబడుతున్నారని రమేష్ అన్నారు. ఎం3ఎం హురున్ ఇండియా రిచ్ లిస్ట్ 2025లో ఉన్నవారి సంచిత సంపద రూ. 167 లక్షల కోట్లుగా అంచనా వేశారు. ఇది భారతదేశ జిడిపిలో దాదాపు సగానికి సమానం. ఈ జాబితాలో రూ. 1,000 కోట్ల సంపద కలిగిన 1,687 మంది వ్యక్తులు ఉన్నారు. వీరి సంఖ్య 284 మందికి పెరగగా, అందులో కొత్తగా 148 మంది ప్రవేశించారు. గత రెండు సంవత్సరాలుగా భారతదేశం ప్రతి వారం ఒక బిలియనీర్‌ను సృష్టించిందని, జాబితాలో ఉన్నవారు ప్రతిరోజూ రూ. 1,991 కోట్ల సంపదను పెంచుతున్నారని హురున్ అన్నారు.

## వరద విలయం
(3వ పేజీ తరువాయి)

అనుమతించారు. సప్తకోషి నది ప్రమాదస్థాయిని దాటి ప్రవహిస్తోంది. ఆదివారం ఉదయం కోషి నది బ్యారేజీకి ఉన్న 56 గేట్లు తెరిచి నీటికి దిగువకు విడుదల చేస్తున్నారు. ఈ గేట్ల నుండి సెకనుకు 3.30.060 క్యూబిక్ మీటర్ల నీరు దిగువకు ప్రవహిస్తోంది.భక్తపూర్‌కు చెందిన నలుగురు పర్వతారోహకులు బేరింగ్ ఖోలా వరద ప్రవాహంలో కొట్టుకుపోయారు. నేపాల్ సైన్యం, పోలీసులు సహాయచర్యల్లోపాల్గొంటున్నారు. ఆదివారంనాటి తాజా సమాచారం ప్రకారం, ఇలామ్ జిల్లాలోని తొమ్మిది మున్సిపాలిటీ ప్రాంతాల పరిధిలో శనివారంరాత్రి కొండ చరియలు విరిగిపడి 37 మంది మరణించారు. మరో నలుగురు గల్లంతయ్యారు. కొండచరియలువిరిగిపడటంతో జాతీ య రహదారులపై రాకపోకలు స్తంభించాయి. ద్యూమైలో ఎనిమిదిమంది, మైజోగ్మైలో మరో ఎనిమిది మంది కొండచరియలు పడి మరణించారు. ఇలాం మున్సిపాలిటీలో ఆరుగురు మరణించారు. కోషి నది ఉగ్రరూపం దాల్చింది. ఎనిమిది నదులు ప్రమాదస్థాయిని దాటి ప్రవహిస్తున్నాయని జనవనరుల మంత్రిత్వశాఖాధికారులు ప్రకటించారు. భాగ్మతి, సన్‌కోషి, అరుణ్, తమోర్, కోషి, బుధికోలా,సున్సారీ,బైరింగ్‌ఖోలానదుల్లో నీటి ప్రవాహం ప్రమాదస్థాయిని దాటినట్లు అధికారులు ఆదివారం ఉదయం ప్రకటించారు. ఖోషీ రాష్ట్రంలో నదీనీటి ప్రవాహం అంతకంతకూ పెరుగుతోంది. భాగ్మతి,మాధేష్‌రాష్ట్రాలలోనదీ ప్రవాహాలు స్థిరంగా ఉన్నాయి. ఇలామ్ జిల్లాలో భారీ వర్షాలు అదే పనిగా కురుస్తూ ఉండటంతో కొండచరియలు విరిగిపడ్డాయి. గల్లంతైనవారికోసం తీవ్ర గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి. విరిగిపడిన కొండచరియలను తొలగించే ప్రయత్నం చేస్తున్నారు. కొండచరియలు విరిగిపడటంవల్ల నువాకోట్, హిటౌడాలకు వెళ్ళే జాతీయ రహదారులు మూసుకుపోయాయి. పృథ్వి జాతీయ రహదారిపై ఒకవైపు వెళ్ళే దారి మాత్రమే పనిచేస్తోంది.రద్దీ నెలకున్నది. రెండు రోజుల తర్వాత వాతావరణంలో కొద్దిగా మార్పు రావడంతో ధాడింగ్,నువాకోట్, దక్షిణకాళిలలో జాతీయ రహదారుల పునరుద్ధరణ కార్యక్రమాలు సాగుతున్నాయని సీనియర్ పాలనాధికారిణి సుజన్ కుమారి బర్దేవా ఆదివారం చెప్పారు.

## భయోత్పాతం
(3వ పేజీ తరువాయి)

పేర్కొంది. అదే విధంగా డార్జిలింగ్‌లో ఏడుగురు మరణించారు. పోలీసులు, స్థానిక అధికారులు, విపత్తు ప్రతిస్పందన బృందాల సహాయంతో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. శనివారం రాత్రి నుండి కురిసిన భారీ వర్షాల కారణంగా డార్జిలింగ్ సబ్‌డివిజన్‌లో సంభవించిన భారీ కొండచరియల కారణంగా ఏడుగురు మరణించారు. సహాయ, ఉపశమన చర్యలు కొనసాగుతున్నాయని డార్జిలింగ్ సబ్‌డివిజనల్ ఆఫీసర్ (ఎస్‌డిఒ) రిచర్డ్ లెప్చా పిటిఐకి తెలిపారు. ముఖ్యమంత్రి మమతా బెనర్జీ బాధితులకు పరిహారం ప్రకటించారు. అయితే ఎంత మంది చనిపోయారు, పరిహారం ఎంత ఇస్తారు అనేది స్పష్టంగా పేర్కొనలేదు. సోమవారం ఆమె ఉత్తర బెంగాల్‌ను సందర్శించి, పెద్ద సంఖ్యలో పర్యాటకులు ప్రభావితమైన ప్రాంతంలో పరిస్థితిని అంచనా వేయనున్నారు. నగరకటలోని ధార్ గావ్‌లో భారీ బురద అనేక ఇళ్లను నేలమట్టం చేయగా, ఆ శిథిలాల నుండి 40 మందిని రక్షించారు. ప్రాణ నష్టం బాధాకరమని ఉత్తర బెంగాల్ అభివృద్ధి మంత్రి ఉదయన్ గుహా అన్నారు. మిరిక్–సుఖియాపోఖ్రి రహదారితో సహా కీలక మార్గాల్లో కొండచరియలు విరిగిపడటంతో ట్రాఫిక్ అంతరాయం కలిగింది. అదే సమయంలో అనేక కొండచరియల స్థావరాలకు కమ్యూనికేషన్ లైన్లు తెగిపోయాయి. భూటాన్‌లో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షం కారణంగా ఉత్తర బెంగాల్‌లోకి నీరు పొంగిపొర్లిందని, ఈ విపత్తు దురదృష్టకమని ముఖ్యమంత్రి మమతా బెనర్జీ పేర్కొన్నారు. ప్రకృతి వైపరీత్యాలు తమ నియంత్రణకు మించినవి, ప్రధాన కార్యదర్శితో పాటు ఐదు ప్రభావిత జిల్లాల అధికారులతో వర్చువల్ సమావేశాలు నిర్వహించానని, ఉదయం 6 గంటల నుండి పరిస్థితిని పర్యవేక్షిస్తున్నానన్నారు. ముఖ్యమంత్రి సోమవారం మధ్యాహ్నం ఉత్తర బెంగాల్‌కు బయలుదేరి, ప్రధాన కార్యదర్శి మనోజ్ పంత్‌తో కలిసి సిలిగురి నుండి పరిస్థితిని పర్యవేక్షిస్తానని చెప్పారు. బెనర్జీ పేర్కొన్న మేరకు కేవలం 12 గంటల్లోనే 300 మిల్లీమీటర్లకు పైగా వర్షపాతం నమోదైంది, దీని వలన కనీసం ఏడు ప్రదేశాలలో తీవ్ర వరదలు, కొండచరియలు విరిగిపడ్డాయి. గత నెలలో కోల్‌కతాలో పండుగల సీజన్‌లో వచ్చిన తీవ్రమైన వరదలతో ఆమె పరిస్థితినిపోల్చారు. కొండచరియలు విరిగి పడటం, రోడ్డు అడ్డంకులు కారణంగా ఈ ప్రాంతం అంతటా వేలాది మంది పర్యాటకులు చిక్కుకుపోయారని, వారిని సురక్షితంగా తిరిగి తీసుకురావడానికి రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తుందని ముఖ్యమంత్రి వారికి హామీ ఇచ్చారు. పర్యాటకులు భయపడడంగానీ, బయలుదేరడానికి తొందరపడవద్దని విజ్ఞప్తి చేశారు. విపత్తులో మరణించిన వారి కుటుంబాలకు ప్రభుత్వ పరిహారం, కుటుంబ సభ్యుల్లో ఒకరికి ఉపాధి లభిస్తుందని బెనర్జీ ప్రకటించారు. ఒక సీనియర్ పోలీసు అధికారి మాట్లాడుతూ భారీ, నిరంతర వర్షం సహాయక చర్యలకు తీవ్రంగా ఆటంకం కలిగించిందని అన్నారు. అనేక ఇళ్ళు దెబ్బతిన్నాయని, నష్టం ఎంత ఉందో ఇంకా అంచనా వేయలేదన్నారు.ముందు జాగ్రత్త చర్యగా మిరిక్‌లోని అనేక కుటుంబాలను సురక్షిత ప్రదేశాలకుతరలించారు. స్థానిక స్వచ్ఛంద సంస్థలు, జిల్లా పరిపాలన సమన్వయంతో తాత్కాలిక సహాయ శిబిరాలను ఏర్పాటు చేశారు. ఈనెల 6 వరకు హిమాలయ ప్రాంతంలోని డార్జిలింగ్, కాలింపాంగ్‌తో సహా పశ్చిమ బెంగాల్‌లో అతి భారీవర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ (ఐఎండి) రెడ్ అలర్ట్ జారీ చేసింది.

### మృతులకు రాష్ట్రపతి, ప్రధాని సంతాపం

భారీ వర్షాల కారణంగా కొండచరియలు విరిగిపడి 18 మంది ప్రాణాలు కోల్పోవడంతో వారి మృతికి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధాని నరేంద్ర మోదీ సంతాపం ప్రకటంచారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. క్షతగాత్రులు త్వరిగతిన కోలుకోవాలని ఆకాంక్షించారు. పరిస్థితిని నిశితంగా పర్యవేక్షిస్తున్నామని ప్రధాన మంత్రి నరేంద్రమోదీ ఎక్స్‌లో పేర్కొన్నారు. బాధితులకు సాధ్యమైనంత సహాయం అందించడానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని చెప్పారు.

## నరకప్రాయం
(3వ పేజీ తరువాయి)

ఇబ్బందులు ఎదుర్కొకుండా చర్యలు తీసుకోవాలని ఇప్పటికే రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అధికారులను ఆదేశించారు. అందుకు తగిన ఏర్పాట్లను సైతం అధికారులు ఇప్పటికే చేశారు. ప్రత్యేకంగా కరీంనగర్, ఆదిలాబాద్, హనుమకొండ, నల్గొండ, నిజామాబాద్, వరంగల్, ఖమ్మం, మహబూబ్‌నగర్ వంటి జిల్లాల నుంచి హైదరాబాద్‌కు పెద్ద ఎత్తున ప్రయాణికులు చేరుకుంటున్నారు. జూబ్లీ బస్టాండ్‌తో పాటు ఎంజిబిఎస్ వద్ధ ప్రయాణికుల రద్దీ కనిపించింది.

### హైవేపై బస్సుల మధ్య ఇరుక్కుని నుజ్జయిన కారు

నల్లగొండ జిల్లా చిట్యాల వద్ద విజయవాడ – హైదరాబాద్ జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. ఈ ఘటనలో ఇద్దరు సాఫ్ట్‌వేర్ ఉద్యోగులకు గాయాలయ్యాయి. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, ఆంధ్రప్రదేశ్‌లోని కృష్ణా జిల్లా నందిగామకు చెందిన గుర్రె జోష్ కుమార్, పైల మురళితో పాటు హైదరాబాద్ కొండాపూర్‌కు చెందిన చల్లా శ్రీహర్ష సాఫ్ట్‌వేర్ జాబ్‌లు చేస్తున్నారు.ఈ ముగ్గురూ ఆదివారం తెల్లవారుజామున కారులో నందిగామ నుంచి హైదరాబాద్ నగరానికి బయలుదేరారు. చిట్యాలకి చేరుకున్న టైంలో కల్వర్టు వద్ద ముందు వెళ్తున్న ప్రైవేట్ బస్సు అకస్మాత్తుగా ఆగింది. దాని వెనుకే వెళ్తున్న కారు కూడా ఆగింది. అదే టైంలో వెనుక నుంచి వచ్చిన మరో ప్రైవేట్ బస్సు కారును బలంగా ఢీ కొట్టింది. ఈ ఘటనలో 2 బస్సుల మధ్య కారు ఇరుక్కుని నుజ్జునుజ్జు అయింది. కారులో ఉన్న చల్లా శ్రీహర్ష తలకు బలమైన గాయం అయింది. జోష్ కుమార్‌కి స్వల్ప గాయాలు అయ్యాయి. క్షతగాత్రులను వైద్యం కోసం నార్కెట్‌పల్లిలోని కామినేని ఆసుపత్రికి తరలించారు. ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన చికిత్స కోసం శ్రీహర్షను హైదరాబాద్‌కు తీసుకెళ్లారు. మురళి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

## బలమైన వాదనలు వినిపిద్దాం
(3వ పేజీ తరువాయి)

తీసుకున్న బిసిలకు 42 శాతం రిజర్వేషన్లను అడ్డుకునే ప్రయత్నం జరుగుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. బిసి రిజర్వేషన్లు రాజ్యాంగబద్ధంగా ఉన్న ఎస్‌సి, ఎస్‌టి, ఈడబ్ల్యుస్ రిజర్వేషన్లకు నష్టం కలిగించేదికాదని పిటిషనర్లకు మరోసారి విజ్ఞప్తి చేశారు. బలహీనవర్గాలకు చేయూతగా ఉండే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం బిసి రిజర్వేషన్లను ముందుకు తీసుకుపోతున్నదని, రాజ్యాంగంలో ఎస్‌సి, ఎస్‌టిలకు ఉన్న హక్కు మాదిరిగానే బిసిలకు కూడా హక్కు ఉండాలని ప్రభుత్వం ప్రయత్నం చేస్తున్నదని మంత్రి స్పష్టం చేశారు. అన్ని రాజకీయ పార్టీలు మద్దతుతో ఏకాభిప్రాయంతో ఈ బిల్లు ముందుకు పోయిందని, అన్ని రాజకీయ పార్టీలు న్యాయస్థానాల్లో రాజకీయ పార్టీల మద్దతే ప్రజల మద్దతు అని చెప్పాలన్నారు. బలహీనవర్గాల సామాజిక న్యాయానికి పార్టీ కట్టుబడి ఉందన్నారు. కొంతమంది వ్యక్తిగతంగా రెడ్డి జాగృతి పేరుతో చేస్తున్నప్పటికీ అందరికీ సంబంధంలేదన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో కల్మషం ఏర్పడే పరిస్థితులలో బలహీనవర్గాలకు పెద్దలంతా మద్దతుగా ఉండాలన్నారు. ఇదిలా ఉండగా, బిసి రిజర్వేషన్లపై సుప్రీంకోర్టులో దాఖలైన అఫిడవిట్, తాజాగా పరిణామాలపై బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదివారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కతో పాటు టిపిసిసి అధ్యక్షులు మహేష్‌కుమార్ గౌడ్‌కు వివరించారు. ఈ అంశంపై ముఖ్యమంత్రి వారికి పలు సూచనలు చేశారు. అనంతరం టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఎంఎల్‌ఎ క్వార్టర్స్‌లో డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క, మంత్రులు పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి, ఎఐసిసి ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్‌తో సమావేశమై బిసిలకు 42 శాతం రిజర్వేషన్లపై సుప్రీంకోర్టుకు వెళ్లిన అంశాలు, తాజాగా జరుగుతున్న పరిణామాలపై చర్చించారు. స్థానిక సంస్థల ఎన్నికలపై సోమవారం సుప్రీంకోర్టులో కేసు విచారణతో పాటు 8వ తేదీన రాష్ట్ర హైకోర్టులో కూడా బిసి రిజర్వేషన్లపై విచారణ ఉన్న నేపథ్యంలో వారు ఈ అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు.

## జూబ్లీహిల్స్‌పై కాంగ్రెస్‌లో కాక
(3వ పేజీ తరువాయి)

ఆదివారం తుది కసరత్తు చేసినట్లు తెలిసింది. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక సన్నాహక సమావేశం టిపిసిసి అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ అధ్యక్షతన ఆదివారం ప్ర జాభవన్‌లో జరిగింది. సమావేశంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్ హాజరై నేతలకు మార్గనిర్ధేశం చేశారు. ఈ సమావేశానికి ఎఐసిసి కార్యదర్శి విశ్వనాథన్, రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు, కార్పొరేషన్ చైర్మన్‌లు, స్థానిక డివిజన్ నాయకులు, కార్పొరేటర్లు పాల్గొన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికను ప్రతిష్టాత్మకంగా తీసుకున్నామని, గెలుపే లక్ష్యంగా పార్టీ శ్రేణులు పనిచేయాలని మహేశ్ కుమార్ గౌడ్ దిశానిర్ధేశం చేశారు.

### తుది దశకు అభ్యర్థి ఎంపిక

అయితే జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియో జకవర్గ ఉపఎన్నికకు కాంగ్రెస్ అభ్యర్థి ఎంపిక ప్రక్రియ తుది దశకు చేరుకునట్లు తెలిసింది. అభ్యర్థి ఎంపికపై రాష్ట్ర నాయకత్వం తన కసరత్తును పూర్తి చేసి, నలుగురు ఆశావహుల పేర్లతో కూడిన జాబితాను సిద్ధం చేసినట్లు విశ్వస నీయంగా తెలిసింది. ఈ జాబితాను పార్టీ అధిష్ఠానానికి పంపనుం డటంతో, ఇప్పుడు అందరి దృష్టి ఢిల్లీ పెద్దల నిర్ణయ ం పైనే నిలిచింది. పార్టీ విశ్వసనీయ వర్గాల సమాచారం మేరకు కాంగ్రెస్ రాష్ట్ర నాయకత్వం ఖరారు చేసిన తుది జాబితాలో మాజీ ఎంపి అంజన్ కుమార్ యాదవ్, నవీన్ యాదవ్, కార్పొరేటర్ సిఎన్ రెడ్డి, మాజీ మేయర్ బొంతు రామ్మోహన్ పేర్లు ఉన్నాయి. ఈ నలు గురిలో ఒకరిని ఎఐసిసి ఎంపిక చేసి అధికారికంగా ప్రకటిస్తుందని పార్టీ వర్గా లు చెప్తున్నాయి. స్థానికంగా బల మైన, గెలుపు గుర్రం అని భావించిన వారికే టికెట్ దక్కే అవకాశం ఉందని పార్టీలో చర్చ జరుగుతోంది. నాలుగురి పేర్లు ఖరారు చేసిన విషయం పార్టీ వర్గాల్లో గుప్పుమనంగా టికెట్ కోసం ప్రయత్నాలు చేసిన ఇతర ఆశవాహులు సైతం తమ ప్రయత్నాలు కొనసాగిస్తునే ఉన్నారు. మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు, యూసుఫ్ గూడ మాజీ కార్పొరేటర్ మురిళి గౌడ్ సైతం ప్రయత్నాలు కొనసాగిస్తున్నట్లు తెలుస్తోంది. కాంగ్రెస్ పార్టీలో ఎప్పుడు ఎలా పరిణామాలు మలుపు తిరుగు తాయో, ఎవరిని అభ్యర్థిగా ప్రకటిస్తారనే విషయం ప్రస్తుతం పార్టీ వర్గాల్లో ఉత్కంఠతంగా మారింది.

## మూడు రోజులు భారీ వర్షాలు
(3వ పేజీ తరువాయి)

పలుచోట్ల ఉరుములు, మెరుపులు, ఈదురుగాలతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపారు. మంగళవారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్లగొండ, సూర్యాపేట, మహబూబాబాద్, భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. బుధవారం ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్లగొండ, రంగారెడ్డి, హైదరాబాద్, వికారాబాద్, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్ జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశాలున్నాయని చెప్పారు. ఈ మేరకు ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీ చేశామన్నారు.

### హైదరాబాద్‌లో భారీ వర్షం

హైదరాబాద్ నగరంలో పలు చోట్ల వర్షం కురిసింది. నగరంలోని పంజాగుట్ట, అమీర్‌పేట్, ఫిలింనగర్, ఖైరతాబాద్, జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, యూసుఫ్ గూడ, కోఠి, సుల్తాన్ బజార్, అబిడ్స్, నాంపల్లి, బషీర్‌బాగ్, లక్డీకపూల్, లిబర్టీ, హిమాయత్‌నగర్, నారాయణగూడ, లోయర్ ట్యాంక్‌బండ్, నెక్లెస్‌రోడ్, కుత్బుల్లాపూర్, చింతల్ సాయినగర్, మల్కాజిగిరి, ముషీరాబాద్, సికింద్రాబాద్ వెస్ట్ మారేడ్‌పల్లి పరిసర ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది. వర్షాలకు రోడ్లు జలమయం కావడంతో వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. లోయర్ ట్యాంక్‌బండ్, నెక్లెస్ రోడ్ పరిసర ప్రాంతాల్లోనూ వర్షం కురిసింది. జిహెచ్ఎంసి, డిఆర్‌ఎఫ్ సిబ్బంది సహాయక చర్యలు చేపట్టారు.

## వైరా మున్సిపాలిటీలో నాసిరకం విద్యుత్ లైట్లు ఏర్పాటు

ప్రజాపక్షం/వైరా: వైరా మున్సిపాలిటీలో వీధిలైట్ల విద్యుత్ కాంట్రాక్టర్ తనకు నచ్చిన విధంగా వ్యవహరిస్తున్నాడని ఆరోపణలు గుప్పుమంటున్నాయి. నాసిరకం విద్యుత్ లైట్లు ఏర్పాటు చేస్తూ ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి కొడుతున్నాడు. గత రెండు నెలలు క్రితం వైరా మున్సిపాలిటీలో మున్సిపాల్ సిబ్బందితో అధికారులతో స్థానిక ఎమ్మెల్యే మాలోతు రాందాస్‌నాయక్ సమీక్ష సమావేశం నిర్వహించినప్పుడు మున్సిపలిటీ పరిధిలోని 20 వార్డుల్లో నాసిరకం విద్యుత్ లైట్లు కాకుండా హెచ్‌డి క్వాలిటీ కలిగిన నాణ్యమైన లైట్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. కాని ఆ విషయం ఆ కాంట్రాక్టర్‌కు వర్తించదు అనుకుంటూ తన ఇష్టానుసారంగా వీధిలైట్లు ఏర్పాటు నాసిరకంగా చాలిచాలని విద్యుత్ కాంతులతో వెలిగే లైట్లు ఏర్పాటు చేస్తున్నారు. కాని ఎలాంటి నిబంధనలను ఆ కాంట్రాక్టర్ పాటించుకోవడం లేదు. ఇప్పటికైనా మున్సిపాల్ అధికారులు జోక్యం చేసుకొని నాసిరకం లైట్లు కాకుండా నాణ్యతతో కూడి హెచ్‌డి క్వాలిటీతో ఉండే వీధి లైట్లను ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

## ఘనంగా అమ్మవారి శోభాయాత్ర

ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ : ఖమ్మం నగర పరిధిలోని 14వ డివిజన్ కొత్తగూడెంలో దుర్గామాత శోభాయాత్ర భక్త జన సందోహం నడుమ ఘనంగా నిర్వహించారు. 14వ డివిజన్ కొత్తగూడెం సిపిఐ కార్యాలయం వద్ద సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పగడాల మల్లేష్ ఆధ్వర్యంలో దేవీ నవరాత్రుల సందర్భంగా అమ్మవారి విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. 11 రోజుల పాటు అమ్మవారికి పూజలు నిర్వహించారు. బతుకమ్మ వేడుకలను కూడా ఘనంగా నిర్వహించారు. నవరాత్రోత్సవాల అనంతరం అమ్మవారి నిమజ్జనం, శోభాయాత్రను ఘనంగా నిర్వహించారు. భక్త జన సందోహం మధ్య డప్పు, కోలాట, నృత్యాల మధ్య గ్రామంలో ఊరేగింపు నిర్వహించి అమ్మవారిని నిమజ్జనం చేశారు. ముదిరాజ్ మహాసభ ఖమ్మం జిల్లా అధ్యక్షులు రావుల హన్మంతరావు, బుడిగె వెంకన్న, చాగంటి వెంకటనర్సయ్య, మాకనబోయిన నాగేశ్వరరావు, పోతురాజు వెంకటేశ్వర్లు, చింతకాయల లక్ష్మి నారాయణ, జొన్నలగడ్డ వెంకటేశ్వర్లు, గొడుగు రాము, పర్వత సైదులు, చింతకాయల హన్మంతరావు, పగడాల శ్రీను, పగడాల వెంకటేశ్వర్లు, భూ మా రామ్మూర్తి, రేణుక, వెంకటమ్మ, వెంకటనర్సమ్మ, సుశీల, ఉపేంద్ర, పా ర్వతి, ఆది లక్ష్మి , పద్మ, పావని, నాగమణి, లక్ష్మి , ఖాసీంబీ తదితరులు పాల్గొన్నారు.

## ముగ్గురు ఉపాధ్యాయులకు అంతర్జాతీయ పురస్కారం



ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ : ఖమ్మం జిల్లాకు చెందిన ముగ్గురు ఉపాధ్యాయులకు అంతర్జాతీయ పురస్కారం లభించింది. ముదిగొండ ఉన్నత పాఠశాలలో మ్యాథ్స్ ఉపాధ్యాయునిగా పనిచేస్తున్న అవధానుల మురళి కృష్ణ, పేరువంచ ఉన్నత పాఠశాలలో మ్యాథ్స్ ఉపాధ్యాయునిగా పనిచేస్తున్న ఎండి మౌలానా, కామంచికల్ ఉన్నత పాఠశాలలో క్రాఫ్ట్ ఉపాధ్యాయునిగా పనిచేస్తున్న జి.రఘుకుమార్ లను అంతర్జాతీయ బెస్ట్ గురు పురస్కారం పొందారు. అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఆదివారం కరీంనగర్‌లో జరిగిన కార్యక్రమంలో గురుస్ స్టూడెంట్స్ పేరెంట్స్ ఎడ్యుకేషనల్ సొసైటీ ఇండియా (జిఎస్‌పి), పీపుల్ హెల్పింగ్ హ్యాండ్స్ ట్రస్టు, కవులు, కళాకారులు, రచయితల సంఘాల వేదిక ఆధ్వర్యంలో అవధానుల మురళికృష్ణ, ఎండి మౌలానా, జి. రఘుకుమార్ లకు రచయితల సంఘం వేదిక అధ్యక్షులు గంగారపు మల్లేశం, ఎస్ఆర్ఆర్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా॥ కె. రామకృష్ణ, డా॥ టి. అంజయ్య, జాతీయ జిఎస్‌పి కోశాధికారి సుమలత చేతుల మీదుగా అవార్డులను ప్రదానం చేశారు. జిల్లాలోని ముగ్గురు ఉపాధ్యాయులు అవార్డులు అందుకున్న పలు ఉపాధ్యాయ సంఘాలు, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు.

## స్థానిక సంస్థలు ఎన్నికల్లో సిపిఐ గెలుపునకు కృషి చేయాలి



ప్రజాపక్షం/జూలూరుపాడు: స్థానిక సంస్థలు సిపిఐ అభ్యర్థుల గెలుపుకు కృషి చేయాలని సిపిఐ జిల్లా సమితి సభ్యులు గుండె పిన్ని వెంకటేశ్వర్లు అన్నారు. ఆదివారం జూలూరుపాడులో మండల కౌన్సిల్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ త్వరలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో సిపిఐ అభ్యర్థుల గెలుపుకు కృషి చేయాలన్నారు.మండలంలో అన్ని ఎంపీటీసీ స్థానాల్లో ఒంటరిగా పోటీ చేస్తామని, జెడ్‌పిటిసి స్థానానికి కూడా పోటీ చేస్తామని తెలిపారు. కలిసొచ్చే పార్టీల పొత్తుల అవగాహనతో ముందుకు వెళ్తామన్నారు. సిపిఐ నాయకులు ఎల్లంకి మధు, సిరిపురపు వెంకటేశ్వర్లు, గుండె పిన్ని, మధు, యాస రోశయ్య, వలమల్ల సామేలు, కిలారి ముత్యాలు, సీతయ్య, తూము కోటయ్య, చిమట ముత్తయ్య, కంపసాటి నాగేశ్వరారావు, వీరయ్య, బరగడ రమేష్, పాలెపు ప్రభాకర్, చీమకుర్తి సంతోష్, కొండల్, ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్‌కే చాంద్ పాషా పాల్గొన్నారు.

## పగుళ్లతో దర్శనమిస్తున్న సిసి రోడ్డు

మున్సిపాల్ డిఇ, ఎఇపై ప్రజల ఆగ్రహం



ప్రజాపక్షం/వైరా: వైరా మున్సిపాలిటీ పరిధిలోని స్థానిక రింగు రోడ్డు నుండి రిజర్వాయర్ వెళ్లే రోడ్డు కెనాల్ వద్దకు ఇటీవల సిసి రోడ్డు సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేశారు. రోడ్డు వేసి నెలలు గడవక ముందే రోడ్లు పగుళ్లు ఇస్తున్నాయి. రోడ్డు నిర్మాణంలో ఎంత నాణ్యత ఉందో అర్థమవుతుంది. ఇప్పటికే పలువురు రోడ్లు పగుళ్లు చూసి అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పూర్తిగా వైరా మున్సిపాలిటీలో జరిగే పనుల్లో నాణ్యత లోపంతో జరుగుతున్నాయని మున్సిపాల్ డిఈ, ఏఈకి పర్యవేక్షణ లేదని పలువురు ఆరోపిస్తున్నారు. కోట్ల రూపాయల నిధులు రోడ్ల నిర్మాణాన్ని కేటాయిస్తే రోడ్లు నిర్మాణంలో నాణ్యత ఉందా లేదా అక్కడ ఉండి పర్యవేక్షించాల్సిన బాధ్యత అధికారులది కాదా ఒక్కసారి ఆలోచించాలి. అధికారులు ఇప్పటికైనా మున్సిపాలిటీలో జరిగే పనుల విషయంలో సంబంధిత కాంట్రాక్టర్లు నాణ్యతతో చేసే విధంగా చూడాలని, పనులు జరిగేటప్పుడు అధికారులు పర్యవేక్షణ తప్పకుండా ఉండాలని ప్రజలు కోరుతున్నారు.

## ప్రజావాణి రద్దు

ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం : జిల్లాలో జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల నిర్వహణ ప్రక్రియలో అధికారులు నిమగ్నమై ఉండటం వల్ల నేడు జరిగే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. కలెక్టర్ కార్యాలయానికి వచ్చే దరఖాస్తులు దారులు వారివారి దరఖాస్తు దారులు ఇన్‌వార్డులో సమర్పించాలని, వాటిని సంబంధిత విభాగాలకు పంపుతారని చెప్పారు. దీనిని జిల్లా ప్రజలు గమనించాలని సూచించారు.

## 'స్థానిక'ఎన్నికల్లో టిడిపి సత్తా చాటుదాం

ప్రజాపక్షం/భద్రాచలం : స్థానిక సంస్థల ఎన్నికల్లో టీడీపీ సత్తా చాటుదామని నాయకులు కొడాలి శ్రీనివాస్, కుంచాల రాజారామ్, కంభంపాటి సురేష్ అన్నారు. ఆ పార్టీ మండలాధ్యక్షులు తాళ్లూరి చిట్టిబాబు అధ్యక్షతన ఆదివారీ ఎన్‌టీఆర్ విగ్రహం సెంటర్లో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భద్రాచలం పట్టణాభివృద్ధి తెలుగుదేశం హయాంలోనే జరిగిందని, కరకట్ట నిర్మాణం, సెంట్రల్ లైటింగ్, నూతన ప్రభుత్వాస్పత్రి, రామాలయం అభివృద్ధి టీడీపీ హయాంలోనే జరిగిందని గుర్తు చేశారు.దీనిని దృష్టిలో పట్టుకుని స్థానిక ఎన్నికల్లో పెద్దఎత్తున టీడీపీని ప్రజలు ఆదరించాలని కోరారు. రాము, చుక్కమ్మ, ఆదినారాయణ, చిట్టిబాబు, జ్యోతిర్మయి, భాగ్యలక్ష్మి , అచ్చుత రావు పాల్గొన్నారు.



# ఎంపిటిసి స్థానాల్లో గందరగోళం

తలలు పట్టుకుంటున్న ఆశావహులు

నాయకులకు తలనొప్పిగా మారిన వైనం

ప్రజాపక్షం/భద్రాచలం : భద్రాచలం ఎంపీటీసీ స్థానాల్లో తీవ్ర గందరగోళ పరిస్థితి తలెత్తింది. 2013 లో భద్రాచలంలో స్థానిక ఎన్నికలు నిర్వహించారు. ఆ తర్వాత మళ్లీ ఇప్పుడే 2025లో ఎన్నికలు జరుగుతున్నాయి. కాగా అప్పట్లో 13 ఎంపీటీసీ స్థానాలు మాత్రమే ఉండగా, ఇప్పుడు తాజాగా మరొకటి వచ్చి చేరడంతో ఆ సంఖ్య 14కి చేరింది. ఇది బాగానే ఉన్నప్పటికీ ఈ 14 ఎంపీటీసీ స్థానాలకు గానూ 20 వార్డుల ఓటర్ల విభజన జరిగే క్రమంలో తీవ్ర గందరగోళ వాతావరణం నెలకొంది. దీంతో ఎంపీటీసీలుగా పోటీ చేసేందుకు ఆసక్తి ఉన్న అభ్యర్థులు తలలు పట్టుకుంటుండగా రాజకీయ పార్టీలకు తీవ్ర తలనొప్పిగా మారింది. ఎంపీటీసీ 1 నుండి 6 వరకు రెండేసి వార్డులను చేర్చగా, ఎంపీటీసీ 7 నుండి 14 వరకు గల ఎంపీటీసీ స్థానాల్లో కేవలం ఒక్కొక్క వార్డును మాత్రమే చేర్చారు. మరో ప్రక్క ఒకే కాలనీ మూడేసి, రెండేసి ఎంపీటీసీ స్థానాల్లో ఉండటం గమనార్హం. ఆన్‌లైన్‌లో లభ్యమయ్యే ఈ పోల్ ఆధారంగా 2011 జనాభా లెక్కల ప్రకారం వార్డుల వారీగా 50087 మంది ఓటర్లను 44 పోలింగ్ బూతుల ఆధారంగా విభజన చేసినట్లు అధికారులు చెబుతున్నారు. జిగ్‌జాగ్ 14 ఎంపీటీసీ స్థానాలకు వార్డులు విభజించే క్రమంలో తీవ్ర గందరగోళం చోటు చేసుకుంది. అదేమని అడిగితే 2020 సం.లో ఎంపీడీఓ కార్యాలయం ఆళ్లపల్లికి వెళ్లినప్పుడు ఫర్నీచర్ అంతా తీసుకెళ్లిన అధికారులు రికార్డులు మాత్రం ఒక గదిలో తాళం వేసి ప్రత్యేకాధికారి పర్యవేక్షణ లో ఉంచారు. అయితే అవి 2023లో కాలిపోవడంతో పాత ఎంపీటీసీ స్థానాలకు చెందిన వా ర్డులు, జనాభా, ఓటర్ల వివరాలు, ఇతర స్థానిక ఎన్నికల వివరాలు పూర్తిగా కాలిబూడిదయ్యాయని చెబుతున్నారు. ఎంపీటీసీ 1,2 స్థానాల్లో ముదిరాబజార్, ఎల్‌ఎఫ్ రోడ్ ఉంది. 2,3లో మెడికల్ కాలనీ, 3,4లో కొత్తపేట, 4,5లో ఆదర్శనగర్, 6,7, 20లో భూపతిరావుకాలనీ, అశోక్‌నగర్ కాలనీ, 8,9లో వెంకటేశ్వర కాలనీ, 9,12 లో సీతారామ నగర్ కాలనీ, 9,10,11 ఎంపీటీసీ స్థానాల్లో భగవాన్‌దాస్ కాలనీ, 12,13లలో లంబాడీ కాలనీ, 10,12లో యాముజాల నగర్, 13,14లో జగదీష్ కాలనీ, రాజుపేట 12,14లో రాజుపేట, ఎంపి కాలనీలను పొందుపరిచారు. మొదటి ఆరు ఎంపీటీసీ స్థానాలకు గానూ ఒక్కొక్క ఎంపిటీసీ స్థానానికి సుమారు 4070 మంది ఓటర్లను,7నుండి14 వరకు సుమారు 2100లోపు ఓటర్లను చేర్చారు. ఈ క్రమంలోనే వార్డులు అటు ఇంటు మారాయని అధికారులు చెబుతున్నారు.





**తలలు పట్టుకున్న ఆశావాహులు:** ఎంపీటీసీలుగా పోటీ చేసేందుకు ఆసక్తి ఉన్న అభ్యర్థులు ఈ తతంగంతో తలలు పట్టుకున్నారు. ఎంపీటీసీ స్థానాలు పూర్తిగా స్థాన చలనం చెం దటం వల్ల ఓట్లు చీలిపోయే ప్రమాదం ఉందని, గెలిచిన అభ్యర్థులు కూడా అభివృద్ధి నిధులు వెచ్చించే క్రమంలో తీవ్ర గందరగోళ పరిస్థితి ఏర్పడటంతో పాటు ఇబ్బందులు, వాదోపవాదాలు చోటు చేసుకునే అవకాశం ఉన్నట్లు చెబుతున్నారు. మరో ప్రక్క రాజకీయ నాయకులు సైతం దీనిపై తీవ్ర అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నారు.

## సవరించిన ఆధార్ రసుముల వివరాలు ప్రదర్శించాలి

జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్





ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం : సవరించిన ఆధార్ సేవల రుసుములను ఆయా ఆధార్ సెంటర్ల నిర్వాహకులు సవరించాలని కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. ఈ సవరణ అక్టోబర్ 1వ తేది నుండి అమల్లోనికి వస్తుందని తెలిపారు. బయోమెట్రిక్ అప్‌డేట్ 57సం.లు ఉన్న వారికి ఒక సారి ఫ్రీగా చేయనుండగా, 1517 మధ్య వయస్కులకు ఒక సారీ ఫ్రీగా మిగతా సందర్భాల్లో రూ.125 చెల్లించాల్సి ఉంటుందన్నారు. వివరాలు అప్‌డేట్ చేసే వివరాలు బయోమెట్రిక్‌తోపాటు చేస్తే ఫ్రీగా చేయనుండగా, వేరుగా చేస్తే రూ.75 చెల్లించాల్సి ఉంటుంది. ఐడి చిరుమానాకు డాక్యుమెంట్ చేర్చి అప్‌డేట్ మై ఆధార్ పోర్టల్ ద్వారాచేస్తే ఫ్రీగా, ఎన్‌రోల్‌మెంట్ సర్వీస్ కోసం రూ.700, మిగతా వ్యక్తులకి రూ.350 తీసుకుంటారు. ఆధార్ డౌన్‌లోడ్ చేసి ముద్రించుకోవడానికి రూ.40 చెల్లించాల్సి ఉంటుందని కలెక్టర్ తెలిపారు. జిల్లా ప్రజలు ఆధార్ సంబంధిత సేవల కోసం అధికారిక ఆధార్ సేవా కేంద్రాలు, గుర్తింపుపొందిన సెంటర్లను మాత్రమే వినియోగించు కోవాలని, ప్రజల్లో ఏ విధమైన అపోహలు లేకుండా సవరించిన రుసుములపై విస్తృత ప్రచారం చేయాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

## తోట మాణిక్యమ్మకు మంత్రి తుమ్మల నివాళులు



ప్రజాపక్షం/ఏన్కూరు: మండల పరిధిలోని నాచారం గ్రామానికి చెందిన కమ్మ సంఘం అధ్యక్షుడు తోడ రాధాకృష్ణ తల్లి తోట మాణిక్యమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఆదివారం దశదిన కార్యక్రమానికి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్ ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. మార్కెట్ కమిటీ డైరెక్టర్ శోభన్ నాయక్ , సిపిఐ మండల కార్యదర్శి జాగాలముడి రంజిత్ కుమార్.టిడిపి మండల అధ్యక్షుడు జాస్తి జనార్ధన్, మాజీ మండల అధ్యక్షుడు కొనకంచి రామకృష్ణ, మండల నాయకులు బానోతు రామారావు, తాళ్లూరి అప్పారావు, ఎంగ్రాతి శ్రీను, ఆరెం రామయ్య, కొప్పుల ప్రభావతి రెడ్డి, వాసిరెడ్డి వెంకటేశ్వర్లు, మాదినేని అశోక్, వేముల రమేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## బత్తినేని వైద్యసేవలు సద్వినియోగంచేసుకోండి

సిపిఐ మండల కార్యదర్శి యంగల

ప్రజాపక్షం/బోనకల్: సిపిఐ సీనియర్ నాయకులు, అమరజీవి తూము ప్రకాశరావు ఆశయాలను కొనసాగిస్తామని సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు అన్నారు. మండల కేంద్రంలో ప్రతి నెల మొదటి ఆదివారం బత్తినేని చారిటబుల్ ట్రస్ట్ సౌజన్యంతో అమరజీవి తూము ప్రకాశరావు జ్ఞాపకార్థం నిర్వహించే బిపి, షుగర్, కంటి ప్రత్యేక క్యాంపు ఆదివారం విజయవంతంగా ముగిసింది. ఈ సందర్భంగా ఆనందరావు మాట్లాడుతూ పేదలకు, దళితులకు ఆస్తి దక్కాలన్న ఉద్దేశ్యంతో రాయన్నపేట, కలకోట గ్రామాలలో భూమి, ఇళ్లు, ఇళ్ల స్థలాలు పంచిపెట్టిన ఘనత ప్రకాశరావుకే దక్కిందన్నారు. ప్రజల కోసం పాటు పడేవారికి ప్రజలకు ఎన్నటికీ మరిచిపోరు అనడానికి ప్రకాశరావు జీవితమే అందుకు నిదర్శమన్నారు. ప్రకాశరావు ఈ ప్రాంత ప్రజల అభ్యున్నతికి కోసం పోరాడి తన సర్వస్వాన్ని సైతం త్యాగం చేశారని అన్నారు. తూము ప్రకాశరావు జ్ఞాపకార్థం బత్తినేని చారిటబుల్ ట్రస్ట్ సద్భుద్దేశ్యంతో బిపి, షుగర్, కంటి ప్రత్యేక క్యాంపును రూపొందించి ఐదేళ్లుగా మండల ప్రజలకు వైద్య సేవలు అందిస్తుందని అన్నారు. ప్రకాశరావు తనయుడు, తనయురాలు, మనవళ్లు, అలుళ్లు నేటికి ఆయన ఆశయాలను సాధనకోసం కృషి చేయడం గొప్ప విషయమని అన్నారు. క్యాంపులో ఆయా గ్రామాల నుంచి బిపి, షుగర్, కంటి సంబంధిత వ్యాధులతో బాధపడే వారు కేవలం రూ. 100లకే నెలకు సరిపడ నాణ్యమైన మందులు పొందుతున్నారన్నారు. బిపి, షుగర్ పేషంట్లకు ఈ ప్రత్యేక క్యాంపు వరంగా మారిందని, బత్తినేని చారిటబుల్ ట్రస్ట్ సేవలు అభినందనీయమని కొనియాడారు. ఈ క్యాంపులో వైద్యులు ప్రశంస 100 మంది పేషంట్లకు వైద్యసేవలందించగా, క్యాంపు సహాయకులు మందులను పంపణీ చేశారు.



## ఆయిల్ ఫెడ్ అవకతవకలపై దర్యాప్తు జరపాలి

రైతుల రాష్ట్ర సదస్సులో రంగారెడ్డి

ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ : ఆయిల్ ఫెడ్ సంస్థలో జరుగుతున్న అవకతవకలపై సమగ్ర దర్యాప్తు జరిపి నష్టపోయిన రైతులకు పరిహారం అందించాలని రైతు నేత, మాజీ శాసన సభ్యులు జులకంటి రంగారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం స్వర్ణ భారతి కళ్యాణ మండపంలో ఆయిల్ పామ్ రైతుల రాష్ట్ర సదస్సు సంఘం రాష్ట్ర అధ్యక్షులు తుంబూరు మహేశ్వరరెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈసదస్సులో రంగారెడ్డి మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పామాయిల్ సాగు విస్తీర్ణం పెంచేందుకు ప్రణాళికలు సిద్ధం చేసినా సరైన పద్ధతిలో రైతులకు సలహాలు, సూచనలు ఇవ్వకపోవడంతో సాగుకు ముందుకు రావడం లేదన్నారు. భారతదేశంలో 50 లక్షల ఎకరాల విస్తీర్ణంలో ఆయిల్ పామ్ సాగు లక్ష్యం నెరవేరాలంటే కేంద్ర ప్రభుత్వం పామాయిల్ ధర పడిపోకుండా టన్నుకు రూ. 25వేలు నిర్ణయించాలన్నారు. బహుళ జాతి సంస్థల ఒత్తిడికి తలొగ్గిన ప్రభుత్వాలు పామాయిల్, పత్తి దిగుమతి సుంకం తగ్గింపు లేదా పూర్తిగా ఎత్తివేయడం వల్ల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఆయిల్ ఫెడ్ రైతులకు సరఫరా చేసిన మొక్కలు జన్యుపరమైన లోపంతో గేలలు రాక ఏడేళ్లు పెంచిన తోటలు తొలగించాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. అలాంటి రైతులకు ప్రభుత్వం నష్ట పరిహారం అందించాలన్నారు. ఆయిల్ పామ్ రైతుల సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తామని పార్లమెంట్ సమావేశాల్లో ఆయిల్ పామ్ రైతుల సమస్యలను ప్రస్తావించేలా పార్లమెంటు సభ్యులు దృష్టి సారించాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నేత బొంతు రాంబాబు, కొక్కెరపాటి పుల్లయ్య, కారం శ్రీరాములు, జోగిబాబు, వెంకట్రావు, దొడ్డా చక్రధర్ రెడ్డి, పలువురు రైతులు తదితరులు పాల్గొన్నారు.



## తొమ్మిదవ షెడ్యూల్‌లో చేరిస్తేనే రిజర్వేషన్ పెంపు

ఎంపి వద్దిరాజు



ప్రజాపక్షం/ ఖమ్మం : బిసి రిజర్వేషన్‌కు సంబంధించి రాజ్యాంగంలోని తొమ్మిదవ షెడ్యూల్‌లో చేర్చిన తర్వాతే రిజర్వేషన్ల పెంపు సాధ్యమవుతుందని రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తెలిపారు. ఆదివారం బిసి సంఘాల కాంగ్రెస్‌కు బిసి రిజర్వేషన్ అమలు కాదని తెలిసినా ప్రజలను వంచించే ప్రయత్నం చేస్తుందన్నారు. బిసి రిజర్వేషన్ల విషయంలో మరిన్ని సంఘటిత పోరాటాలు అవసరమన్నారు. కేంద్రంలో రాహుల్ గాంధీ బిజెపిపై ఒత్తిడి తెచ్చి రిజర్వేషన్ సాధించేంత వరకు తొమ్మిదవ షెడ్యుల్‌లో చేర్చేందుకు కృషి చేయాలని ఆయన కోరారు. దేశంలో బిసిలలో రాజకీయ చైతన్యం పెరిగిందని, స్థానిక సంస్థలతో పాటు చట్ట సభల్లోనూ బిసి రిజర్వేషన్ సాధించేంత వరకు పోరాటం జరగాలని రవిచంద్ర సూచించారు.

## అక్రమ ఇసుక రవాణా



ప్రజాపక్షం/కల్లూరు: కల్లూరులో అక్రమ ఇసుక రవాణా చేస్తున్న ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై హరిత తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాలు ప్రకారం సమాచారం మేరకు ఆదివారం ఉదయం ఆంధ్రప్రదేశ్ నుండి ఎటువంటి అనుమతి లేకుండా ఇసుకలోడుతో వచ్చిన లారీని సీజ్ చేసి డ్రైవర్ కొప్పుల దేవరాజు పెనుబల్లిమండలం కుప్పనగుంట్ల గ్రామం, లారీ ఓనర్ జయేందర్ రెడ్డి మిర్యాలగూడెం మండలం సూర్యపేట జిల్లా తను అదుపులోని తీసుకొని విచారించగా ఆంధ్రాకి సరిహద్దులో ఉన్న తెలంగాణలోని కల్లూరులో అమ్మితే అధిక ధర వస్తుందని చెప్పడంతో ఇక్కడకు ఇసుకను తీసుకువచ్చినట్లు డ్రైవర్ చెప్పడంతో అతనిపై, ఓనర్ పై కేసు నమోదు చేసి ఇసుకను సీజ్ చేసినట్లు, సమాచారం మేరకు ఆదివారం ఉదయం ఆంధ్రా నుంచి ఎటువంటి అనుమతులు లేకుండా కల్లూరు కు అక్రమ ఇసుకలోడుతో వచ్చిన లారీని సీజ్ చేసి డ్రైవర్ మహమ్మద్ మున్నా పై ముజ ఫర్పూర్ బీహార్ రాష్ట్రం క్లీనర్ పై ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి చెందిన జయేందర్ రెడ్డి లపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. అక్రమ రవాణాకు పాల్పడితే ఎలాంటి వారినైనా వదిలేది లేదని పేర్కొన్నారు.

## అధికారుల నిర్లక్ష్యం... రైతుకు నష్టం



ప్రజాపక్షం/సత్తుపల్లి: మిషన్ భగీరథ అధికారుల నిర్లక్ష్యంతో ఓ రైతు సుమారు రూ.30 వేల పంట నష్టపోయాడు. మండల పరిధిలోని బేతుపల్లి గ్రామానికి చెందిన చెన్ను చంద్రయ్య అనే రైతు కి చెందిన కోతకు వచ్చిన సుమారు అర ఎకరం వరి పొలం నీట మునిగింది. శనివారం సాయంత్రం కురిసిన వర్షానికి వరి పైరు నేలకొరిగింది. అయితే సత్తుపల్లి పట్టణంలోని సాయి బాబా ఆలయం వద్ద మిషన్ భగీరథ పైపు పగిలి పోయిందని, మరమ్మత్తుల నిమిత్తం పైపులోని నీటిని పూర్తిగా తొలగించాల్సి రావటంతో, బేతుపల్లి శివార్లలోని వాల్ ని విప్పారని, ఆ వాల్ విప్పటంతో నీరంతా తన అర ఎకరం వరిపొలంలోకి చేరి పంట నీట మునిగిందని, సుమారు రూ. 30 వేల నష్టం జరిగినట్లు రైతు వాపోతున్నాడు. తనకు న్యాయం చేయాలని రైతు కోరుతున్నాడు. దీనిపై మిషన్ భగీరథ డి ఈ ని వివరణ కోరగా పైపు మరమ్మత్తుల నిమిత్తం వాల్ వద్ద నీటిని వదలడం జరిగిందని, కావాలని చేసింది కాదని అనుకోకుండా జరిగిందన్నారు.

## చివరి ఆశ...!

బిసి స్థానాల పై ప్రభావం

ఏం జరుగుతుందోనని ఉత్కంఠ



ప్రజాపక్షం/నేలకొండపల్లి: స్థానిక సంస్థల ఎన్నికల కోసం ఏళ్ల తరబడి ఎదురు చూస్తున్న జనరల్ కేటగిరి ఆశావాహులకు ప్రభుత్వం విడుదల చేసిన ఎన్నికల రిజర్వేషన్ తో నిరాశ మిగిలింది. అయితే బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ బీసీ డెడికేషన్ కమీషన్ విడుదల చేసిన జాబితాజీవో నెంబర్ 9 ని రద్దు చేయాలని హైకోర్టు, సుప్రీంకోర్టు లో పిటిషన్ వేయటంతో కోర్టు తీర్పు తో ఆశలు పెట్టుకున్నారు. ఆరో మరియు ఎనిమిదో తేది ఎప్పుడు వస్తుందో తీర్పు అనుకూలంగా వస్తే బాగుండు అనే ఆశలో ఉన్నారు.

### జీఓ ఏ విధంగా వస్తుందో..

ఒక వైపు ప్రస్తుతం ప్రకటించిన రిజర్వేషన్ ప్రామాణికంగా చేసుకుని గ్రామాలలో ఎన్నికల సందడి మొదలైంది. పోటీకి సిద్ధమైన అశావహులు సద్దుల బతుకమ్మ, దసరా పండుగ సందర్భంగా హల్‌చల్ చేశారు. నాయుకులు వద్దకు వెళ్లి తన అభిప్రాయాలను చెప్పి మద్ధతు ఇవ్వాలని ఆశ్వీరదించాలని కోరుతూ ప్రత్యేకత ను చాటుకున్నారు. అయితే కోర్టు తీర్పు రిజర్వేషన్ మార్పు పై ప్రజలు అడిగిన ప్రశ్నలకు మాత్రం అధికారులు అచీతూచీ సమాధానం ఇస్తున్నారు. రిజర్వేషన్ కేటాయింపు పై ప్రభుత్వం ఇచ్చే జీవో ఆధారంగానే కేటాయింపులు ఉంటాయని చెబుతున్నారు. కోర్టు తీర్పు 42 శాతం బీసీ రిజర్వేషన్ కేటాయింపు కు వ్యతిరేకంగా వస్తే..ప్రభుత్వం 2019 ఎన్నికల విధానమే అమలు చేయాలని చెబుతుందా ఏమైనా మార్పులు, చేర్పులు చేసి కొత్త జీవో విడుదల చేస్తుందా అనేది కీలకం అని తెలుస్తుంది. గతంలో జిల్లా యూనిట్ గా చేసుకుని ఎస్సీ, ఎస్టీ జనాభాలను పరిగణలోకి తీసుకుని సీట్లు కేటాయింపు చేశారు.దీంతో జిల్లాలో 42 శాతం సీట్లు ఎస్టీలకు కేటాయించారు. ఇప్పుడు రాష్ట్ర యూనిట్ గా చేసుకుని సీట్ల కేటాయింపు చేయటంతో సీట్లు తారుమారుయ్యాయి. ఎస్టీలు ఉన్న గ్రామాలను సైతం జనరల్ కు కేటాయించారు. ఒక్కటి,రెండు ఉన్న బీసీలకు మిగతా మొత్తం ఎస్టీలు ఉన్నప్పటికీ బీసీలకు కేటాయించారు. ఇలా అనేక అభ్యంతరాలు ఉన్నాయి. ఇన్ని పరిణామాలు మధ్య ఉన్న సమస్య కు 8 వ తేదిన పరిష్కారం దొరకనుంది. కాగా అందరిలో ఎనిమిదో తేది ఎప్పుడు వస్తుందో తీర్పు ఎలా వస్తుందో అనే ఉత్కంఠత పెరిగింది. పోటీకి సిద్ధమతున్నవారు..ఇప్పుడే ఖర్చు పెట్టకుండా తీర్పు వచ్చే వరకు వేచి చూడాలని వారి వారి గాడ్ ఫాదర్స్ చెబుతున్నారు.

### రెండో జాబితా తప్పదా..?

ఎన్నికల నోటిఫికేషన్ వెలువడిన నేపథ్యం లో కోర్టు తీర్పు ఎలా వస్తే ఏం చేయాలి..అనే పనిలో అధికారులు నిమగ్నమైన్నట్లు తెలిసింది. 42 శాతం రిజర్వేషన్ రద్దు చేస్తే వెంటనే మరో జాబితా విడుదల చేసేందుకు అధికార యంత్రంగం సిద్ధంగా ఉన్నట్లు తెలుస్తుంది. గతంలో బీసీలకు 23 శాతం రిజర్వేషన్ కల్పించి సీట్ల కేటాయింపు చేశారు. ఇప్పుడు 42శాతం కు పెంచటానికి మరో19 శాతం అదనంగా సీట్లు పెంచటం జరిగింది. ఇప్పుడు జీవో 9 రద్దు చేస్తే ఎస్సీ, ఎస్టీ సీట్ల పై పెద్దగా ప్రభావం పడక పోవచ్చు. ప్రస్తుతం బీసీలకు కేటాయించిన సీట్లు తగ్గే అవకాశం ఉంది. సర్పంచ్‌లు, ఎంపీటీసీ, ఎంపీపీ, జడ్పీటీసీ స్థానాలలో కూడ మార్పు వచ్చే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. మొత్తం మీద కోర్టు తీర్పు చివర ఆశ గా ఆశావహులు ఎదురుచూస్తున్నారు.



## తొలిసారి ఎస్టీలకు దక్కనున్న ఎంపిపి పదవి



ప్రజాపక్షం/పెనుబల్లి: మండల ప్రజా పరిషత్ అధ్యక్ష పదవి (ఎంపిపి) 2025 లో ఎస్టీ జనరల్ కు దక్కనుంది. మండల వ్యవస్థ ఏర్పడిన నాటి నుండి మండల ప్రజా పరిషత్ అధ్యక్ష పదవి తొలిసారి ఎస్టీలను వరించనుంది. తొలిసారి ఈ అవకాశం రావడంతో షెడ్యూల్ తెగలకు చెందిన వర్గాలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. స్వర్గీయ నందమూరి తారక రామారావు తెలుగుదేశం పార్టీ స్థాపించి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ముఖ్యమంత్రిగా అధికార పగ్గాలు చేపట్టారు. ప్రజల వద్దకే పాలనని అనేక విప్లవాత్మక మార్పులు చేశారు. అందులో భాగంగానే నాటి ప్రభుత్వం మండల వ్యవస్థ ఏర్పాటు చేసి 1988 లో చట్టం చేసి దానిని ఆమోదించారు. అది 1989 లో అమలు జరిగి మండల ప్రజా పరిషత్ గా ప్రారంభం అయ్యింది. పాలన ప్రజలకు అందుబాటులోకి వచ్చింది. పెనుబల్లి మండలంలో నాటి నుండి జరిగిన ఎంపిపి పదవికి జరిగిన ఎన్నికల్లో ఎస్టి లకు రిజర్వేషన్ దక్కలేదు. మొదటి ఎంపిపిగా జనరల్ కోటాలో అభ్యర్థి శీలం పద్మజ, రెండో దఫా యస్సి అభ్యర్థి గొల్లమందల సుజాత ఎంపిపి అయ్యారు. తరువాత బిసి అభ్యర్థి కర్రి రంగారావు, బిసి మహిళ చెక్కిలాల విజయ మోహనరావు, ఓసి అభ్యర్థి చీకటి బేబీ శకుంతల, జంద్రల్ మహిళ అభ్యర్థి లక్కినేని అలేఖ్య లకు పదవిని దక్కించుకున్నారు. మొదటి సారి 2025 లో రిజర్వేషన్ లో భాగంగా ఎంపిపి పదవి యస్టి జనరల్ కు దక్కనుంది.

## అప్పులు చేసి పాఠశాలను నడుపుతున్నాం : నాగార్జునరెడ్డి



**ప్రజాపక్షం/నెక్కొండ:** 2023 నుంచి 2025వరకు రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు చెల్లించాల్సిన స్కాలర్ షిప్‌లు నేటి వరకు చెల్లించకుండా ఉండటంతో పాఠశాలలను కొనసాగించడం కోసం అప్పులు తెచ్చి, బంగారం తాకట్టు పెట్టి నెట్టుకొస్తున్న ప్రయివేటు పాఠశాలల యాజమాన్యాలు విధిలేక 6/10/2025 నుంచి బిఎఎస్ విద్యార్థులను పాఠశాలకు అనుమతించడం లేదు. గత కొన్ని నెలలుగా రాష్ట్ర ప్రభుత్వానికి, మం త్రులకు, సంబంధిత విద్యాశాఖ, రాష్ట్ర, జిల్లాస్థాయి అధికారులకు ఎన్నో మార్లు రాతపూర్వకంగా ఇ వ్వడం జరిగిందని, విధిలేక ఇలాంటి నిర్ణయం తీసుకున్నామని ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రయివేటు పాఠశాలల మేనేజ్‌మెంటు ప్రధాన సలహాదారుడు, వరంగల్ జిల్లా టిఆర్‌ఎస్‌ఎంఎ అధ్యక్షుడు చల్ల నాగార్జునరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.

## ఎమ్మెల్యేను పరామర్శించిన మేయర్



**ప్రజాపక్షం/ఖిలా వరంగల్:** నర్సంపేట ఎంఎల్‌ఏ దొంతి మాధవ రెడ్డి మాతృమూర్తి దొంతి కాంతమ్మ మరణించగా ఆదివారం హన్మకొండలోని ఎంఎల్‌ఏ స్వగృహంలో ఆమె పార్థీవ దేహానికి నగర మేయర్ గుండు సుధారాణి శ్రద్ధాంజలి ఘటించి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎంఎల్‌ఏ ప్రగాఢ సానుభూతిని ఆత్మస్థైర్యాన్ని మనో నిబ్బరాన్ని ఆ భగవంతుడు అందజేయాలని ఆకాంక్షను మేయర్ వ్యక్తం చేశారు.

## ఎన్నికల కోడ్ ముగిసేవరకూ ప్రజావాణి రద్దు

**ప్రజాపక్షం/ వరంగల్:** జిల్లా లో స్థానిక సంస్థల ఎన్నికల దృష్ట్యా ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం రద్దు చేయడం జరుగుతుందని, జెడ్పిటిసి, ఎం పిటిసి, స్థానిక సంస్థల ఎన్నికలు పూర్తయ్యే వరకు ప్రజావాణి కార్యక్రమం నిర్వహించడం జరగదని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ విషయాన్ని జిల్లాలోని ప్రజలంతా గమనించి సహకరించాలని కలెక్టర్ పేర్కొన్నారు.

**మహబూబాబాద్:** స్థానిక సంస్థలు ఎన్నికల కోడ్ ముగిసేవరకు ప్రజావాణి నిర్వహించబడదు,స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ విడుదలైన నేపథ్యంలో మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలు లో ఉన్నందున జిల్లాలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించబడడం లేదని జిల్లా కలెక్టర్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు, విషయాన్ని జిల్లా ప్రజలు గమనించాలని కోరారు. స్థానిక సంస్థల ఎన్నికల కోడ్ ముగిసేంతవరకు ప్రజావాణి కార్యక్రమము ఉండదని పేర్కొన్నారు. ఎన్నికల కోడ్ ముగిసిన తర్వాత ప్రజావాణి కార్యక్రమాన్ని యధావిధిగా కొనసాగిస్తామని కలెక్టర్ ప్రకటనలో వెల్లడించారు.

## ఎమ్మెల్యే దొంతి మాతృమూర్తికి పలువురి నివాళులు



**ప్రజాపక్షం/నెక్కొండ:** నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి తల్లి దొంతి కాంతమ్మ శనివారం సాయంత్రం మృతి చెందారు. కాగా ఆదివారం దొంతి కాంతమ్మ మృతదేహానికి నియోజకవర్గంలోని ప్రజలతోపాటు నెక్కొండ మండలంలోని అన్ని గ్రామాల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు నివాళులర్పించారు. టిపిసిసి సభ్యుడు సొంటిరెడ్డి రంజీత్‌రెడ్డి, నెక్కొండ మార్కెట్ చైర్మన్ రావుల హరీష్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు బక్కి అశోక్, మండల కార్యదర్శి కుసుమ చెన్నకేశవులు, సీనియర్ నాయకులు కొల్లు వెంకటసుబ్బారెడ్డి, రామాలయం చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్‌రెడ్డి, నర్సంపేట ఎజిపి బండి శివకుమార్, సీనియర్ విలేకరులు దేసు లక్ష్మ ణ్, గిరగాని శ్రీనివాస్, నెక్కొండ సొసైటీ సిఇఒ మోడెం సురేష్ తదితరులు దొంతి కాంతమ్మ మృతదేహానికి పూల మాల వేసి నివాళులర్పించి ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డిని పరామర్శించారు.

## కాంగ్రెస్‌లో చేరికలు




**ప్రజాపక్షం/వాజేడు:** ములుగు జిల్లా వాజేడు మండల బిజెపి గిరిజన మోర్చా అధ్యక్షులు,వాజేడు సొసైటీ డైరెక్టర్ కుర్సం కృష్ణమూర్తి ఆదివారం ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కాకర్లపూడి విక్రాంత్ వర్మ, సీనియర్ నాయకులు దంతులూరి విశ్వనాథ ప్రసాద్ రాజు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన కుర్సం కృష్ణమూర్తికి కాంగ్రెస్ కండవా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గౌరారం సర్వేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు దాట్ల సీతారామరాజు, నాగారం మాజీ సర్పంచ్ తల్లడి ఆదినారాయణ, సొసైటీ ఉపాధ్యక్షులు వత్సవాయి జగన్నాథరాజు, యాదవ సంఘం ములుగు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కాంగ్రెస్ నాయకులు నల్లగాసి రమేష్, కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు కాకర్లపూడి కళ్యాణ్, యాదవ సంఘం ములుగు జిల్లా ఉపాధ్యక్షులు అనుముల సంజీవ్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు గుద్దేటి ఏసు ఉన్నారు.

## అనుమానాస్పద స్థితిలో కూలీ మృతి



**ప్రజాపక్షం/ములుగు:** అనుమాన స్థితిలో కూలీ మృతి చెందిన సంఘటన వెంకటాపూర్ గ్రామంలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే వెంకటాపూర్ గ్రామానికి చెందిన సిరిపెల్లి రాజయ్య(45) అనే కూలి ములుగు జిల్లా కేంద్రంలోని కలెక్టర్ ఆఫీస్ నూతనంగా కడుతున్న కూలీ పనికి పోయి మృతి చెందాడని, రోజుల తరబడి పని లేక జీవన ఉపాధి గడవక సిరిపెల్లి రాజయ్య నూతనంగా కడుతున్న కలెక్టర్ కార్యాలయం కాంట్రాక్టర్, సూపర్‌వైజర్‌తో కలిసి పని కల్పించమని అడిగాడని, అతను దసరా తర్వాత పనికి రావాలని చెప్పడంతో ఆదివారం ఉదయం ఏడు గంటల సమయంలో ములుగు జిల్లా కేంద్రానికి చేరుకొని బిల్డింగ్‌కు సంబంధించిన పని చేస్తుండగా పడిపోయాడని, వెంటనే అతన్ని ములుగు ఏరియా ఆసుపత్రికి తరలించగా మృతి చెందినట్లు, సాంబయ్య మృతి పట్ల వారి కుటుంబ సభ్యులు అనుమానం వ్యక్తం చేస్తున్న మృతుడికి ముగ్గురు కుమారులు ఉన్నారు.

## విజేందర్ కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే గండ్ర



**ప్రజాపక్షం/భూపాలపల్లి:** ఇటీవలే గుండెపోటుతో అకాల మరణం చెందిన ఎఐటియుసి అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ మధు గాని విజేందర్ కుటుంబాన్ని భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి పరామర్శించారు. ముందుగా విజేందర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఆయన మాట్లాడుతూ, కార్మికుల పక్షాన నిరంతరం పోరాడే కార్మిక నాయకుడు విజేందర్ అకాల మరణం బాధాకరం అని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఆయన వెంట టిఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

## పిడుగుపాటుకు మహిళ మృతి

**ప్రజాపక్షం/కాటారం:** మండలంలోని ఒడిపిల వంచ గ్రామంలో మధ్యాహ్నా ఉరుములు, మెరుపులతో కురిసిన అకాల వర్షానికి పిడుగు పడి ఇసునం లక్ష్మి (48) అక్కడికక్కడే మృతి చెందింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం రోజూలాగే వెళ్తున్న కూలీ పనుల్లో పత్తి చేనులో వ్యవసాయ పని చేస్తుండగా ఒక్కసారిగా పడిన పిడుగుపాటుకు గురై అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. లక్ష్మి భర్త గతంలో మృతి చెందగా ప్రస్తుతం లక్ష్మి మృతితో కుటుంబానికి పెద్ద దిక్కు లేకుండా పోయిందని మృతురాలికి ముగ్గురు కుమార్తెలు, కుమారుడు ఉన్నారని తెలిపారు. లక్ష్మి మృతి చెందడంతో వారి కుటుంబంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

# బిసి 'స్థానిక' రిజరేషన్లకు అడ్డు బిఆర్ఎస్, బిజెపినే

### స్థానిక ఎన్నికల సన్నాహక సమావేశంలో మంత్రి సీతక్క



**ప్రజాపక్షం/కొత్తగూడ/గూడూరు :** స్థానిక సంస్థల ఎన్నికల్లో బిసిలకు 42శాతం కల్పించుకుండా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అడ్డు పడుతోందని ఇటివలే మల్కాజీగిరి ఎంపి ఈటెల రాజేందర్ స్థానిక ఎన్నికలు జరగవు అని చేసిన వ్యాఖ్యలపై రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క మండిపడ్డారు. త్వరలో జరగనున్న స్థానిక ఎన్నికల నేపథ్యంలో కొత్తగూడ గంగారం మండలంలోని ముఖ్యకార్యకర్తల సమావేశంలో సీతక్క పాల్గొన్నారు. ఎన్నికలో సన్నాహక సమావేశంలో సీతక్క మాట్లాడుతూ బిసిలకు ఇచ్చిన మాటకు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని అన్నారు.కామారెడ్డి వేదికగా ఇచ్చిన కుల గణన హామీని సిఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో అమలు చేశామన్న సీతక్క అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో 42శాతం రిజర్వేషన్ కల్పనలో దేశానికే తెలంగాణ ఆదర్శంగా నిలిచిందన్నారు. కానీ బిసిలకు రిజర్వేసన్ కల్పించకుండా బిజెపి బిఆర్ఎస్ కుట్రలు చేస్తున్నాయని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం బిసిలకు రాజ్యాధికారం దక్కేందుకు 42 శాతం రిజర్వేషన్లను కల్పిస్తున్నదనీ ఇందుకోసం ప్రత్యేకంగా జిఒ జారీ చేసిందని సీతక్క తెలిపారు. ప్రతి బిసి బిడ్డ కాంగ్రెస్ ప్రభుత్వనికీ కాంగ్రెస్ పార్టీకీ అండగా నిలవాలని పిలుపునిచ్చారు.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిసి బిడ్డలు కాంగ్రెస్ పార్టీని దీవించాలని బిసి బిడ్డలు కాంగ్రెస్ అభ్యర్థులను విజయం సాధించేలా కృషి చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర గ్రామీణ అభివృద్ధి శాఖ డైరెక్టర్ చల్ల నారాయణరెడ్డి మండల అధ్యక్షుడు వజ్జా సారయ్య జాడి వెంకటేశ్వర్లు బిట్ల శ్రీనువాస్ బానోత్ రూప సింగ్ లావణ్య వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## బొగతలో సందడి



**ప్రజాపక్షం/వాజేడు:** ములుగు జిల్లా వాజేడు మండలంలోని చీకుపల్లి బోగత జలపాతం వద్ద ఆదివారం సెలవు దినం కావడంతో బొగతలో పర్యాటకులు సందడి చేశారు. హైదరాబాద్, ఖమ్మం, వరంగల్ తదితరు ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో తరలివచ్చారు. బొగత అందాలను చూసి పర్యాటకులు ఫిదా అవుతున్నారు. జాలువారుతున్న జలపాత అందాలను చూసి మంత్రముగ్ధులయ్యారు. ఈత కొలను లో స్నానాలు చేస్తూ కేరింతలు కొట్టారు. జలపాతం వద్ద సెల్ఫీలు ఫోటోలు దిగుతూ ఆనందం వ్యక్తం చేశారు. జలపాతం వద్ద జిప్ లైన్ ఏర్పాటు చేయడంతో పర్యాటకులు ఉత్సాహంగా రైడ్ చేస్తున్నారు.



## నాణ్యమైన వైద్యం అందించాలి

### ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



**ప్రజాపక్షం/భూపాలపల్లి :** పట్టణ ప్రజలకు నాణ్యమైన వైద్యాన్ని అందించాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని మంజూరు నగర్‌లో నూతనముగా ఏర్పాటు చేసిన స్టార్ పిల్లల జనరల్ ఆసుపత్రిని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ, ప్రజలకు నాణ్యమైన వైద్యాన్ని అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## సిఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వంలోనే అన్ని వర్గాలకు మేలు




**ప్రజాపక్షం/ తొర్రూరు :** సిఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వంలోనే అన్ని వర్గాలకు మేలు జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ తొర్రూరు పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్, బ్లాక్ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు పింగిలి ఉష అన్నారు. డివిజన్ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ గత పదేళ్ల బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించే నైతిక హక్కు బిఆర్ఎస్ పార్టీకి లేదన్నారు. సిఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వంలో మహిళలకు స్థానిక ఎన్నికల్లో యాభై శాతం రిజర్వేషన్ కల్పించిందని, ఉచిత బస్సు ప్రయాణం, గృహలక్ష్మి పథకం ద్వారా 200 యూనిట్ల ఉచిత విద్యుత్, అమ్మ ఆదర్శ కమిటీల ద్వారా పాఠశాలల నిర్వహణ, పెట్రోల్ బంక్ నిర్వహణ, ఆర్‌టిసిలో 150 బస్సులను మహిళా సంఘాల ద్వారా నడుపుతూ ఒక్క బస్సుకు నెలకు రూ.69వేల ఆదాయం వస్తుందని చెప్పారు. వడ్డీలేని రుణాలు అందిస్తుందని తెలిపారు. పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి, టిపిసిసి ఉపాధ్యక్షురాలు హనుమాండ్ల ఝాన్సీరెడ్డిలు పాలకుర్తి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నారని అన్నారు. పదేళ్లలో చేయని అభివృద్ధి కేవలం రెండేళ్లలో రేవంత్‌రెడ్డి చేశారని అన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గంజి విజయపాల్‌రెడ్డి, మంగళపల్లి రాంచంద్రయ్య, తాళ్లపల్లి భిక్షంగౌడ్, దొంగరి శంకర్, ముద్దసాని సురేశ్, కిషన్ యాదవ్, వెలుగు మహేశ్వరి, బసనబోయిన మహేశ్ యాదవ్, జి.అండమ్మ తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ గ్రీవెన్స్ డే తాత్కాలిక రద్దు

### జిల్లా ఎస్‌పి కిరణ్ ఖరే



**ప్రజాపక్షం/భూపాలపల్లి:** స్థానిక సంస్థల ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో దృష్ట్యా పోలీస్ గ్రీవెన్స్ డే తాత్కాలికంగా రద్దు చేసినట్లు జిల్లా ఎస్‌పి కిరణ్ ఖరే ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో జెడ్‌పిటిసి, ఎంపిటిసి, గ్రామపంచాయతీ ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో ఉన్న నేపథ్యంలో, ప్రతి సోమవారం నిర్వహించబడే పోలీస్ గ్రీవెన్స్ డే కార్యక్రమం తాత్కాలికంగా రద్దు చేయబడింది. స్థానిక సంస్థల ఎన్నికల ప్రవర్తనా నియమావళి ముగిసిన అనంతరం, ఈ కార్యక్రమాన్ని యథావిధిగా తిరిగి ప్రారంభిస్తాము అని ఎస్‌పి పేర్కొన్నారు. అందువల్ల జిల్లాలోని ప్రజలు ప్రస్తుతం ప్రతి సోమవారం ఫిర్యాదుల నిమిత్తం జిల్లా పోలీస్ కార్యాలయానికి రావద్దని, ప్రవర్తనా నియమావళి ముగిసిన తర్వాత మాత్రమే రావాలని ఆయన ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

## ఆటో బోల్తా... నలుగురికి తీవ్రగాయాలు



**ప్రజాపక్షం/మరిపెడ :** కుక్కను తప్పించబోయి ఆటో బోల్తా పడి ప్రయాణికులకు తీవ్ర గాయాలయ్యాయి. ఈ సంఘటన మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండల కేంద్రంలోని 365 జాతీయ రహదారిపై ఆదివారం చోటు చేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం.. మండలంలోని బావోజిగూడెం గ్రామానికి చెందిన పలువురు వివిధ పనుల నిమిత్తం మరిపెడ మండల కేంద్రానికి వచ్చారు. తిరిగి సర్వీస్ ఆటోలో స్వగ్రామానికి బ యలు దేరి వెలుతున్నారు. ఈ క్రమంలో ఆటో మరిపెడ మ ండల కేంద్రంలోని బిఎస్‌ఎన్‌ఎల్ టవర్ సమీపంలోకి రాగానే ఒక్కసారిగి కుక్క అడ్డురావడంతో ఆటో డ్రైవర్ సడన్ బ్రేక్ వే శాడు. దీంతో ఆటో అదుపు తప్పి పల్టీ కొట్టింది. ఈ సంఘటనలో ఆటోలో ప్రయాణిస్తున్న 8 మందిలో ఆటో డ్రైవర్ దిగజర్ల సుధాకర్ తో పాటు అజ్మీర పంతులు, దిగజర్ల రామచం ద్రు, అజ్మీర బాబిలికు తీవ్రగాయాలుకాగా, మరో నలుగురికి స్వల్పగాయాలయ్యాయి.తీవ్రగాయాలైన క్షత గాత్రులను చికిత్స నిమిత్తం 108 వాహనం ద్వారా మహబూబాబాద్ ఏరియా ఆసుపత్రికి తరలించారు. 108 వాహనంలో నలుగురికే అవకాశం ఉండడంతో మిగిలిన వారికి 108 సర్వీస్ అందకపోవడంతో స్థానిక మరిపెడ ప్రభుత్వ పి హెచ్ సి కి తరలించినట్లు తెలిపారు.

## ప్రతీ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయాలి

### మాజీ మంత్రి, స్టేషన్‌ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి




**ప్రజాపక్షం/రఘునాథపల్లి:** రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో ప్రతి గ్రామంలో కాంగ్రెస్ జెండా ఎగిరేలా కాంగ్రెస్ పార్టీ ప్రతి నాయకుడు, కార్యకర్త పనిచేయాలని, పార్టీ గెలుపుకోసం పనిచేసిన నాయకులకే పదవులు దక్కుతాయని మాజీ మంత్రి, స్టేషన్‌ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి స్పష్టం చేశారు. ఆదివారం రఘునాథపల్లి మండలంలోని నిడిగొండలోని సత్యసాయి కన్వెన్షన్ హాల్‌లో నిర్వహించిన స్టేషన్‌ఘనపూర్ నియోజకవర్గ స్థాయి విస్తృత స్థాయి సమావేశంలో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య, మాజీ మంత్రి, స్టేషన్‌ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, జనగామ డీసీసీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాపరెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ నియోజకవర్గంలో దాదాపు 250 మంది ప్రజాప్రతినిధులుగా ఎన్నిక కాబోతున్నారని మనమందరం కలిసి కాంగ్రెస్ పార్టీని గెలిపించుకుందామని పిలుపునిచ్చారు. అన్నింటిని పరిగణలోకి తీసుకుని అభ్యర్థుల ఎంపిక ఉంటుందని గెలిచే అభ్యర్థులకు అవకాశాలు వస్తాయని ఆయన తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీ అమలుచేస్తున్న సంక్షేమ ప్రభుత్వం పథకాలను ప్రజలలోకి తీసుకెళ్లాలని ఆయన తెలిపారు. ఎంపిటిసి, జెడ్‌పిటిసి స్థానాలు వందశాతం గెలుస్తామని, 95శాతం సర్పంచ్ స్థానాలను మనమే గెలుస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. కెసిఆర్, కెటిఆర్‌ల అవినీతి బాగోతాలు బయటపెట్టే సమయం ఆసన్నమైందన్నారు. కెసిఆర్, హరీశ్ రావు కాళేశ్వరంలో ఇరుక్కుంటే కెటిఆర్ కార్ రేస్‌లో, కవిత లిక్కర్ కేసులో ఇరుక్కున్నారని ఎద్దేవా చేశారు. కల్వకుంట్ల కుటుంబం మొత్తం కేసుల పాలైందన్నారు. అనంతరం ఎంపి కడియం కావ్య మాట్లాడుతూ నియోజకవర్గంలో మనందరి లక్ష్యం కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేయడం ఒక్కటేనని ఆమె పిలుపునిచ్చారు. ప్రజాదరణ పొందిన గెలిచే అభ్యర్థులను ఎంపిక చేసి ప్రతి గ్రామంలో కాంగ్రెస్ జెండా ఎగురవేద్దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యాక్షుడు జగదీష్ చందర్‌రెడ్డి, జనగామ, స్టేషన్‌ఘనపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్లు శివరాజ్ యాదవ్, లావణ్య శిరీష్ రెడ్డి, చిల్పూర్, జీడికల్ ఆలయ కమిటీ చైర్మన్లు శ్రీధర్‌రావు, మూర్తి, మాజీ జెడ్‌పిటిసిలు మణికంఠ (అజయ్), వంశీధర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌లో ఉత్కంఠ..!



### ఆశావాహుల పేర్లు అధిష్ఠానానికి
### తమ పేరు ఉండేలా రాయబారాలు
### జిల్లా అధ్యక్షుల చేతుల్లోనే పదవులు

**ప్రజాపక్షం / జనగామ :** స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్‌లో ఉత్కంఠ నెలకొంది. ఆశావాహులు హైరానాకు గురవుతున్నారు. జడ్‌పిటిసి ఆశావాహుల జాబితా ఆదివారం సాయంత్రం అధిష్ఠానానికి చేరింది. ప్రతి మండల నుండి ముగ్గురిని గుర్తించిన జిల్లా అధ్యక్షులు ఇంఛార్జ్ మంత్రులకు అందజేశారు. వారి ద్వారా పార్టీ రాష్ట్ర పార్టీకి చేరిన పరిస్థితి. అయితే అందులో తమ పేరు ఉందా..లేదా అన్న అనుమానాలు ఇంకా ఆశావాహులను వెంటాడుతున్నాయి. అయితే జిల్లా అధ్యక్షుల చేతుల్లోనే ఆశావాహుల పేర్లు ఉండడంతో వారంతా అధ్యక్షుల చుట్టు ప్రదక్షిణలు చేస్తున్నారు. ప్రతి మండల నుండి ఐదుకు మించి ఆశావాహులు కాంగ్రెస్ అధికారంలో ఉండడంతో జడ్‌పిటిసి పదవులకు పోటీ కూడా తీవ్రంగా ఉంది. ప్రతి మండలం నుండి ఐదారుగురు టిక్కెట్లు ఆశిస్తున్నారు. ఎస్సీ, ఎస్‌టి రిజర్వ్‌డ్ స్థానాల్లోనే ఇలా ఉంటే ఇక బిసిల్లో పది మంది, జనరల్ సీట్‌లోనూ పది మంది వరకు పోటీ పడుతున్న పరిస్థితి. పది మంది పోటీ పడితే అందులో ముగ్గురిని ఎంపిక చేయడం కూడా కష్టంగానే ఉంది. అయితే నియోజకవర్గ స్థాయిలో ఎమ్మెల్యేలు ఆశావాహుల జాబితాను సిద్ధం చేస్తుండగా ఎమ్మెల్యేలు లేని చోట నియోజకవర్గ ఇంఛార్జీలు, జిల్లా అధ్యక్షులు జాబితా సిద్ధం చేస్తున్నారు. స్టేషన్‌ఘనపూర్ నియోజకవర్గ స్థాయిలో ఆ నియోజకవర్గ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆదివారం రఘునాథపల్లి మండలంలోని నిడిగొండ మండల పరిధిలో గల ఒక పంక్షన్ హాల్‌లో సమావేశం నిర్వయించి ఆశావాహుల పేర్లు తీసుకున్నారు. అనేక మంది ముందుకు వచ్చినప్పటికి కడియం శ్రీహరి ఫైనల్ చేసి పంపిన పరిస్థితి. ఇక జనగామ నియోజకవర్గంలో ఎమ్మెల్యే లేకపోవడంతో జిల్లా అధ్యక్షుడిగా ఉన్న కొమ్మూరి ప్రతాప్‌రెడ్డియే ఫైనల్ చేసిన పరిస్థితి. పాలకుర్తి నియోజకవర్గంలో నియోజకవర్గ ఇంఛార్జ్ ఝాన్సిరెడ్డి, ఎమ్మెల్యే యశ్విశిని రెడ్డి ఫైనల్ చేశారు. ప్రతి మండలంలో ఐదారుగురు పోటీలో ఉన్నా ముగ్గురి పేర్లను మాత్రమే పంపినట్లు సమాచారం.

#### తమ పేర్లు ఉండేలా రాయబారాలు

ఆశావాహుల పేర్లలో తమ పేరు ఉండేలా రాయబారాలు చేస్తున్నారు. తమకు సన్నిహితంగా ఉన్న వ్యక్తులతో ఈ మంతనాలు జరిగినట్లు తెలుస్తుంది. జనగామ మండలానికి సంబందించి మార్కెట్ కమిటీ చైర్మన్ శివరాజ్, మండల పార్టీ అధ్యక్షులు లింగాల నర్సిరెడ్డి చెప్పిన వారి పేర్లను పరిశీలనలో పెట్టినట్లు సమాచారం. రఘునాథపల్లి మండలానికి చెందిన వారు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాంబాబు కలుస్తుండగా లింగాలఘనపురంకు సంబందించి కూడా మాజీ జడ్‌పిటిసి గుడి వంశీదర్‌రెడ్డితో రాయబారం నడుపుతున్నట్లు తెలుస్తుంది. ఒకొక మండలానికి సంబందించిఒ ఒకొక నాయకుడి వద్ద రాయబారం నడిపిస్తూ తమ పేర్లు ఉండేలా చూస్తున్న పరిస్థితి.

#### ఎన్నికలపై ఉత్కంఠ

ఇక ఆశావాహుల పరిస్థితి ఇలా ఉంటే ఎన్నికలపై అందరిలోనూ ఉత్కంఠ నెలకొంది. బిసి రిజర్వేషన్ల పెంపు విషయంలో హైకోర్టుతో పాటు సుప్రీం కోర్టులో ఫిల్ దాఖల్ అయ్యాయి. హైకోర్డులో ఈ నెల 8న విచారణ జరగనుండగా సుప్రీం కోర్టులో ఈ నెల 6న విచారణ జరగనుంది. కోర్టు ఏం చెబుతుంది..ప్రభుత్వం కోర్టు సూచనల్ని పరిగణలోకి తీసుకుంటుందా..పార్టీ పరంగా రిజర్వేషన్లు ఇస్తూ ముందుకు వెళ్తుందా అన్న సందేహాలు ఉన్నాయి. ఎన్నికపై ఉత్కంట ఒక భాగం అయితే ఆశావాహుల్లోనే మరింత ఉత్కంట ఉంది. తమకు టిక్కెట్టు వస్తుందా..వస్తే గెలుస్తామా.. అన్న సందేహాలతో ఉత్కంఠకు లోనవుతున్నారు. ఏదీ ఏమైనా కోర్టు ఇచ్చే తీర్పు నేపథ్యంపై ఎన్నికలు జరుగుతాయా..లేదా అన్నది ఆదారపడి ఉందని చెప్పవచ్చు.

# క్రీడ

# విదర్భదే ఇరానీ కప్

రంజీ ట్రోఫీ ఛాంపియన్ విదర్భ తమ జోరును చూపిస్తూ ఇరానీ కప్‌నూ పట్టేసింది. బ్యాటర్లతో పాటు స్పిన్నర్ దూబె చెలరేగడంతో రెస్ట్ ఆఫ్ ఇండియాకు షాకిస్తూ మూడోసారి ట్రోఫీని అందుకుంది. 2018, 2019లో ఇరానీ కప్ విజేత అయిన విదర్భ ఈసారి కూడా ఛాంపియన్‌గా నిలిచింది. దూబె నాలుగు వికెట్లు తీసి ప్రత్యర్థిని కూల్చడంతో 93 పరుగుల తేడాతో గెలుపొందింది. శతకంతో జట్టు విజయంలో కీలకపాత్ర పోషించిన అథర్వ తైడే 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్'గా ఎంపికయ్యాడు. విదర్భ నిర్దేశించిన 361 పరుగుల ఛేదనలో రెస్ట్ ఆఫ్ ఇండియాకు ఆదిలోనే షాక్ తగిలింది. 35/2తో ఐదో రోజు ఇన్నింగ్స్ కొనసాగించిన ఆ జట్టు ఐదో ఓవర్లోనే కెప్టెన్ రజత్ పాటిదార్ వికెట్ కోల్పోయింది. రుతురాజ్ గైక్వాడ్ ఇషాన్ కిషన్‌లు సైతం త్వరగా వెనుదిరగడంతో 80 పరుగులకే ఐదు వికెట్లు కోల్పోయింది రెస్ట్ ఆఫ్ ఇండియా. అనంతరం యశ్ ధుల్(92), సరాన్ష్ జైన్(29)లు ఆరో వికెట్‌కు 53 పరుగులు జోడించింది ఆదుకున్నారు. కానీ, జైన్ ఎల్బీగా ఔట్ కావడంతో 156/6తో లంచ్‌కు వెళ్లింది రెస్ట్ ఆఫ్ ఆండియా. ఆ తర్వాత మానవ్ సుతార్ (56), ధుల్ ద్వయం 103 పరుగుల భాగస్వామ్యంలో విదర్భను భయపెట్టారు. కానీ,సెంచరీకి చేరువైన ధుల్‌ను, అన్షుల్ కంబోజ్‌ను యశ్ ఠాకూర్ ఔట్ చేయడంతో ఆ జట్టు ఆశలు ఆవిరయ్యాయి. టీ బ్రేక్ లోపే రెస్ట్ ఆఫ్ ఇండియాను 267కు ఆలౌట్ చేసిన విదర్భ హ్యాట్రిక్ ట్రోఫీతో చరిత్ర సృష్టించింది. నాగ్‌పూర్‌లోని వీసీఏ స్టేడియంలో విదర్భ బౌలర్ల ధాటికి రెస్ట్ ఆఫ్ ఇండియా కుప్పకూలింది. తొలి వికెట్‌కు 52 పరుగుల శుభారంభం లభించినా సద్వినియోగం చేసుకోలేకపోయింది. కెప్టెన్ రజత్ పాటిదార్(66), అభిమన్యు ఈశ్వరన్(52)లు రాణించగా.. యశ్ ఠాకూర్ విజృంభణతో ఆ జట్టు214కే ఆలౌట్ చేసింది. తొలి ఇన్నింగ్స్‌లో అథర్వ తైడే(143) మారథాన్ ఆటతో ఆదుకోగా.. యశ్ రాథోడ్ (91) మెరవగా విదర్భ 312 రన్స్ చేసింది. రెస్ట్ ఆఫ్ ఇండియా బౌలర్లలో ఆకాశ్ దీప్ (3–51), సరన్ష్ జైన్(2–94)లు రాణించారు.






# రీచా ఘోష్, డియోల్ మెరుపులు..

## పాకిస్థాన్ చరిత్ర సృష్టించేనా?



మహిళల వన్డే వరల్డ్ కప్‌లో శ్రీలంకపై చెలరేగిన మ్యాచ్‌లో భారత టాపార్డర్ విఫలమైంది. పాకిస్థాన్ బౌలర్లపై ఎదురుదాడి చేయలేకపోవడంతో జట్టుకు పోరాడగలిగే స్కోర్ అందించేందుకు మిడిలార్డర్ చెమటోడ్చాల్సి వచ్చింది. ఓపెనర్ ప్రతీకా రావల్, హర్లీన్ డియోల్ (46) రాణించగా.. జెమీమా రోడ్రిగ్స్ (32), దీప్తి శర్మ(25)లు విలువైన భాగస్వామ్యాలు నెలకొల్పారు. జట్టు స్కోర్ 230 దాటడమే గగనం అనుకున్న దశలో రీచా ఘోష్(35 నాటౌట్) బౌండరీలతో విరుచుకుపడింది. కానీ, చివరి ఓవర్లో రెండు వికెట్లు పడడంతో భారత్ 247 పరుగులకు ఆలౌటయ్యింది. ఇప్పటివరకూ వన్డేల్లో పదకొండుకు పదకొండు మ్యాచుల్లో ఓడిన దాయాది జట్టు ఈ లక్ష్యాన్ని ఛేదిస్తే చరిత్ర సృష్టించనుంది. కొలంబోలోని ప్రేమదాస స్టేడియంలో టాపార్డర్ వైఫల్యంతో భారత్ భారీ స్కోర్ చేయలేకపోయింది. స్ట్రయిక రొటేట్ చేయలేకపోవడంతో 250లోపే పరిమితమైంది. భీకర ఫామ్‌లో ఉన్న ఓపెనర్ స్మృతి మంధాన(23) కాసేపు అలరించినా పవర్ ప్లేలోనే వెనుదిరిగింది. ఆ తర్వాత హర్లీన్ డియోల్ (46), ప్రతీకా రావల్ (31)జట్టు స్కోర్ 60 దాటించారు. అయితే.. జోరు పెంచే క్రమంలో సాదిక్ ఇక్బాల్ వేసిన16వ ఓవర్లో ప్రతీకా బౌల్డ్ అయింది. దాంతో.. 67 వద్ద టీమిండియా రెండు కీలక వికెట్లు కోల్పోయింది. అనంతరం జట్టును ఆదుకోవాలనుకున్న కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్(19)ను దయనా వెనక్కి పంపింది. మూడు వికెట్లు పడిన దశలో జెమీమా రోడ్రిగ్స్ (32), డియోల్ విలువైన భాగస్వామ్యం నెలకొల్పారు. దయానా ఓవర్లో గ్లోవ్స్ తాకిన బంతిని వికెట్ కీపర్ డైవ్ చేస్తూ అందుకుంది. కానీ, అది నో బాల్ కావడంతో జెమీమా బతికిపోయింది. లైఫ్ లభించడంతో ఆచితూచి ఆడిన జెమీమా.. డియోల్‌తో కలిసి నాలుగో వికెట్‌కు 45 పరుగుల రాబట్టింది. 34వ ఓవర్ తర్వాత సిబ్బంది ఒకరు స్ప్రే చల్లేందుకు రావడంతో సుమారు 15 నిమిషాల పాటు ఆటను నిలిపివేశారు అంపైర్లు.

### రీచా దూకుడుతో..

రమీమ్ ఓవర్లో పెద్ద షాట్ ఆడిన డియోల్ బౌండరీలైన్ దగ్గర నష్ర క్యాచ్ పట్టడంతో వెనుదిరిగింది. ఆ తర్వాత జెమీమా ఎల్బీగా ఔట్ కావడంతో స్కోర్ నెమ్మదించింది. దీప్తి శర్మ(25), స్నేహ్ రానా (20)లు మరో వికెట్ పడకుండా చూసుకుంటూ స్కోర్ బోర్డును నడిపించారు. అయితే.. 40 వ ఓవర్ తర్వాత దూకుడుగా ఆడే క్రమంలో ఈ ఇద్దరూ ఔటయ్యారు. సనా ఓవర్లో బౌండరీతో రానా స్కోర్ 200 దాటించింది.
కానీ, ఆ తర్వాత బంతిని పెద్ద షాట్ ఆడిన రానా బౌండరీ వద్ద అలియా క్యాచ్ పట్టడంతో ఔటయ్యింది. ఆ దశలో క్రీజులోకి వచ్చిన రీచా ఘోష్ (35 నాటౌట్) సిక్సర్‌తో జోష్ తెచ్చింది. దయాన వేసిన 47వ ఓవర్లో రీచా 4, 6 బాదడంతో స్కోర్ 220 మార్క్‌కు చేరింది. చివరి మూడు ఓవర్లలో (క్రాంతి గౌడ్8) సాయంతో ఆమె 35 పరుగులు పిండుకుంది. అయితే.. చివరి ఓవర్ వరుస బంతుల్లో క్రాంతి, రేణుకా సింగ్ ఔట్ కావడంతో టీమిండియా 247కే ఆలౌటయ్యింది.


# ఫోకస్ ఆరోగ్యం



ప్రసవానికి ముందు, ప్రసవ సమయంలో, లేదా ప్రసవానంతరం శిశువు మెదడు లేదా అసాధారణ మస్తిష్క అభివృద్ధి లేదా మెదడు దెబ్బతినడం వల్ల శరీర కదలికలు, శరీర భంగిమలపై కలిగే దుష్ప్రభావం వల్ల వచ్చే రుగ్మతలను సెరిబ్రల్ పాల్సీ లేదా మస్తిష్క (మెదడు) పక్షవాతం అని పిలుస్తారు.

# సెరిబ్రల్ పాల్సీపై అవగాహన అవసరం

నేడు ప్రపంచ మస్తిష్క (లేదా మెదడు) పక్షవాత దినం




మస్తిష్క పక్షవాతంలో బాధ పడుతున్న అభాగ్యుల్లో కండరాల నియంత్రణ, సమతుల్యత, సమన్వయాలకు సంబంధించిన సవాళ్ల ఫలితంగా సాధారణ జీవితం గడపడం చాలా కష్టం అవుతుంది. ఈ రుగ్మత వల్ల అతి సాధారణ సమస్యలతో పాటు దినచర్యలో ఇబ్బందులు, శరీర కదలికల్లో లోపాలు పట్టి పీడిస్తాయి. ఈ రుగ్మతను త్వరగా గుర్తించడం వల్ల ఉపశమన చికిత్సలు, ఫిజియోథెరపీ, పునరావాసం లాంటి చర్యలు తీసుకుని జీవన నాణ్యతలను పెంచుకునే వీలుంది.

### ప్రపంచ మస్తిష్క పక్షవాత దినం – 2025 :

ప్రపంచవ్యాప్తంగా మస్తిష్క పక్షవాతం బారిన పడిన మిలియన్ల చిన్నారులు, పెద్దలు ఉన్నారు. మెదడు పక్షవాత రుగ్మతతో సతమతం అవుతున్న అభాగ్యుల సమస్యలను అర్థం చేసుకోవడం, వారిని అక్కున చేర్చుకోవడం, రుగ్మత ఉపశమన చర్యలు తీసుకోవడం, పూర్తి అవగాహన కల్పించడం, కుటుంబ సభ్యులకు బాసటగా నిలవడం, వారు ఎదుర్కొంటున్న సవాళ్లను అర్థం చేసుకోవడం, రుగ్మత చికిత్స పరిశోధనలు కొనసాగించడం, వీరి సంక్షేమానికి పునరావాస కేంద్రాలు నడపడం లాంటి పలు అంశాలను చర్చించడానికి వేదికగా ప్రతి ఏట 06 అక్టోబర్ రోజు ప్రపంచ మస్తిష్క పక్షవాత దినం (వరల్డ్ సెరిబ్రల్ పాల్సీ డే) పాటించడం ఆనవాయితీగా మారింది. ప్రసవ సమయంలో ఎదురయ్యే సమస్యలు, ముందస్తు లేదా అకాల ప్రసవాలు, మెదడు దెబ్బతినడం, ప్రసవ సమయంలో మెదడుకు సరిపోయే ఆక్సీజన్ అందకపోవడం వల్ల ఈ రుగ్మత వస్తుంది. 2025 ప్రపంచ మస్తిష్క పక్షవాత దినం ఇతివృత్తంగా ప్రత్యేకం ఐక్యత (యూనిక్ అండ్ యునైటెడ్) అనబడే అంశాన్ని తీసుకొని ప్రపంచవ్యాప్తంగా ఈ సమస్యలు ఎదుర్కొంటున్న రోగులను ప్రత్యేకంగా చూసుకుంటూ, ఐక్యతతో పోరాడడం జరుతుంది. ఈ రోజు ఆకుపచ్చ వర్ణ బ్యాడ్జిలు, రిబ్బన్లు ధరించి ఈ వర్గం అభాగ్యుల పట్ల బాసటగా నిలవడం జరుగుతుంది.



### మస్తిష్క పక్షవాత రోగ లక్షణాలు, సవాళ్లు:

మస్తిష్క పక్షవాత రుగ్మతతో బాధపడుతున్న రోగులు కూర్చోవడం, పాకడం, నడవడంలో ఇబ్బంది పడతారు. వీరిలో కండరాలు గట్టిపడడం వల్ల శరీర కదలికల్లో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటారు. ఈ రుగ్మత ఫలితంగా శరీర అవయవాల సమన్వయ లోపాలు కలిగి నడవడంలో ఇబ్బందులు, తరుచుగా పడిపోవడం, అడుగులు వేయడంలో అవస్థలు, మాటాల్లో స్పష్టత లోపాలు, నమలడంలో సమస్యలు, ఆహారం మింగడంలో ఇబ్బందులు కలుగుతాయి. శరీర కదలికల సమస్యలు, సంభాషణల్లో అవరోధాలు, విద్యార్ధనలో పరిమితులు, ఉద్యోగాలు చేయడంలో అవరోధాలు, సామాజిక వివక్షలు లాంటి సవాళ్లు ఎదురవుతాయి.
మస్తిష్క పక్షవాత ఉపశమన చికిత్సలు, పునరావాసాల కల్పనకు ఫిజియోథెరపీ, అక్యుపేషనల్ థెరపీ, స్పీచ్ థెరపీ, ఔషధ చికిత్స, పలు విధాల సహాయ కార్యక్రమాలు లాంటివి అందుబాటులో ఉన్నాయి.
ప్రపంచ మస్తిష్క పక్షవాత దినం వేదికగా అవగాహన, నిధుల సేకరణ, కార్యశాలలు, సదస్సులు, ఎన్‌జిఓల సహకారాలతో ఈ వర్గ ప్రజలకు బాసటగా నిలుస్తూ వారి అభ్యున్నతికి కృషి నిరంతరం కొసాగాలని కోరుకుందాం. మెదడు పక్షవాత రోగులను అక్కున చేర్చుకొని ఉనరావాస కేంద్రాల ద్వారా ఉపశమన చర్యలు తీసుకుందాం. వీరి కుటుంబాలకు మేం మీతో ఉన్నామనే ధైర్యాన్ని అందిద్దాం. మస్తిష్క పక్షవాతం రాకుండా ప్రసవ సమయాల్లో తగు జాగ్రత్తలు తీసుకుందాం.

ఈ శీర్షికన ఇచ్చిన సమాచారం కేవలం పాఠకుల అవగాహన కోసం మాత్రమే. ఆరోగ్య సమస్యలకు వైద్యులను సంప్రదించడం తప్పనిసరి

# సిపిఐ కార్యాలయానికి పువ్వాడ





ప్రజాపక్షం/ ఖమ్మం : సిపిఐ సీనియర్ నాయకులు, ఖమ్మం జిల్లా కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాతల్లో ఒకరైన పువ్వాడ నాగేశ్వరరావు ఆదివారం సిపిఐ కార్యాలయానికి వచ్చారు. కొద్ది విరామం తర్వాత వచ్చిన పువ్వాడకు నాయకులు, కార్యకర్తలు స్వాగతం పలికారు. ఆయన శత వసంత ముగింపు సభల గురించి నాయకున్ని అడిగి తెలుసుకున్నారు. కార్యాలయానికి వచ్చిన కార్యకర్తలను పేరు పేరున పలకరించారు. ఆదివారం సాయంత్రం జరిగిన శత వసంత ముగింపు సభ సన్నాహక సమావేశంలో పాల్గొన్నారు. సిపిఐ జాతీయ కంట్రోల్ కమిషన్ చైర్మన్ నారాయణ, సిపిఐ జాతీయ నాయకులు పల్లా వెంకటరెడ్డి, చాడ వెంకటరెడ్డి, అజీజ్‌పాషా తదితరులతో ఆయన సంభాషించారు.

# మొక్కజొన్న రైతులను ముంచుతున్న దళారులు : పెద్దారపు రమేష్

ప్రజాపక్షం/నర్సంపేట : రైతులు ఆరుగాలం కష్టించి పండించిన మొక్కజొన్నలను మధ్య దళారులు, వ్యాపారులు మద్దతు ధర కన్న క్వింటాకు 500 రూపాయల తక్కువ ధర కొనుగోలు చేస్తూ దోచుకుంటున్నారని, ప్రభుత్వం తక్షణమే కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి రైతాంగాన్ని ఆదుకోవాలని అఖిల భారత రైతు సమాఖ్య (ఏఐకేఎఫ్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్ డిమాండ్ చేశారు. ఎంసిపిఐ(యు), ఏఐకేఎఫ్ ఆధ్వర్యంలో ప్రతినిధి బృందం నర్సంపేట వ్యవసాయ మార్కెట్ ను ఆదివారం సందర్శించి మొక్కజొన్నలను అమ్మకానికి తీసుకువచ్చిన రైతుల ఇబ్బందులను, ధరల పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పెద్దారపు రమేష్ మాట్లాడుతూ రైతాంగం ఆరుగాలం కష్టించి అప్పులు తెచ్చి పెట్టుబడి పెట్టి ప్రకృతి వైపరిత్యాలను ఎదుర్కొని మొక్కజొన్నలను పండిస్తే ప్రభుత్వాలు సరైన మార్కెట్ సౌకర్యం కల్పించకుండా దళారులకు వ్యాపారులకు వత్తాసు పలుకుతున్నదని, ఈ క్రమంలో కనీస మద్దతు ధర క్వింటా రూ.2400లు అమ్మాల్సిన మొక్కజొన్నలు రూ.1600 నుంచి రూ. 2100లు దాటడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌లో రాష్ట్రంలోనే మొక్కజొన్న పంట మొదట దిగుబడి వచ్చే వరంగల్ జిల్లాలో ఇంతవరకు మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడం రైతులపై ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధిని తెలియజేస్తుందన్నారు. కుంటి సాకులతో ధర తగ్గించ దానికే కొనుగోలు జరగకపోవడం అన్యాయమన్నారు.పార్టీరాష్ట్ర నాయకులు కన్నం వెంకన్న, డివిజన్ కార్యదర్శి మహమ్మద్ రాజాసాహెబ్ , సహాయ కార్యదర్శి కొత్తకొండ రాజమౌళి, ఏఐకేఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు కేశెట్టి సదానందం,కలకోట్లయాదగిరి,రాజేందర్,వీరన్న, రైతులున్నారు.

# సిపిఐ జాతీయ కార్యదర్శి పల్లా వెంకటరెడ్డికి సన్మానం



ప్రజాపక్షం/ ఖమ్మం : సిపిఐ జాతీయ కార్యదర్శిగా ఎన్నికై తొలిసారి ఖమ్మం వచ్చిన సిపిఐ నాయకులు పల్లా వెంకటరెడ్డిని భారత కమ్యూనిస్టు పార్టీ ఖమ్మం జిల్లా సమితి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. చండీఘర్‌లో గత నెల 21 నుంచి 25 వరకు జరిగిన జాతీయ మహాసభల్లో పల్లా వెంకటరెడ్డి జాతీయ కార్యదర్శిగా ఎన్నికయ్యారు. శాసన సభ్యునిగా, సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శిగా, జాతీయ కార్యవర్గ సభ్యులుగా గతంలో పల్లా వెంకటరెడ్డి పనిచేశారు. సన్మానించిన వారిలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బాగం హేమంతరావు, జాతీయ సమితి సభ్యులు ఎస్‌కె సాబీర్‌పాషా, రాష్ట్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్ మహ్మద్ మౌలానా, సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్, సిపిఐ సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్ రెడ్డి, రాష్ట్ర సమితి సభ్యులు యర్రాబాబు, ఎస్‌కె జానిమియా, ముత్యాల సత్యనారాయణ, కల్లూరి వెంకటేశ్వరరావు, ఏపూరి లతాదేవి, కొండపర్తి గోవిందరావు, సిద్ధినేని కర్ణకుమార్, బిజి క్లైమెంట్, అజ్మీర రామ్మూర్తి, శ్రీనివాస్, మున్నా లక్ష్మి కుమారి, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# 'జూలూరుపాడు'లో ఒంటరిగా పోటీ

**సిపిఐ జిల్లా సమితి సభ్యులు గుండెపిన్ని వెంకటేశ్వర్లు**



ప్రజాపక్షం/జూలూరుపాడు:స్థానిక సంస్థల ఎన్నికల్లో సిపిఐ అభ్యర్థుల గెలుపునకు కృషి చేయాలని సిపిఐ జిల్లా సమితి సభ్యులు గుండె పిన్ని వెంకటేశ్వర్లు అన్నారు. ఆదివారం జూలూరుపాడులో మండల కౌన్సిల్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ త్వరలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో సిపిఐ అభ్యర్థుల గెలుపుకు కృషి చేయాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం మండలంలో ప్రజల పక్షాన సిపిఐ నిలబడి పరిష్కారం కోసం పోరాడుతుందని, పార్టీ శ్రేణులు అభ్యర్థుల గెలుపుకు కృషి చేయాలని కోరారు. మండలంలో అన్ని ఎంపీటీసీ స్థానాల్లో ఒంటరిగా పోటీ చేస్తామని, జెడ్‌పిటిసి స్థానానికి కూడా పోటీ చేస్తామని తెలిపారు. కలిసొచ్చే పార్టీల పొత్తుల అవగాహనతో ముందుకు వెళ్తామన్నారు. డిసెంబర్‌లో సిపిఐ ఆవిర్భవించి వంద సంవత్సరాల సందర్భంగా ఖమ్మంలో భారీ సభను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు ఎల్లంకి మధు, సిరిపురపు వెంకటేశ్వర్లు, గుండె పిన్ని, మధు, యాస రోశయ్య, వలమల్ల సామేలు, కిలారి ముత్యాలు, గుడిమెట్ల సీతయ్య, తూము కోటయ్య, చిమట ముత్తయ్య, కంపసాటి నాగేశ్వరారవు, కొండా వీరయ్య, బరగడ రమేష్, పాలెపు ప్రభాకర్, చీమకుర్తి సంతోష్, కొండల్, ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్‌కే చాంద్ పాషా తదితరులు పాల్గొన్నారు.

# పాలకుల మోసాలను గ్రహించండి

**ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి జంపాల రవీందర్**



ప్రజాపక్షం/ములుగుః స్థానిక సంస్థల ఎన్నికలలో కార్మిక వర్గం సత్తా చా టాలని ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి జంపాల రవీందర్ అన్నారు. ఏఐటియూసి వెంకటాపూర్ మండల కమిటీ సమావేశం బండి నర్సయ్య అధ్యక్షతన మండల కేంద్రంలోని స్థానిక యూనియన్ కార్యాలయంలో ఆదివారం నిర్వహించారు. ముఖ్య అతిధిగా ఏఐటి యూసి జిల్లా ప్రధాన కార్యదర్శి జంపాల రవీందర్ హాజరై మాట్లాడుతూ పాలకుల మోసాలను కార్మికులు గ్రహించి గుణపాఠం చెప్పాలంటే సమరశీల ఉద్యమాలకు సిద్ధం కావాలని, అందులో భాగంగా ప్రస్తుతం జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో కార్మిక వర్గం సత్తా చాటాలని పిలుపునిచ్చారు. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైనందున వెంటనే స్పందించి వంట కార్మి కులకు కనీస వేతనాలు రూ.10వేలు చెల్లించాలని, స్కీం వర్కర్స్ అందరిని రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు. హమాలీ కార్మికులకు సమగ్ర సంక్షేమ చట్టం చేయాలని, భవననిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డు, ప్రయివేట్ పరం చేసారని వెంటనే ఉపసంహరించు కోవాలని, కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్, థర్డ్ పార్టీ కార్మికులు అందరికి కనీస వేతనాలు రూ.26వేలు చెల్లించాలని డిమాండ్‌చేశారు. స్కావెంజర్స్ వేతనాలు నేరుగా వారి ఖాతాల్లో జమ చేయాలని డిమాండ్ చేశారు. ఈ మహాసభలో బండి నర్సయ్య, కొక్కుల రాజేందర్, గాలి సమ్మయ్య, తోట సంపత్, గుర్రం రమేష్, జనగాం శోభ, సారయ్య, నవీన్, మధుకర్, సమ్మయ్య, పోషాలు, సామల దేవేందర్, వేణు, చిన్న మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

# గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

**ఎన్నికల్లో సిపిఐ సత్తా చాటుదాం**

**సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు నల్పరాజు రామలింగయ్య**




ప్రజాపక్షం/చండూరుః త్వరలో జరుగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో సిపిఐ సత్తా చాటేందుకు గెలుపే లక్ష్యంగా సైనికుల్లా కష్టపడి పనిచేయాలని పార్టీ శ్రేణులకు సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు నల్పరాజు రామలింగయ్య పిలుపునిచ్చారు. ఆదివారం చండూరు మండల కేంద్రంలోని సిపిఐ కార్యాలయం మాధగోని నర్సింహ్మా భవనపంలో నిర్వహించిన మండల పార్టీ కార్యవర్గ సభ్యుల సమావేశానికి రామలింగయ్య ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడుతూ చండూరు మండలంలో భారత కమ్యూనిస్టు పార్టీ బలమైన పార్టీ అని అన్నారు. మండలంలో బలమున్న గ్రామాలలో పోటీ చేయుటకు పార్టీ శ్రేణులు సిద్ధంగా ఉండాలని అన్నారు. కాంగ్రెస్ తో పొత్తు ఉన్న లేకున్న ఎంపిటీసి ,సర్పంచ్ లుగా ఒంటరిగా పోటీ చేయుటకు సిద్ధంగా ఉండాలని దిశానిర్దేశం చేశారు. నిత్యం పేద ప్రజల సమస్యల పరిష్కారం కోసం పని చేస్తున్న సిపిఐని గెలిపించుటకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు. సిపిఐ మండల సహాయ కార్యదర్శి పల్లె యాదయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో సిపిఐ చండూరు మండల కార్యదర్శి నల్పరాజు సతీష్ కుమార్, మండల పార్టీ సహాయ కార్యదర్శి బొడ్డు వెంకటేశ్వర్లు, పార్టీ జిల్లా సమితి సభ్యులు తిప్పర్తి రాములు , మండల పార్టీ కార్యవర్గ సభ్యులు బరిగెల వెంకటేష్, కర్నాటి వెంకటేశం , దోటి వెంకన్న, బండమీది వెంకన్న , సిహెచ్ ఊషయ్య , గంట రమేష్ , ఇరిగి సంజీవ తదితరులు పాల్గొన్నారు.



# స్థానికం REGIONAL NEWS

కరీంనగర్, మెదక్ ఆదిలాబాద్, నిజామాబాద్

## హరీష్ రావును కలిసిన నర్సాపూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ అశోక్ గౌడ్



**ప్రజాపక్షం/నర్సాపూర్:**హైదరాబాద్‌లోని సిద్దిపేట ఎమ్మెల్యే, మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు నివాసానికి వెళ్లి ఆదివారం నర్సాపూర్ మాజీ మున్సిపల్ చైర్మన్ అశోక్ గౌడ్, హరీష్ రావును మర్యాదపూర్వకంగా కలిశారు. నర్సాపూర్ మున్సిపాలిటీకి 15 కోట్లు మంజూరు చేయించేలా కృషిచేసిన హరీష్ రావుకు, అశోక్ గౌడ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్ర గౌడ్, శివంపేట మాజీ ఎంపీపీ హరికృష్ణ, శివంపేట బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు రమణ గౌడ్, నాయకులు మల్లేష్ గౌడ్, సైఫ్ అలీ ఉన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



**ప్రజాపక్షం/ఎడపల్లి:**ఎడపల్లి మండలం జాన్కంపేట్ వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఎడపల్లి గ్రామంలో ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆదివారం సొసైటీ సెక్రెటరి గంగారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా సెక్రెటరీ మాట్లాడుతూ.. జిల్లా కలెక్టర్, డిసిఓ ల సూచనల మేరకు 17కంటే తక్కువ తేమ శాతం ఉండే విధంగా తూర్పార పెట్టి నాణ్యమైన వడ్లను కొనుగోలు కేంద్రాలకు తీసుక రావాలని రైతులను కోరారు. ప్రభుత్వం నిర్ణయించిన ఏ గ్రేడ్ ధాన్యానికి రూ. 2389 లు, అలాగే బి గ్రేడ్ ధాన్యానికి రూ. 2369 లు మద్దతు ధర పొందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు, సొసైటీ సిబ్బంది ప్రవీణ్, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## గడ్డం వెంకటస్వామి 96వ జయంతిలో మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి




**ప్రజాపక్షం/నర్సాపూర్:**హైదరాబాద్ లోని రవీంద్ర భారతి లో మాజీ కేంద్రమంత్రి స్వర్గీయ గడ్డం వెంకటస్వామి 96వ జయంతిని ఆదివారం నిర్వహించగా, ఈ జయంతి వేడుకలకు మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు, మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ లు హాజరై, మాజీ కేంద్రమంత్రి స్వర్గీయ గడ్డం వెంకటస్వామి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు.

**మందమర్రి:**మందమర్రి పట్టతరణంలో స్వర్గీయ మాజీ కేంద్ర మంత్రి



గడ్డం వెంకటస్వామి '(కాక) 96వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి, పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీ కృష్ణ అదేశాల మేరకు ఈ కార్యక్రమం జరిగింది. నాయకులు కాక చిత్రపటానికి పూలమాల వేసి, కేక్‌కట్ చేసి, అన్నదానం చేశారు. ఈ సందర్భంగా నోముల పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఉపేందర్ గౌడ్ ,ఉమ్మడి జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి సోతుకు సుదర్శన్, జిల్లా కంగ్రెస్ ఉపాధ్యాక్షులు పుల్లూరి లక్ష్మ ణ్, పైడిమల్ల నర్సింగుతో పాటు పలువురు మాట్లాడుతూ పేదల అభివబ్రుద్ధికి, కార్మిక సంక్షేమానికి కాక చేసిన సేవలు చిరస్మరణీయమని తెలిపారు. సింగరేణి సంస్థను కాపాడిన నాయకుడు కాక అని, కార్మికులకు పెన్షన్ పథకం అందించిన ఘటన ఆయనదేనని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడి జమీల్, మంద తిరుమల్, ఎండి సుకూర్, కనకం రాజు, ఆకారం రమేష్, బూడిద శంకర్, సట్ల సంతోష్, రాచర్ల గణేష్, ఎర్ర రాజు, మాయ తిరుపతి, బండి శంకర్ గౌడ్, జమాల్ పూరి నరోజి, శ్రీనివాసరావు, లక్ష్మ ణ్‌రెడ్డి, ఐలయ్య, శంకరయ్య, జావీద్, నరసయ్య, సదానందం, లింగయ్య, చంద్రకాంత్, లక్ష్మ ణ్, వేణు, సురేందర్, రవికిరణ్, శశి, శివరామకృష్ణ, షరీఫ్,తదితరులు పాల్గొన్నారు.

## బతుకమ్మ వేడుకల్లో విషాదం..

**ప్రజాపక్షం/బైంసా:**నవ వధువు అత్తగారి ఇంట్లో తొలి బతుకమ్మ వేడుకలను వైభవోపేతంగా జరుపుకోవాలని కలలు కన్నది.అందుకు అనుగుణంగానే శనివారం రాత్రి గ్రామంలో జరిగిన వేడుకల్లో తోటి మహిళలతో జోరుగా..హుషారుగా ఆడిపాడింది.అంతలోనే తీవ్రమైన తల నొప్పి బారిన పడి బాధ పడింది.దీంతో మధ్యలోనే ఆట,పాటలను ఆపివేసి ఇంటికి పయనమైంది.ఇంటికి వెళ్లగానే తీవ్ర అస్వస్థత చెంది విలవిలలాడిపోయింది.ఇది గమనించిన కుటుంబీకులు అక్కడి ప్రైవేట్ వైద్యుడి ద్వారా ప్రథమ చికిత్సలు నిర్వహింప చేశారు.అయినప్పటికి ఎంత మాత్రం ఆరోగ్యం కుదుటపడకపోవడంతో హూటాహూటిన బైంసాలోని ఒక ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు.అక్కడ చికిత్స అందించే లోపే నవ వధువు మృతి చెందింది.ఈ విషాదఘటన బైంసా మండలంలోని వానల్పాడ్ గ్రామంలో శనివారం రాత్రి చోటు చేసుకుంది.ఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి.నర్సాపూర్ జి,మండలంలోని గొల్లమాడ గ్రామానికి చెందిన రుషితకు బైంసా మండలంలోని వానల్పాడ్ గ్రామానికి చెందిన వాటోలి రాజుతో మేలో వివాహం జరిగింది.చిన్నపాటి ఆరోగ్యపు సమస్యలతో నున్న రుషిత శనివారం గ్రామంలో జరిగిన బతుకమ్మ వేడుకల్లో పాల్గొంది.రాత్రి 7 గంటల నుంచి గ్రామంలో ప్రారంభమైన వేడుకల్లో తో టి మహిళలతో బతుకమ్మ ఆట,పాటలను ఆడింది.ఇదే సమయంలో తలనొప్పి బారిన పడిన సదరు నవ వధువు ఆట,పాటలను ఆపివేసి ఇంటికి వెళ్లింది.అక్కడికి వెళ్లగానే తలనొప్పి అధికమవ్వడంతో తీవ్రంగా అస్వస్థత చెందింది.దీంతో కుటుంబీకులు వానల్పాడ్ గ్రామంలోని ఒకి ప్రైవేట్ వైద్యునికి చూపించి చికిత్సలు నిర్వహింపచేశారు.అయినప్పటికి ఆరోగ్యం ఎంత మాత్రం కుదుటపడ లేదు.దీంతో అక్కడి ప్రైవేట్ వైద్యుని సలహా మేకరు బాధితురాలిని హుటాహూటిన బైంసాలోని ఒక ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు.చికిత్సలు అందించే లోపే నవ వదువు మృత్యువాత పడింది.

## దశదినకర్మకు హాజరైన మైనంపల్లి రోహిత్, హన్మంతరావు

**ప్రజాపక్షం/మనోహరాబాద్:**రాష్ట్ర సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షులు, మనోహరాబాద్ తాజా మాజీ సర్పంచ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు చిట్కుల మహిపాల్ రెడ్డి మాతృమూర్తి ఇటీవల మృతి చెందింది. ఆమె యొక్క దశదినకర్మ మండల కేంద్రమైన మనోహరాబాద్ శుభం గార్డెన్స్‌లో ఆదివారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు, మల్కాజ్గిరి మాజీ శాసనసభ్యులు మైనంపల్లి హనుమంతరావు లు హాజరై చిట్కుల లక్ష్మీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. కాంగ్రెస్ సీనియర్ నాయకులు , మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ,మద్దూరి నాగరాజ్ గౌడ్, మండల మైనారిటీ అధ్యక్షులు సొసైటీ డైరెక్టర్ జావిద్ పాషా, రాష్ట్ర సర్పంచుల ఫోరం మాజీ ఉపాధ్యక్షులు, బిజెపి సీనియర్ నాయకులు,జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు గౌరవరం జగన్ గౌడ్ లతోపాటు పార్టీలకు అతీతంగా మనోహరాబాద్, తూప్రాన్ మండలాలకు చెందిన మాజీ సర్పంచులు, మాజీ ఉపసర్పంచులు, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, సీఎంఆర్ అభిమానులు, యువకులు, మహిళా మండల సభ్యులు, పారిశుద్ధ్య కార్మికులు, సుమారు 2000 మందికి పైగా హాజరైనారు.

# 'స్థానిక' ఎన్నికల్లో పారదర్శకత ముఖ్యం

ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి





**ప్రజాపక్షం/ఎడపల్లి:**రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరపున అభ్యర్థుల ఎంపిక అత్యంత పారదర్శకంగా ఉండాలని బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి స్పష్టం చేశారు. స్థానిక ఎన్నికల్లో పార్టీ విజయావకాశాలను మెరుగు పర్చడానికి సరైన అభ్యర్థులను ఎన్నుకోవడానికి ఈ పారదర్శకత కీలకం అన్నారు. ఆదివారం ఎడపల్లి మండల కేంద్రంలో స్థానిక ఎన్నికలకు సంబంధించిన సన్నాహక సమీక్షా సమావేశాన్ని ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి నిర్వహించారు. ఈ సమావేశంలో రాబోయే ఎంపిటిసి, జెడ్పిటిసి, సర్పంచ్ ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై మండల నాయకులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ.. పార్టీ కోసం కష్టపడే వారికి, ప్రజల్లో మంచి పేరున్న వారికి, నిస్వార్థంగా సేవ చేయడానికి సిద్ధంగా ఉన్న వారికే టికెట్లు కేటాయించడం జరుగుతుందని, ఎంపిక ప్రక్రియలో ఎటువంటి లోపాలు, పక్షపాతం లేకుండా చూడాలని పారదర్శకమైన ఎంపికే ఆర్టీకి విజయాన్ని చేకూరుస్తుందని తెలిపారు. అభ్యర్థుల ఎంపిక, ప్రచార వ్యూహాలపై ఈ సందర్భంగా విస్తృతంగా చర్చించారు. నాయకులంతా ఐక్యమత్యంతో పనిచేసి, పార్టీ అభ్యర్థుల విజయం కోసం కృషి చేయాలని ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి వారికి సూచించారు. ఈ సమావేశంలో ఎడపల్లి మండల అధ్యక్షుడు పులి శ్రీనివాస్‌తో పాటు మండల స్థాయిలోని కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**ప్రజలు ఆధ్యాత్మిక భావన పెంపొందించుకోవాలి**

ప్రజలు ఆధ్యాత్మిక భావన పెంపొందించుకొని, సేవా కార్యక్రమాలు నిర్వహించాలని బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం ఎడపల్లి మండల కేంద్రంలోని సాయిబాబా ఆలయంలో 15వ వార్షికోత్సవ వేడుకల ముగింపు సందర్భంగా ఆయన ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ నిర్వహకులు వెంకటేశ్వర శర్మ సామాజిక అధ్యాత్మిక సేవలను ఆయన కొనియాడారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వహకులు వెంకటేశ్వర శర్మ కొంత మంది భక్తులకు ఎమ్మెల్యే చేతుల మీదుగా కుట్టు మిషన్లు అందచేశారు. వీటితో పాటు వర్డ్ సంస్థ నిర్వహకులు ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి చేతుల మీదుగా నిరుపేదలకు నిత్యావసర సరుకులు అందచేశారు. ఎడపల్లి మండల కేంద్రంలోని సాయిబాబా ఆలయం 15వ వార్షికోత్సవ వేడుకలను ఆలయ నిర్వహకులు వెంకటేశ్వర శర్మ ఘనంగా నిర్వహించారు. గత రెండు రోజులుగా కొనసాగుతున్న ఆలయ వార్షికోత్సవాలు ఆదివారంతో ముగిశాయి. ఈ మేరకు ఆలయంలో ప్రత్యేక పూజలు, అర్చనలు, అభిషేకాలు, అన్నదాన కార్యక్రమాలు ప్రతిరోజు ఘనంగా నిర్వహించారు. వార్షికోత్సవ వేడుకల్లో భాగంగా భజన కార్యక్రమాలు, సాంస్కృతిక పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ వ్యవస్థాపకులు వెంకటేశ్వర శర్మ మాట్లాడుతూ.. వార్షికోత్సవాల్లో పాల్గొన్న భక్త జనానికి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేశారు. బాబాకృప ప్రతి ఒక్కరిపై ఉండాలని ఆయన కోరారు. అనంతరం ఎమ్మెల్యే ను ఆలయ నిర్వహకులు వెంకటేశ్వర శర్మ శాలువాతో సన్మానించి, సాయిబాబా చిత్రపటం అందచేసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి, మండల అధ్యక్షులు పులి శ్రీనివాస్, గ్రామ మాజీ సర్పంచ్ లు శంకర్ నాయుడు, ఎల్లయ్య యాదవ్, జిల్లా ఎస్‌సి సెల్ అధ్యక్షులు ఈరంటి లింగం, మార్కెట్ కమిటీ డైరెక్టర్ బొబ్బిలి శ్రీనివాస్, గ్రామస్తులు, మహిళలు పాల్గొన్నారు.

## ఎన్నికల ముందు బలపడుతున్న కాంగ్రెస్

### వివిధ పార్టీల నుండి కాంగ్రెస్‌లో ప్రారంభమైన వలసలు



**ప్రజాపక్షం/ముధోల్ :**గత బిఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేయని కొన్ని పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తూ ప్రజల్లోకి ముందుకెళ్తోంది.ముఖ్యంగా నిరుపేదలకు ప్రధాన సమస్య అయిన రేషన్ కార్డుల పంపిణీ ప్రక్రియను నిరంతరం చేసి నిరుపేదలకు బాసటగా నిలుస్తోంది.దాంతో పాటు ఇప్పుడు ముఖ్యంగా గూడు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్ల ద్వారా వారి కలను నెరవేర్చడం లో దిశా నిర్దేశంతో ముందుకెళ్తున్నారు.ఇందిరమ్మ ఇల్లులు కట్టుకుంటున్న లబ్ధిదారులకు బిల్లులు తొందరగా పడితే కాంగ్రెస్ పార్టీ ఇది మరింత శుభపరిణామమే.దీనికి సైతం కృతనిశ్చయంతో పని చేస్తోంది.ఇక స్థానిక ఎన్నికలతో పాటు అన్ని రంగాల్లో బీసీ లకు 42 శాతం రిజర్వేషన్ కల్పించడం కాంగ్రెస్ పార్టీకి బూస్ట్ లాంటి విషయమేననాలి.ప్రభుత్వం అనుకున్న దాని ప్రకారం హై కోర్టు నిర్ణయం సానుకూలంగా వచ్చినట్లయితే ప్రతిపక్షాలకు ఇది చేదు వార్తే.ఇప్పటికే గ్రామ గ్రామాన పార్టీని బలోపేతం చేయడంతో ప్రజాప్రతినిధులు,పార్టీ ఇంచార్జ్‌లు ముక్త కంఠంతో పనిచేస్తున్నారు.దాంతో పాటుముధోల్ మండలంలోని పలు గ్రామాల నాయకులు ఇతర పార్టీల నుండి కాంగ్రెస్ గూటికి పెద్ద ఎత్తున చేరుతున్నారు.రెండు రోజుల క్రితం మండలంలోని అష్టా గ్రామానికి బీజేపీ పార్టీ ముఖ్య నాయకుడు లోలం మురళి,100 మంది కార్యకర్తలతో కాంగ్రెస్ సీనియర్ నాయకులైన రావుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే నారాయణ రావు పటేల్ సమక్షంల్ల కాంగ్రెస్‌లో చేరారు.వారిని పార్టీలో సాదరంగా ఆహ్వానిస్తూ నారాయణ రావు పటేల్ కాంగ్రెస్ కండువా కప్పి కాంగ్రెస్ గూటికి ఇంత పెద్ద సంఖ్యలో నాయకులు,కార్యకర్తలు చేరడం పార్టీ బలోపేతానికి ఇది నిదర్శనమని మాజీ ఎమ్మెల్యే అన్నారు.స్థానిక ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా అందరూ ఏకతాటిపై ఉంటూ పార్టీ కోసం కష్టపడాలని కోరారు.కష్టపడిన ప్రతి కార్యకర్తకు పార్టీ అండగా ఉంటుందని హామీనిచ్చారు.

## రోడ్లపై నల్లమట్టితో నానా అవస్థలు

### ప్రమాదాల బారిన వాహనదారులు



**ప్రజాపక్షం/ఎడపల్లి:**అది జాతీయ రహదారి.. ఆ రహదారిపై నిత్యం వందల సంఖ్యలో వాహ నాలు ప్రయాణాలు కొనసాగిస్తుంటాయి. అలాంటి రోడ్లపై వాహనదారులకు ఇబ్బందులు కలిగే వి ధంగా నల్లమట్టి కుప్పలు పడటంతో తీవ్ర ప్రమాదాలు చోటుచేసుకునే అవకాశముంది. ఇది నిజామాబాద్ బోధన్ మధ్య గల రహదారిపై నిర్లక్ష్యానికి నిలువుటద్దం, పంట నూర్పిడి చేసిన యంత్రాలు, ట్రాక్టర్ల నుంచి పడిన నల్లమట్టి కారణంగా రోడ్లపై వాహనదారులు నానా అవస్థలు పడుతున్నారు. పంట పొలాల్లో వరి పంటలను నూర్పిడి చేసిన యంత్రాలు నూర్పిడిని ముగించుకొని రోడ్లపైకి రావడంతో టైర్లకు అంటుకున్న నల్లమట్టి రోడ్లపై పడి ప్రమాదాలకు నిలయంగా మారుతుందని వాహనదారులు పేర్కొంటున్నారు. ఎడపల్లి మండలంలోని ఆయా గ్రామాల్లో ఇటీవల పంట చేతికి రావడంతో వరికోతలు ప్రారంభించారు. వరికోత యంత్రాలతో ప్రతిరోజు వందలాది ఎకరాల్లో కోతలను చేపడుతున్నారు రైతులు. ఈ క్రమంలో వరి కోతలు ముగించుకొని రోడ్లపైకి ట్రాక్టర్లు, యంత్రాలు రావడంతో వాటి టైర్లకు అంటుకున్న పెద్ద పెద్ద మట్టి పెల్లలు రోడ్లపై పడగా ద్విచక్ర వాహనాలు అదుపు తప్పి వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారు. ఇలాంటి సమయంలో వర్షం కారణంగా బురద అయ్యే ప్రమాదముందని వాహనదారులు జారిపడి ప్రమాదాల బారిన పడతారని పలువురు వాహనదారులు తీవ్ర విమర్శలు వ్యక్తం చేస్తున్నారు. దీనిపై సంబంధిత శాఖ అధికారులు పట్టించుకోవడం లేదనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

## 'ఆర్యవైశ్యుల ఐక్యతే'లక్ష్యం

### నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ



**ప్రజాపక్షం/నిజామాబాద్ :**ఆర్యవైశ్యులు ఏ రాజకీయ పార్టీలలో ఉన్నప్పటికీ ముఖ్య లక్ష్యం ఆర్యవైశ్యుల ఐక్యత అని అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ అన్నారు. జిల్లా కేంద్రంలోని కిషన్ గంజ్‌లో ఆదివారం పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో దసరా సందర్భంగా ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ హాజరై మాట్లాడారు. మాజీ మున్సిపల్ చైర్మన్ దేవేందర్‌గుప్తా ఆర్యవైశ్య సంఘం అభివృద్ధి కోసం నిరంతరంగా కృషి చేస్తున్నారని ప్రశంసించారు. నేటి తరం ఆర్యవైశ్యులు ఆయనను ఆదర్శంగా తీసుకుని పార్టీలకతీతంగా సంఘ అభివృద్ధి కోసం ముందుకు రా వాలని పిలుపునిచ్చారు. రాబోయే దసరా వరకు అందరిలోని దుర్గుణాలు తొలగిపోవాలని సుఖసంతోషాలతో గడవాలని ఆకాంక్షిస్తున్నామన్నారు. ఆర్యవైశ్యులు ఏ రాజకీయ పార్టీలలో ఉన్నప్పటికీ ముఖ్య లక్ష్యం ఆర్యవైశ్యుల ఐక్యత, అభివృద్ధి కావాలని ఎమ్మెల్యే అన్నారు. పార్టీలకతీతంగా మనమందరం కలిసికట్టుగా పని చేస్తే రాష్ట్రంలోనే పట్టణ ఆ ర్యవైశ్య సంఘం ముందుండే సేవలందిస్తుందన్నా రు. ప్రభుత్వ సంబంధం లేకపోయినా తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఆర్యవైశ్య సంఘానికి అందిస్తానని భరోసానిచ్చారు. కార్యక్రమంలో మాజీ ము న్సిపల్ చైర్మన్ ముక్కా దేవేందర్‌గుప్తా, పట్టణ ఆర్య వైశ్య సంఘం అధ్యక్షుడు ధన్‌పాల్ శ్రీనివాస్‌గుప్తా, ప్రధాన కార్యదర్శి ప్రభాకర్‌గుప్తా, నాగరాజుగుప్తా, రమేష్‌గుప్తా,రాజుగుప్తా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించామన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల దృష్ట్యా ప్రజావాణి రద్దు

### జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య



**ప్రజాపక్షం/ సంగారెడ్డి :** స్థానిక సంస్థల ఎన్నికలు 2025 జెడ్పిటిసి, ఎంపిటిసి, గ్రా మ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో ప్రజావాణి కార్యక్రమం రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య తెలిపారు. జిల్లాలో జరగను న్న జెడ్పిటిసి, ఎంపిటిసి గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో ప్రతి వారం నిర్వహించే ప్రజావాణి కా ర్యక్రమాన్ని తాత్కాలికంగా రద్దు చేసినట్లు కలెక్టర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రాష్ట్ర ఎన్కికల సంఘం స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ ప్రకటించడంతో మోడల్ కోడ్ ఆఫ్ క ండక్ట్ (ఎంసిసి) అమల్లోకి వచ్చినందున ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు. ఎన్నికల ప్రక్రియ పూర్తయిన అనంత రం యాథావిదిగా ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించడం జరగుతుందని తెలియజేశారు. ఇట్టి విషయాన్ని ప్రజలు గ మనించి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమానికి వచ్చిఅసౌకర్యానికి గురికాకుడదని కలెక్టర్ సూచించారు.

**రెండవ సాదరణ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో సహాయక కేంద్రం ఏర్పాటు**

రెండవ సాదారణ పంచాయతీ ఎన్నికల నిర్వహణలో భాగంగా సంగారెడ్డి జిల్లా జడ్పీ కార్యాలయ భవన సముదాయంలో ప్రత్యేక సహాయక కేంద్రం (హెల్ప్ లైన్) ఏర్పాటు చేయబడినట్లు జిల్లా ఎన్నికల అధికారి ,కలెక్టర్ పి.ప్రావీణ్య ఒక ప్రకటనలో తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియలో జిల్లా ప్రజా పరిషత్ (జెడ్పిటీసీ) మండల ప్ర జా పరిషత్ (ఎంపిటీసీ) ఎన్నికల నేఫథ్యంలో నామినేషన్లు ,పరిశీలన ,ఉపసంహరణ, అభ్యర్థుల , తుది జాబితా ,, పోలింగ్ కేంద్రాలు ,పోలింగ్ ,పోస్టల్ బ్యాలెట్ ,ఇతర ఎ న్నికల సంబందిత విషయాలపై సమాచారం పిర్యాదులు దరఖాస్తులు స్వీకరణ కొరకు ఈ కేంద్రం ఏర్పాటు చేయబడిందని తెలిపారు. హెల్ప్ లైన్ నంబర్ 8125352721ద్వార 24 x7 సహాయక సేవలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి, ప్రస్తుతం అమలులో ఉందని ఉల్లంఘనకు సంబందించిన వివరాలు పై నంబర్ ద్వారా తెలియజేయవచ్చని సమాచారం ఇచ్చిన వారి వివరాలు ఉంచబడతాయని కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లా ప్రజలు ఎన్నికల నిర్వహణ పిర్యాదులు సమాచారానికి సంబందించి సహయక కేంద్రాన్ని సంప్రదించవచ్చని తెలిపారు.

## నిర్మల్ సోయా రైతుల ఆగ్రహం..

### మద్దతు ధర మాయం,దళారుల దోపిడీకి బలవుతోన్న రైతన్న..



**ప్రజాపక్షం/నిర్మల్ :**నిర్మల్ జిల్లాలో వర్షాకాలంలో సాగు చేసిన సోయా పంట కోత దశకు చేరుకోవడంతో,రైతుల్లో తీవ్ర ఆందోళన నెలకొంది.తమ పంటకు కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన కనీస మద్దతు ధర (ఎంఎస్‌పి) రూ.5380 లభిస్తుందా లేదా అనే సందిగ్ధత వారిని వేధిస్తోంది.ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల ఏర్పాటుపై రాష్ట్ర ప్రభుత్వం నుండి ఇప్పటికీ స్పష్టత రాకపోవడమే ఈ అనిశ్చితికి ప్రధాన కారణం,ప్రతికూల వాతావరణం,దిగుబడి భారీ పతనం ఈ వానాకాలంలో కురిసిన అధిక వర్షాలు,ప్రతికూల వాతావరణ పరిస్థితులు సోయా పంటపై తీవ్ర ప్రభావం చూపాయి.దీని కారణంగా ఈసారి దిగుబడులు గణనీయంగా తగ్గుతాయని రైతులు పేర్కొంటున్నారు.గతంలో ఎకరాకు 6నుండి 8 క్వింటాళ్లు పండిన చోట,ఇప్పుడు అది కేవలం 3 నుంచి 4 క్వింటాళ్లకు పరిమితం అయ్యే అవకాశం ఉందని రైతులు ఆందోళన చెందుతున్నారు.నిర్మల్ జిల్లాలో ఈ సీజన్‌లో 1.20 లక్షల ఎకరాల్లో సోయా సాగు జరిగింది.కొనుగోలు కేంద్రాలపై ప్రభుత్వ జాప్యం ప్రస్తుతం కోతకు వస్తున్న సోయా పంటను ప్రభుత్వమే కొనుగోలు చేయవలసి ఉన్నా,మార్క్‌ఫెడ్ ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాల ఏర్పాటుపై ప్రభుత్వం ఇంకా గ్రీన్ సిగ్నల్ ఇవ్వలేదు.జిల్లా మార్కెట్ కమిటీల పరిధిలో ఎనిమిది కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపినా, ఆమోదం లభించలేదు.ఈ పాలనాపరమైన జాప్యం కారణంగా ,ప్రభుత్వ కొనుగోళ్లు ఉంటాయా లేదా అనే అనుమానం రైతులను ఆయోమయానికి గురిచేస్తోంది.ప్రైవేట్ దళారుల దోపిడీ ప్రమాదం ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు కాకపోతే,రైతులు తమ పంటను ప్రైవేట్ దళారులకు తక్కువ ధరకే విక్రయించవలసి వస్తుంది.ప్రస్తుతం దళారులు సుమారు .రూ.4500 చొప్పున కొనుగోలు చేస్తున్నారు.అంతేకాక,వర్షాల కారణంగా పంట నాణ్యత తగ్గిందనే సాకుతో దళారులు ధరను మరింతగా తగ్గించి కొనుగోలు చేసే ప్రమాదం ఉంది.మద్దతు ధర రూ.5380 ఉన్నప్పటికీ,రైతులు మార్కెట్‌లో దాదాపు రూ.880 నష్టపోయే పరిస్థితి ఉంది.రాజకీయ విజ్ఞప్తులు,చర్యలు శ్యానం జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు,కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జులు కొ నుగోలు కేంద్రాలను త్వరగా ఏర్పాటు చేయాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రికిమొరపెట్టుకున్నారు.అయినప్పటికీ,ఈ దిశగా ఎలాంటి చర్యలు చేపట్టకపోవడంపై జిల్లాలోని సోయా రైతులు తీవ్ర ఆ ందోళన.

**రైతుల ప్రధాన డిమాండ్ ..**

ప్రభుత్వం వెంటనే కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలి లేదా ప్రైవేట్ దళారులు మద్దతు ధర కంటే తక్కువకు కొనుగోలు చేయకుండా నియంత్రణ చర్యలు చేపట్టాలి.జిల్లాలోని సారంగాపూర్,దిల్వార్పూర్,కుంటాల, కుబీర్, తానూర్,మామడ,ముధోల్,బాసర్,లోకేశ్వరం వంటి మండలాల్లో రైతులు తమ పంటను ఆరబెట్టేందుకు సిద్ధమవుతున్నారు.ఈ క్లిష్ట సమయంలో ప్రభుత్వం తక్షణమే జోక్యం చేసుకుంటేనే రైతులకు మేలు జరుగుతుందని రైతులు కోరుతున్నారు.ప్రభుత్వం వెంటనే స్పందించి,రైతుల సంక్షోభాన్ని పరిష్కరిస్తుందా,లేదా అనేది వేచి చూడాలి.

## మంజీరా ప్రవాహంతో ఏడుపాయల ఆలయానికి భారీ నష్టం



**ప్రజాపక్షం/పాపన్నపేట:**మంజీరా నది ప్రవాహంతో ఏడుపాయల అమ్మ వారి ఆలయానికి నష్టం మిగిల్చింది. రాష్ట్రంలో ప్రసిద్ధి చెందిన పుణ్యక్షేత్రమైన పాపన్నపేట మండలం ఏడుపాయల వనదుర్గా మాత ఆలయం చెంత ఎన్నడూ లేని విధంగా ఈసారి వరద ఉధృతి విపరీతంగా కొనసాగింది. 2016 తర్వాత ఈసారి రికార్డు స్థాయిలో 50 రోజుల పాటు ఆలయాన్ని భారీ వరదలు రావడంతో అధికారులు తాత్కాలికంగా మూసివేశారు. రాజగోపురంలో అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని ఏర్పాటు చేసి భక్తులకు వన దుర్గమ్మ దర్శనం కల్పించారు. వరద ఉధృతి విపరీతంగా ఉండటంతో వనదుర్గమ్మ ప్రధాన ఆలయం ముందున్న ఏడు పాయల్లో ఒకటైన నదీపాయ ఉధృతంగా ప్రవహించింది. దీంతో ప్రసాదం విక్రయ కేందం షెడ్డు, ఆలయం ముందు రేకులు వరద ప్రవాహంలో కొట్టుకుపోయాయి. అమ్మ వారి ప్రధాన ఆలయం మండపం గ్రిల్స్, జాలీలు, యాగశాల గ్రిల్స్, క్యూ లైన్ గ్రిల్స్, రేకులు, గ్రానైట్ బండలు, టైల్స్ పెద్ద ఎత్తున ధ్వంసమయ్యాయి. పైనుంచి వరద ప్రవాహంలో కొట్టుకు వచ్చిన వ్యర్థాలు, చెట్ల కొమ్మలు ఆలయం మండపం గ్రిల్స్ కు తట్టుకొని పేరుకుపోయాయి. ఆదివారం ఉదయం వరద ఉధృతి తగ్గుముఖం పట్టడంతో ఆలయ సిబ్బంది ఆలయంలోకి ప్రవేశించి వరద వల్ల ఏర్పడిన నష్టాన్ని పరిశీలించారు.



# స్థానికం
REGIONAL NEWS
కరీంనగర్, మెదక్ ఆదిలాబాద్, నిజామాబాద్

## మద్దతు ధర లేక మొక్కజొన్న రైతుల ఆందోళన



**ప్రజాపక్షం/మల్లాపూర్:** చేతికొచ్చిన మొక్కజొన్న పంటను అమ్ముకుందామంటే మార్కెట్లో మద్దతు ధరలు లేకపోవడంతో మొక్కజొన్న రైతులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారని భారతీయ కిసాన్ సెల్ మండలాధ్యక్షులు కళ్లెం మహిపాల్‌రెడ్డి అన్నారు.
మార్క్‌ఫెడ్ ధర ప్రభుత్వమే మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి రైతులను ఆదుకోవాల్సిన అవసరం ఉందని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అకాల వర్షాలతో చేతికందిన పంట చేజారి పోతుందని రైతులు దిగులు చెందుతున్నారని తక్షణమే ప్రభుత్వం స్పందించి మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించాలని కోరారు.

## మంత్రిని కలిసిన యాదవ సంఘం సభ్యులు



**ప్రజాపక్షం/గొల్లపల్లి :** జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలంలోని ఇస్రాజ్ పల్లి గ్రామానికి చెందిన శ్రీ మల్లికార్జున యాదవ సంఘం సభ్యులు ఆదివారం సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ని ధర్మపురి లోని క్యాంపు కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు . ఈ సందర్భంగా యాదవ సంఘం ప్రతినిధులు యాదవ సమాజ అభివృద్ధి, పశుపోషకుల సంక్షేమం, సంఘం చేపట్టబోయే అభివృద్ధి కార్యక్రమాలపై మంత్రి లక్ష్మణ్ కుమార్ కు వినతి పత్రం సమర్పించారు. సంఘ సభ్యులు ఇచ్చిన వినతులను మంత్రి శ్రద్ధగా విని వాటికి అనుకూలంగా అనుమతులు తెలిపినట్లు సంఘ సభ్యులు తెలిపారు.మంత్రి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ యాదవ సమాజ అభివృద్ధికి ప్రభుత్వం ఎల్లవేళలా అండగా ఉంటూ ఎల్లప్పుడూ సహకారం అందిస్తుందని యాదవ సంఘ సభ్యులకు భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో శ్రీ మల్లికార్జున యాదవ సంఘం అధ్యక్షులు అంకం పర్వతాలు ,తాజా మాజీ సర్పంచ్ చిర్ర గంగాధర్,తాజా మాజీ ఉప సర్పంచ్ కొండ వెంకటేశ్ గౌడ్ , కాంగ్రెస్ నాయకులు సాన రవీందర్ ,బైరం రవీందర్ యాదవ సంఘం సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

## భాధిత కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎంఎల్‌ఏ



**ప్రజాపక్షం/బెజ్జంకి:** మండల పరిధిలోని గూడెం, బేగంపేట, బెజ్జంకి, గ్రామాల్లో ఇటీవల మరణించిన భాధిత కుటుంబాలను ఆదివారం మాజీ ఎంఎల్ఏ రసమయి బాలకిషన్ పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. వీరి వెంట బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షులు పాకాల మహిపాల్ రెడ్డి, నాయకులు లక్ష్మణ్, తిరుపతి, శ్రీనివాస్ గుప్తా, తిరుపతి రెడ్డి, లక్ష్మారెడ్డి, శేఖర్ బాబు, పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## పలు కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే దాసరి



**ప్రజాపక్షం/పెద్దపల్లి:** పెద్దపల్లి నియోజకవర్గంలో పలు కారణాలతో మృతి చెందిన వారి కుటుంబాలను ఆదివారం రోజున మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి పరామర్శించారు.పెద్దపల్లి పట్టణానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు సంధి సంపత్ రెడ్డి కుమారుడు ఇటీవల అనారోగ్య కారణాలతో మృతి చెందగా వారి స్వగ్రామమైన ఓదెల మండలానికి కొమురె గ్రామంలో వారి కుటుంబాన్ని పరామర్శించి వారి కుటుంబానికి మనోధైర్యం కల్పించారు.మృతుని తండ్రి సంపత్ రెడ్డి తో మాట్లాడి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.అలాగే కాల్వ శ్రీరాంపూర్ మండలం వెన్నంపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు సత్యం, శ్రీనివాస్ తల్లి అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబాన్ని పరామర్శించి, ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, వారి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సంపత్, మాజీ ఎంపీటీసీ దేవేందర్, డాక్టర్ అజీజ్, చొప్పరి అన్వేష్, పలువురు బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## వ్యాయామ ఉపాధ్యాయుడికి దక్కిన అరుదైన గౌరవం

**ప్రజాపక్షం/సుల్తానాబాద్:** సుల్తానాబాద్ పట్టణంలోని స్థానిక ఇండియన్ పబ్లిక్ పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు బొల్లి సత్యనారాయణకు అరుదైన గౌరవం దక్కింది. జాతీయ ఉత్తమ వ్యాయామ ఉపాధ్యాయుడిగా బొల్లి సత్యనారాయణ అవార్డు అందుకున్నారు. ఆదివారం అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకుని కరీంనగర్ జిల్లా కేంద్రంలోని వాగేశ్వరి డిగ్రీ,పీజీ కళాశాలలో నిర్వహించిన గురుస్ స్టూడెం ట్స్, పేరెంట్స్ ఎడ్యుకేషనల్ సొసైటీ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించిన అవార్డుల కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయుడిగా జాతీయ, రాష్ట్రస్థాయి క్రీడాకారులను తయారు చేస్తూ విశిష్ట సేవలు అందించిన సుల్తానాబాద్ పట్టణంలోని ఇండియన్ పబ్లిక్ పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడుబొల్లి సత్యనారాయణ ను గురుస్ స్టూడెంట్స్, పేరెంట్స్ ఎడ్యుకేషనల్ సొసైటీ ఇండియా చైర్మన్,జాతీయ అధ్యక్షుడు గంగారపు మల్లేశం తో పాటు సంస్థ ప్రతినిధులు, ఉత్తమ ఉపాధ్యాయుడుగా ప్రశంసా పత్రం, జ్ఞాపిక అందించి ఘనంగా శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా గురుస్ సంస్థ ప్రతినిధులకు బొల్లి సత్యనారాయణ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## ప్రమాదవశాత్తూ బావిలోపడి ఎలక్ట్రీషియన్ మృతి



**ప్రజా పక్షం/మల్యాల :** ప్రమాదవశాత్తు వ్యవసాయ బావి లో పడి ఎలక్ట్రీషియన్ మృతి చెందిన సంఘటన జగిత్యాల జిల్లా మల్యాల మండలం మ్యాడంపెల్లి గ్రామంలో ఆదివారం చోటు చేసుకుంది.మల్యాల ఎస్సై నరేష్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం మ్యాడంపెల్లిగ్రామానికి చెందిన పూకంటి శ్రీపాల్ రెడ్డి(48) వృత్తి రీత్యా ఎలక్ట్రీషన్ గా పనిచేస్తూ కుటుంబాన్ని పోషించేవాడని ఇదే క్రమంలో గ్రామానికీ చెందిన మిర్యాల అవంతి కి చెందిన వ్యవసాయ బావి మోటర్ స్టాటర్ రిపేర్ చేస్తున్న క్రమంలో ప్రమాద వశాత్తూ పక్కనే ఉన్న వ్యవసాయ బావి లో పడి ఊపిరాడక మృతి చెందినట్లు తెలిపారు. మృతుని బార్య మంజుల పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు,కాగా మృతునికి బార్య,ఇద్దరు కొడుకులు ఉన్నట్లు ఆయన తెలిపారు.

# పేదల హృదయాలపై చెరగని ముద్ర

మంత్రి లక్ష్మణ్‌కుమార్



**ప్రజాపక్షం/ధర్మపురి:** అట్టడుగు వర్గాల ప్రజల అభ్యున్నతికి తన జీవితాన్ని అంకితం చేసి దివంగత కేంద్ర మాజీ మంత్రి గడ్డం వెంకటాటస్వామి (కాకా) పేద ప్రజల హృదయాలపై చెరగని ముద్ర వేశారని రాష్ట్ర ఎస్సీ ఎస్టీ మైనారిటీ వికలాంగుల శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. జగిత్యాల జిల్లా ధర్మపురి ఎంఎల్ఏ క్యాంపు కార్యాలయంలో ఆదివారం కాకా జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దివంగత మహానేత వెంకటస్వామి చిత్రపటానికి మంత్రి అడ్లూరి పూల మాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ కాకా తన జీవితాన్ని కార్మికులు, నిరుపేదల సంక్షేమానికి దారపోశారని తెలిపారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఎలాంటి విరాళాలు తీసుకోకుండా స్వంత నిధులతో అంబేద్కర్ విశ్వవిద్యాలయం నిర్మాణం జరిపిన అరుదైన వ్యక్తి అని అన్నారు. హైదరాబాద్‌లో గుడిసెలలో నివసిస్తున్న 70 వేల నిరుపేద కుటుంబాలకు గృహపట్టాలు మంజూర్ చేయించడం ఆయన గొప్పతనానికి నిదర్శనమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు సంగనభట్ల దినేష్, ఉపాధ్యక్షులు వేముల రాజేష్, పట్టణ అధ్యక్షులు చీపిరి శెట్టి రాజేష్, దేవస్థానం అధ్యక్షులు జక్కు రవీంధర్, ఏఎంసీ చైర్మన్ చిలుముల లావణ్యలక్ష్మణ్, వైస్ చైర్మన్ నర్సింహులు, పెగడపల్లి ఏఎంసి చైర్మన్ బుర్ర రాములుగౌడ్, కస్తూరి శ్రీనివాస్, సుముఖ్ , పోచయ్య, నరేంధర్, ప్రభాకర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## డిజిపి శివధర్ రెడ్డిని కలిసిన వెలిచాల రాజేందర్ రావు



**ప్రజాపక్షం/కరీంనగర్:** తెలంగాణ డిజిపి శివధర్ రెడ్డి, ఇంటలిజెన్స్ అడిషనల్ డిజి విజయ్ కుమార్ లను ఆదివారం హైదరాబాద్ లో కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజక వర్గ ఇంచార్జీ వెలిచాల రాజేందర్ రావు మర్యద పూర్వకంగా కలిశారు.కొత్తగా బాధ్యతలు స్వీకరించిన డిజిపి, ఇంటలిజెన్స్ డీజీలకు రాజేందర్ రావు పూలబొకేలు అందించి శుభాకాంక్షలు తెలిపారు.అదేవిధంగా వారికి దసరా శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా డిజిపి తో రాజేందర్ రావు పలు అంశాలపై చర్చించారు. తెలంగాణ పోలీస్ శాఖకు దేశంలో మంచి పేరు ప్రఖ్యాతులు ఉన్నాయని, పోలీస్ శాఖలో చేపట్టిన విప్లవాత్మక కార్యక్రమాలు ఆదర్శంగా నిలుస్తున్నాయని తెలిపారు. పోలీస్ శాఖ బాధితులకు అండగా నిలుస్తూ, నిందితులపై వెంటనే చర్యలు తీసుకోవడంలో దేశంలోనే ముందంజలో ఉందని అభినందనలు తెలిపారు. రాబోయే రోజుల్లో కొత్త డిజిపి సారధ్యంలో పోలీస్ శాఖ అత్యుత్తమైన సేవలందిస్తూ మరింతగా ప్రజల మన్ననలు పొందాలని ఆకాంక్షించారు.

## దేశ శ్రేయస్సే లక్ష్యంగా ఆర్ఎస్ఎస్ పనిచేస్తుంది: ఎంపి



**ప్రజాపక్షం/ సిద్దిపేట :** దేశ శ్రేయస్సే లక్ష్యంగా ఆర్ఎస్ఎస్ పనిచేస్తుందని మెదక్ ఎంపి రఘునందన్ రావు అన్నారు. సిద్దిపేట జిల్లా కేంద్రంలోని హైస్కూల్ గ్రౌండ్‌లో ఆదివారం రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ శతజయంతి సందర్భంగా ఏర్పాటు చేసిన పద సంచాలన్ కార్యక్రమంలో ఎంపి పాల్గొని అనంతరం మీడియాతో మాట్లాడారుస. వందేళ్లుగా ఆర్ఎస్ఎస్ దేశ అభ్యున్నతికి పని చేస్తూ ప్రజల కష్ట సుఖాల్లో పాల్గొంటుందని కొనియాడారు. గ్రూపులుగా విడిపోయిన కాంగ్రెస్,వామపక్ష నేతలు ఆర్ఎస్ఎస్‌ను విమర్శించే అర్హత లేదన్నారు. జీవిత కాలంలో వారు సంఘ్‌లోని క్రమశిక్షణ నేర్చుకోలేరన్నారు. వందేళ్ల నుండి పేరు మార్చుకోకుండ ఒకే పేరుతో ఉండి దేశ నిర్మాణం కొరకు పనిచేస్తున్న సంస్థ ఆర్ఎస్ఎస్ అన్నారు. దేశ సేవకు అంకితమవుతునే భావి భారత పౌరులను అందిస్తున్న రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ కృషి మరువలేనిదన్నారు. ఈకార్యక్రమంలో బిజెపి నాయకులు, విహెచ్‌పి. భజరంగ్ దళ్ తదితరులు పాల్గొన్నారు.

## నేటి ప్రజావాణి రద్దు

**ప్రజాపక్షం/కరీంనగర్:** ప్రతి సోమవారం కలెక్టరేట్ లో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఒక ప్రకటనలో తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ విడుదలైన నేపథ్యంలో సమస్యల పరిష్కారం కోసం ప్రజల నుండి వినతులను స్వీకరించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు పేర్కొన్నారు. ప్రజావాణి కార్యక్రమం రద్దయిన విషయాన్ని జిల్లా ప్రజలు గమనించాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల కోడ్ ముగిసే వరకు ప్రజావాణి కార్యక్రమం ఉండదని పేర్కొన్నారు. ఎన్నికల కోడ్ ముగిసిన తర్వాత ప్రజావాణి కార్యక్రమం యధావిధిగా కొనసాగిస్తామని కలెక్టర్ పేర్కొన్నారు.

జగిత్యాలలో

**ప్రజాపక్షం/జగిత్యాలటౌన్:** జగిత్యాల కలెక్టరేట్‌లో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ విడుదలైన నేపథ్యంలో సమస్యల పరిష్కారం కోసం ప్రజల నుండి వినతులను స్వీకరించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు పేర్కొన్నారు. ప్రజావాణి కార్యక్రమం రద్దయిన విషయాన్ని జిల్లా ప్రజలు గమనించాలని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల కోడ్ ముగిసేంతవరకు ప్రజావాణి కార్యక్రమం ఉండదని పేర్కోన్నారు. ఎన్నికల కోడ్ ముగిసిన తర్వాత ప్రజావాణి కార్యక్రమాన్ని యధావిధిగా కొనసాగిస్తామని కలెక్టర్ ప్రకటనలో వెల్లడించారు.

# మహనీయుల స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకోవాలి

కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్:** మహనీయుల స్ఫూర్తిని మనమంతా ఆదర్శంగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.ఆదివారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో నిర్వహించిన జి.వెంకట స్వామి (కాక) జయంతి వేడుకలలో అదనపు కలెక్టర్ లు జే.అరుణ శ్రీతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మారుమూల ప్రాంతంలో జన్మించినప్పటికీ జీవితంలో గొప్ప స్థాయికి ఎదిగిన మహనీయులు జి.వెంకట స్వామి (కాక) కేంద్ర మంత్రిగా, వివిధ పదవులు చేపట్టి, ప్రజలకు సేవ చేశారని, అటువంటి మహనీయులు మన ప్రాంతంలో జన్మించడం మనందరికీ గర్వ కారణమని అన్నారు.జి.వెంకట స్వామి అందించిన స్ఫూర్తితో మనందరం పని చేయాలని, విధులు నిర్వహించే సమయంలో అట్టడుగు వర్గాల వారికి మన వంతు సహకారం అందేలా చూడాలని కలెక్టర్ సూచించారు.మన ప్రాంతంలోని పేదలకు వెంకటస్వామి అనేక సేవలు అందించారని, ప్రభుత్వ భూములను పేదలకు పంపిణీ చేయడంలో కీలకపాత్ర పోషించారని అన్నారు. కేంద్ర, రాష్ట్ర స్థాయి ప్రభుత్వాలలో కీలక పాత్ర పోషించి, పేదల అభ్యున్నతి కోసం, తెలంగాణ రాష్ట్రం కోసం నిరంతరం తపించి పని చేశారని, తెలంగాణ సమాజం పడే బాధలను అర్థం చేసుకున్నారని, ప్రజల కష్టాల నివారణకు కృషి చేశారని అన్నారు. కోల్ బెల్ట్ ఏరియాలో కార్మికుల గుండెల్లో చిరస్థాయి స్థానం పొందారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు ఎస్.సి. డెవలప్మెంట్ రవీందర్,జిల్లా క్రీడల అధికారి సురేష్ ,ఆర్డీవోలు గంగయ్య, సురేష్, కలెక్టరేట్ పరిపాలన అధికారి శ్రీనివాస్,కలెక్టరేట్ సూపర్డెంట్ లు ప్రకాష్, కేవై ప్రసాద్, కలెక్టరేట్ సిబ్బంది,జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

**ప్రజావాణి కార్యక్రమం రద్దు**

కలెక్టరేట్లో సోమవారం నాడు (06–10–2025) నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు వినతులు ఇవ్వడానికి కలెక్టరేట్‌కు రావద్దని విజ్ఞప్తి చేశారు. పంచాయతీ ఎన్నికలు మాడల్ కోడ్ అమలులో ఉన్నందున అధికారులంతా క్షేత్రస్థాయిలో ఎన్నికల విధులలో ఉన్నందున ప్రజావాణి రద్దు చేస్తున్నట్లు కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# చెక్ పోస్ట్‌ను తనిఖీ చేసిన కలెక్టర్ హైమావతి



**ప్రజాపక్షం/బెజ్జంకి:** మండల పరిధిలోని దేవక్కపల్లి రాజీవ్ రహదారి వద్ద ఎర్పాటు చేసిన ఎస్ ఎస్ టీ శిభిరాన్ని ఆదివారం జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ కె.హైమావతి క్షేత్ర స్థాయిలో పరిశీలించారు.ఈ సంధర్భంగా రిజిస్టర్‌లను వెరిఫై చేశారు.అనంతరం రాష్ట్ర ఎన్నికల కమీషన్ మార్గదర్శకాల ప్రకారం 24/7ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని సూచించారు.

**వెంకటస్వామి జయంతి కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్**

**సిద్దిపేట :** సిద్దిపేట జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన సిద్దిపేట మాజీ ఎంపి వెంకటస్వామి జయంతి వేడుకల్లో జిల్లా కలెక్టర్ హైమావతి పాల్గొన్నారు. ఆదివారం జిల్లా సమీకృత కలెక్టరేట్‌లో కాకా వెంకటస్వామి జయంతి వేడుకల అధికారిక కార్యక్రమంలో వెంకటస్వామి చిత్ర పటానికి కలెక్టర్ పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వెంకటస్వామి గతంలో సిద్దిపేట నుండి ఎంపిగా ప్రాథినిత్యం వహించినట్లు తెలిపారు. పేద, బడుగు, బలహీన వర్గాల అభివృద్ధికి కృషి చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలోల కలెక్టరేట్ ఎఓ అబ్దుల్ రహామాన్, షెడ్యూల్డు కులాల అభివృద్ధి శాఖ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. **ఎన్నికల కోడ్ ముగిసే–వరకు ప్రజావాణి కార్యక్రమం రద్దు**

స్థానిక సంస్థల ఎన్నికల నియామవళీ అమలులో ఉన్నందున 6న నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ హైమావతి తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల కోడ్ ముగిసేవరకు కలెక్టరేట్‌లో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని తాత్కాలికంగా రద్దు చేసినందున ప్రజావాణి కార్యక్రమం కోస ం కలెక్టరేట్‌కు ఎవరు రావద్దని జిల్లా కలెక్టర్ హైమావతి తెలిపారు.

# దొంగ ఓట్లతో దొడ్డిదారిన బిజెపి అధికారంలోకి వస్తుంది

సుడా చైర్మన్, కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి



**ప్రజాపక్షం/కరీంనగర్:** దేశ వ్యాప్తంగా నమోదు చేసుకున్న దొంగ ఓట్లతో బీజేపీ అధికారంలోకి వస్తుందని, ఇప్పటికైనా కేం ద్ర ఎన్నికల సంఘం కళ్లు తెరవాలని సుడా చైర్మన్, నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటి రెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు. కరీంనగర్‌లో ఆదివారం తెలంగాణ చౌక్ లో సంతకాల సేకరణ ప్రారంబించారు.ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజాస్వామ్యం పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు ముందుకు రావాలని, ఓటు చోరిని అరికట్టడంలో అందరూ భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ఈనెల 17 లోపు కరీంనగర్ కార్పోరేషన్‌లోని అన్ని డివిజన్‌లలో డివిజన్ల అధ్యక్షులు, ఇంచార్జీలు సంతకాల సేకరణ చేయాలని, ఈ సంతకాల సేకరణ కార్యక్రమంలో ముఖ్యనాయకులు పాల్గొంటారని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. రాహుల్ గాంధీ ప్రధాన మంత్రి అయ్యేంత వరకు ఇలాంటి కుట్రలను తిప్పకొడుతామని, ఓటు చాలా విలువైనదని, బీజేపీ ఓట్ల దొంగ తనానికి పాల్పడుతుందని నరేందర్ రెడ్డి అన్నారు. 64వ డివిజన్ బాధ్యుడు పెద్దిగారి తిరుపతి అధ్వర్యంలో 64 వ డివిజన్‌కు చెందిన పి. పద్మ, కోమలత,మనీషా, ఆరీఫ్, వెన్నెల సొహైల్, శివాణి తదితురలు పత్రాలపై సంతకాలు చేశారు. ఈ కార్యక్రమంలో పీసీసీ ప్రధాన కార్యదర్శి రహ్మత్ హుస్సేన్, కొరివి అరుణ్ కుమార్, బోనాల శ్రీనివాస్, అబ్దుల్ రహ్మాన్, అహ్మద్ అలీ, గుండాటి శ్రీనివాస్, ఎండీ చాంద్ పాషా,దండి రవిందర్, కుర్ర పోచయ్య, నెల్లి సురేష్, యనమల మంజుల తదితరులు పాల్గొన్నారు.

# అబద్ధాలకు, మెసాలకు కెరాఫ్ కాంగ్రెస్ పార్టీ



**ప్రజాపక్షం/పెద్దపల్లి :** అబద్ధాలకు మాసాలకు కెరాఫ్ కాంగ్రెస్ పార్టీ, అడ్డగోలు హమిలిచ్చి అమలు చేయకుండా ప్రజలను వచించింది రెవంత్ సర్కారని రామగుండం మాజీ ఎమ్మెల్యే పెద్దపల్లి జిల్లా బి.ఆర్.ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కోరుకంటి చందర్ అన్నారు. అదివారం స్దానిక తిలక్ డౌన్ విజయమ్మ నిలయంలో ఎర్పాటు చేసిన విలేఖరుల సమావేశం లో మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ నాయకులు కౌశిక హరి పాల్గొన్నారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ బాకి కార్డును వారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికలు సమయంలో ప్రతేక్షంగా సంతకాలు చేసిన అభయహస్తం కార్డు పేరిట ప్రతి ఇంటికి అందించి నమ్మబలికి ఎన్నికల్లో గెలిచాకా హామిలను అమలు పర్చడం లేదని దినిపై స్దానిక ఎమ్మెల్యే మాక్కాన్ సింగ్ ముఖ్యమంత్రి రెవంత్ రెడ్డి సమాధానం చేప్పాలని డిమాండ్ చేశారు. 420 హామీలు, ఆరు గ్యారెంటీలు ఇచ్చి, 100 రోజుల్లో అమలు చేస్తామని చెప్పి 22 నెలలు గడుస్తున్నా వాటి ఊసే ఎత్తడం లేదని దుయ్య బట్టారు. వృద్ధులు, వితంతువులు, బీడీ కార్మికులు, దివ్యాంగులకు డబుల్ పెన్షన్లు, ఆడబి డ్డల వివాహానికి తులం బంగారం, పాఠశాలలు, కళాశాలలకు వెళ్లే ఆడ పిల్లలకు సైకిళ్లు, స్కూటీలు, రైతులకు రుణమాఫీ, నిరుద్యోగ యువతకు జాబ్ క్యాలెండర్, విద్యా భరోసా, ఉచిత కరెంట్, గ్యాస్ వంటి పథకాల్లో ఏ ఒక్కటీ సక్రమంగా అమలు చేయలేదన్నారు. ఉద్యమకారులకు 250చదరపు గజాల ఇంటి స్థలం, రూ.5 లక్షలు ఇస్తామని నమ్మించి మో సం చేశారన్నారు.రాజీవ్ యువ కిరణాల పేరుతో నాలుగు సార్లు దరఖాస్తులు తీసుకుని, ఇప్పుడు వాటి ఊసే ఎత్తడం లేదన్నారు. ఈ విలేఖరుల సమావేశం లో మాజీ డిప్యూటీ మేయర్ నడిపెల్లి అభిషేక్ రావు, చెలకలపల్లి శ్రీనివాస్,బోడ్డు రవీందర్, బోడ్డుపల్లి శ్రీనివాస్, ఇంజపురి నవీన్ కుమార్, మేతుకు దేవరాజ్ ,నారాయణదాసు మారుతి,నీరటి శ్రీనివాస్, మేడి సదానందం, దొమ్మేటి వాసు, సట్టు శ్రీనివాస్ ,బుర్ర వెంకటేష్, ఇరుగురాళ్ల శ్రావన్, కొడి రామకృష్ణ, పాల్గొన్నారు.

## గంజాయి సేవిస్తూ అమ్మిన వ్యక్తులపై కేసు


**ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట:** గంజాయి సేవిస్తూ,అమ్మిన వ్యక్తులపై ఉదయం తొమ్మిది గంటలకు గ్రామశివారులో ఉన్న ఎల్లమ్మ కమాన్ వద్ద ఇద్దరు అనుమానస్పదంగా కనిపించారు.కారం శ్యాంకుమార్,రేసుఅక్షయ్‌లు గుర్తించి పట్టుకుని పోలీసులు విచారించారు.హైదరాబాద్‌లో గంజాయి తక్కువ ధరకు కొనుగోలు చేసి ఎల్లారెడ్డిపేటలో ఎక్కువధరకు అమ్మడానికి వచ్చామని పోలీసుల విచారణలో వెల్లడైంది.వారివద్ద 160 గ్రాముల గంజాయి స్వాధీనం చేసుకుని వారిపై కేసునమోదు చేసి జ్యూడిషియల్ కస్టడికి తరలించామని ఎస్సై రాహుల్‌రెడ్డి మీడియాతో వెల్లడించారు.

## 11న ధర్మపురికి చాగంటి రాక



**ప్రజాపక్షం/ధర్మపురి:** ప్రముఖ పుణ్యక్షేత్రం జగిత్యాల జిల్లా ధర్మపురి క్షేత్రానికి ఈనెల 11న ప్రముఖ ఆధ్యాత్మిక ప్రవచన వేత్త చాగంటి కోటేశ్వరరావు రానున్నట్లు పీసీసీ సభ్యులు, ధర్మపురి మండల కాంగ్రెస్ అధ్యక్షులు సంగనభట్ల దినేష్ తెలిపారు. ధర్మపురిలో ఆదివారం ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ... వేద శాస్త్ర పండితులకు నిలయమైన ధార్మిక క్షేత్రం ధర్మపురి పట్టణాన్ని సందర్శించాల్సిందిగా రాష్ట్ర సంక్షేమశాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ చాగంటిని స్వయంగా కలిసి ఆహ్వానం పలుకగా ఆయన సమ్మతించారని చెప్పారు. క్షేత్రంలోని శ్రీమఠం శ్రీ సచ్చిదానంద స్వామి యాగ స్థలంలో 11, 12 తేదిలలో చాగంటి కోటేశ్వరరావు భక్తులకు ప్రవచనాలను అందిస్తారని తెలిపారు. కార్యక్రమానికి అవసరమైన అన్ని ఏర్పాట్లను మంత్రి లక్ష్మణ్ కుమార్ స్వయంగా పర్యవేక్షిస్తారని తెలిపారు. కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి ధర్మపురి శ్రీలక్ష్మి నృసింహా స్వామి దేవస్థానం ఈవో శ్రీనివాస్, చైర్మన్ జక్కు రవీంధర్ తదితరులతో చర్చించామని దినేష్ తెలిపారు. కరీంనగర్, వరంగల్, ఆదిలాబాద్, వరంగల్ ఉమ్మడి జిల్లాల ప్రజలు భారీగా తరలి రావాలని దేవస్థానం చైర్మన్ జక్కు రవీంధర్, నాయకులు వేముల రాజేష్, చిలుముల లక్ష్మణ్, సంగ నర్సింహులు , జైస్ కిరణ్ సుముఖ్, కస్తూరి శ్రీనివాస్, గుడ్ల రవీంధర్, రాపర్తి సాయికిరణ్, పోచయ్య, రాందేని మొగిలి, వొజ్జల లక్ష్మన్, పోతరాజుల తిరుపతి, ప్రభాకర్‌రావు పాల్గొన్నారు.



## ఓంకార్ దర్శకత్వంలో శ్రీచక్రం

పీపుల్ మీడియా ఫ్యాక్టరీ తాజాగా ఓంకార్ తో ఓ సినిమా చేస్తోంది. రాజుగారి గది 4: శ్రీచక్రం పేరుతో సినిమా నిర్మించబోతోంది. ఓంకార్ దర్శకత్వంలో వచ్చిన రాజుగారి గది సిరీస్‌లో భాగంగా శ్రీచక్రం పేరుతో సినిమా రూపొందించనున్నారు. 'ఎ డివైన్ హర్రర్ బిగిన్స్' అనే పవర్ ఫుల్ ట్యాగ్‌లైన్‌తో శ్రీచక్రం ఒక కొత్త అధ్యాయానికి శ్రీకారం చుట్టనున్నారు. పురాణ విశ్వాసాలు, హిడెన్ సీక్రెట్స్, మరచిపోయిన వార సత్వాలపై ఆధారంగా రూపుదిద్దుకున్న డివైన్ హారర్‌కామెడీ 'శ్రీచక్రం'. రహస్యాలతో నిండిన 'కాలికాపురం' అనే గ్రామం నేపథ్యంగా నడిచే ఈ కథ ఇది. ఆధ్యాత్మిక యాత్రలా సాగుతూ, మిస్టిసిజంతో నిండి, సస్పెన్స్ థ్రిల్స్, మాస్ హ్యూమర్ మూమెంట్స్ తో ఓంకార్ ఈ సినిమాను తీర్చిదిద్దనున్నారు. ఈ చిత్రానికి సమీర్ రెడ్డి సినిమాటోగ్రఫీ, తమ్మిరాజు ఎడిటర్. శ్రీ నాగేంద్ర తంగల ప్రొడక్షన్ డిజైనర్ కాగా, అజ్జు మహాకాళి డైలాగ్ రైటర్. ఈ చిత్రాన్ని వచ్చే ఏడాది దసరాకు విడుదల చెయ్యడానికి సన్నాహాలు చేస్తున్నారు.



## డిసెంబర్ 5న అఖండ-2

నందమూరి బాలకృష్ణ, దర్శకుడు బోయపాటి శ్రీను డైన మిక్కాంబినేషన్ లో వస్తున్న సీక్వెల్ 'అఖండ –2: తాండవం' పోస్ట్ ప్రొడక్షన్ చివరి దశలో ఉంది.14 రీల్స్ ప్లస్ బ్యానర్‌పై రామ్ ఆచంట, గోపీచంద్ ఆచంట నిర్మిస్తున్న ఈ సినిమాను తేజస్విని నందమూరి సమర్పిస్తున్నారు. అఖండ–2: తాండవం డిసెంబర్ 5 న రిలీజ్ కానుంది. బాలకృష్ణ పొడవాటి జుట్టు, మెడ నిండా పవిత్ర మాలలు, ఆభరణాలు, చేతిలో భారీ త్రిశూలం, కాషాయం, గోధుమరంగు సంప్రదాయ దుస్తులు ఆయన లుక్‌కి మైథాలజికల్, డివైన్ వైబ్ జోడించాయి. మంచుతో నిండిన బ్యాక్‌డ్రాప్‌లో కనిపించిన లుక్ అదిరిపోయింది. ఎస్. థమన్ అందిస్తున్నారు. ఈ చిత్రంలో సంయుక్త ముఖ్య పాత్రలో నటిస్తున్నారు. ఆది పినిశెట్టి ఓ పవర్ ఫుల్ పాత్రలో నటిస్తున్నారు. హర్షాలి మల్హోత్రా కీలక పాత్రలో కనిపించనున్నారు.

## అందాల తారలంతా ఒకే చోట!

### యైటీస్ హీరో, హీరోయిన్ల ఆత్మీయ కలయిక



దక్షిణ భారత సినిమా పరిశ్రమలో ప్రతి సంవత్సరం ఎంతో అద్భుతంగా జరిగే యైటీస్ స్టార్స్ రీయూనియన్ న చెన్నైలో జరిగింది. మూడు సంవత్సరాల విరామం తర్వాత జరిగిన ఈ సమావేశంలో చాలా మంది హీరో హీరోయిన్లు పాల్గొన్నారు.గతేడాదే నిర్వహించాలనుకున్నా, చెన్నైలో జరిగిన భారీ వర్షాలు, వరదల కారణంగా ఆ రీయూనియన్ వాయిదా పడింది. ఈసారి ఆ వేడుక ఆనాటి హీరో, హీరోయిన్ల ఆత్మీయ కలయికకు వేదికైంది.స్నేహం, ఐక్యత, హృదయపూర్వకమైన సమావేశం విజయవంతంగా జరిగింది. రాజ్‌కుమార్ సేతుపతి, శ్రీప్రియ దంపతులు తమ ఇంట్లోనే ఈ ఈ స్టార్స్ కు ఆతిథ్యం ఇచ్చారు. లిస్సీ లక్ష్మి, పూర్ణిమ భగ్యరాజ్, ఖుష్బూ సుందర్, సుహాసిని మణిరత్నం ఈ కార్యక్రమాన్ని కోఆర్డినేట్ చేశారు. మొత్తం 31 మంది నటులు ఈ రీయూనియన్‌లో పాల్గొన్నారు. తమిళనాడు, కేరళ, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్ తో పాటు హిందీ పరిశ్రమ నుండి కూడా స్టార్స్ వచ్చారు. జ్ఞాపకాలు, అనుభవాలు పంచుకుంటూ ఆత్మీయంగా గడిపారు. యైటీస్ స్టార్స్ రీయూనియన్ గురించి మెగాస్టార్ చిరంజీవి సోషల్ మీడియాలో పోస్ట్ షేర్ చేశారు. 80 నాటి స్నేహితులతో ప్రతి రీయూనియన్ మధుర జ్ఞాపకాల వీధిలో ఒక నడకలా ఉంటుంది. నవ్వులు, ఆప్యాయత, పాత జ్ఞాపకాలు తలుచుకుంటూ ఆనందం, ప్రేమతో గడుస్తుంది. ఎన్ని సార్లు కలిసినా, ప్రతి సారి కొత్తగా, మొదటిసారి కలిసినట్టే సంతోషంగా అనిపిస్తుంది అని చిరంజీవి పేర్కొన్నారు. చిరంజీవి, వెంకటేష్, జాకీ ష్రాఫ్, శరత్‌కుమార్, రాజ్‌కుమార్ సేతుపతి, శ్రీప్రియ, నదియా, రాధ, సుహాషిని, రమ్య కృష్ణన్, జయసుధ, సుమలత, రెహమాన్, ఖుష్బూ, భాగ్యరాజ్, పూర్ణిమా భాగ్యరాజ్, లిస్సీ, నరేష్, సురేష్, శోభన, మేనక, రేవతి, ప్రభు, జయరామ్, అశ్వతీ జయరామ్, సరిత, బాను చందర్, మీనా, లత, స్వప్న, జయశ్రీ పాల్గొన్నారు.

## 31న 'ఆర్యన్' విడుదల

విష్ణు విశాల్ స్టూడియోస్, శుభ్ర ఆర్యన్ రమేష్ లతో కలిసి నిర్మించిన 'ఆర్యన్' అనే అనే సినిమా విడుదలకు సిద్ధమైంది . విష్ణు విశాల్ హీరోగా నటిస్తున్న ఈ చిత్రానికి ప్రవీణ్ కె దర్శకత్వం వహించారు. ఆర్యన్ చిత్రం అక్టోబర్ 31న విడుదల కానుంది. హీరో నితిన్ తండ్రి ప్రముఖ పంపిణీ దారుడు సుధాకర్ రెడ్డి ఈ చిత్రాన్ని ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో శ్రేష్ట్ మూవీస్ ద్వారా విడుదల చేయనున్నారు. శ్రేష్ట్ మూవీస్ గతంలో విక్రమ్, అమరన్, థగ్ లైఫ్ వంటి చిత్రాలను విడుదల చేశారు. సెల్వరాఘవన్, శ్రద్ధా శ్రీనాథ్, మానస చౌదరి కీలక పాత్రల్లో నటిస్తున్న ఈ చిత్రంలో విష్ణు విశాల్ పోలీస్ ఆఫీసర్ పాత్రలో నటిస్తున్నారు. సాయి రోనక్, తారక్ పొన్నప్ప, మాల పార్వతి, అవినాష్, అభిషేక్ జోసెఫ్ జార్జ్ సహాయక పాత్రల్లో నటిస్తున్నారు. విష్ణు విశాల్ ఎఫ్ ఐ ఆర్ చిత్రానికి దర్శకత్వం వహించిన మను ఆనంద్ ఈ చిత్రానికి సహ రచయితగా పనిచేశారు. హరీష్ కన్నన్ సినిమాటోగ్రాఫర్‌గా వ్యవహరించగా, గిబ్రాన్ సంగీతం, శాన్ లోకేష్ ఎడిటర్ గా పని చేస్తున్నారు.



## మహాశక్తిగా నయనతార



నయనతార లీడ్ రోల్‌లో సుందర్ సి దర్శకత్వంలో తమిళ చిత్ర పరిశ్రమలోని నిర్మాణ సంస్థలలో ఒకటైన వెల్స్ ఫిల్మ్ ఇంటర్నేషనల్, ఐవీ ఎంటర్‌టైన్‌మెంట్‌తో కలిసి బిగ్గెస్ట్ పాన్ ఇండియా ఎంటర్‌టైనర్‌లలో ఒకటైన 'మూకుతి అమ్మన్ 2'ను నిర్మిస్తోంది. అవ్ని సినిమాక్స్ (పి) లిమిటెడ్ రౌడీ పిక్చర్స్ సహ నిర్మాతలు. మూకుతి అమ్మన్ పార్ట్ 1 భారీ విజయాన్ని సాధించింది, తెలుగు డబ్బింగ్ వెర్షన్ అమ్మోరు తల్లికి బ్లాక్ బస్టర్ రెస్పాన్స్ లభించింది.మూకుతి అమ్మన్ 2' తెలుగు టైటిల్‌ని అనౌన్స్ చేశారు. ఈ చిత్రానికి మహాశక్తి అనే టైటిల్ పెట్టారు. నయనతారని అమ్మవారి రూపంలో ఫస్ట్ లుక్ పవర్‌ఫుల్‌గా వుంది. సుందర్ సి, నయనతార తొలిసారి కలిసి నటిస్తున్నారు. ఈ చిత్రానికి హిప్ హాప్ ఆది సంగీతం అందిస్తున్నారు. గోపీ అమర్‌నాథ్ సినిమాటోగ్రాఫర్, ఫెన్నీ ఆలివర్ ఎడిటర్. వెంకట్ రాఘవన్ సంభాషణలు అందిస్తున్నారు, గురురాజ్ ఆర్ట్ వర్క్‌లను పర్యవేక్షిస్తున్నారు. రాజశేఖర్ యాక్షన్ సన్నివేశాలను కొరియోగ్రఫీ చేస్తున్నారు. ఈ చిత్రం అన్ని దక్షిణ భారత భాషలు, హిందీలో పాన్ ఇండియా విడుదల కానుంది.



## హైలెస్సో ఫస్ట్ లుక్

సుధీర్ ఆనంద్ (సుడిగాలి సుధీర్) హీరోగా ప్రసన్న కుమార్ కోట దర్శకత్వం వహిస్తున్న చిత్రం హైలెస్సో. వజ్ర వారాహి సినిమాస్ బ్యానర్‌పై శివ చెర్రీ, రవికిరణ్ నిర్మిస్తున్నారు. ఇటీవల షూటింగ్ ప్రారంభించుకున్న ఈ సినిమా ఫస్ట్ లుక్ రిలీజ్ చేశారు. ఈ సినిమాలో నటాషా సింగ్, నక్ష శరణ్ హీరోయిన్లుగా నటించగా, ప్రముఖ కన్నడ నటి అక్షర గౌడ కీలక పాత్రలో కనిపించనున్నారు.

శ్రావణ్ కుమార్ రాందిని హీరోగా పరిచయం చేస్తూ హై జాయ్ కమర్షియల్స్ బ్యానర్ సినిమాను నిర్మిస్తోంది. ఈ సంస్థ ప్రొడక్షన్

## పూరి శిష్యుడి సినిమా షురూ




నెం.1గా నిర్మాణమవుతున్న ఈ సినిమాతో ప్రముఖ దర్శకుడు పూరి జగన్నాథ్ దగ్గర అసిస్టెంట్ డైరెక్టర్‌గా పనిచేసిన నాగ వ్యాస్ డైరెక్టర్ గా మారుతున్నారు.ఈ సినిమా పూజా కార్యక్రమాలతో లాంఛనంగా ప్రారంభోత్సవం జరుపుకుంది. ఈ చిత్ర ప్రారంభోత్సవానికి ప్రముఖ యాక్టింగ్ ట్రైనర్ సత్యానంద్ అతిథిగా హాజరై కెమెరా స్విచ్ఛాన్ చేశారు.



## 10న శశివదనే విడుదల

రక్షిత్ అట్లూరి, కోమలి ప్రసాద్ జంటగా నటించిన చిత్రం 'శశివదనే'. గౌరీ నాయుడు సమర్పణలో ఏజీ ఫిలమ్స్ కంపెనీ, ఎస్.వి.ఎస్ స్టూడియోస్ బ్యానర్స్‌పై అహితేజ బెల్లంకొండ, అభిలాష్ రెడ్డి గోడల సినిమాను నిర్మించారు. సాయి మోహన్ ఉబ్బన దర్శకత్వం వహించారు. అక్టోబర్ 10న రిలీజ్ కానున్న ఈ మూవీ మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా హీరోయిన్ కోమలి ప్రసాద్ మాట్లాడుతూ కథలో సన్నివేశాల డిమాండ్ ను బట్టే లిప్ కిస్ ఇచ్చానని శశివదనే హీరోయిన్ కోమలి ప్రసాద్ చెప్పారు. ఈ సినిమాలో హీరోకు ఇచ్చే లిప్ కిస్ లో ఓకే అర్థం ఉంటుందని, అసలు ఎందుకు లిప్ కిస్ ఇచ్చాను అనేది సినిమా చూస్తేనే స్పష్టంగా తెలుస్తుందని అనే పేర్కొన్నారు. లిప్ కిస్ అనేది భూతద్దంలో చూడాల్సిన పనిలేదని, లిప్ కిస్ గురించి ఇంత కంటే ఎక్కువ చెప్తే కథను రివీల్ చేసినట్టు ఉంటుందని తెలిపారు.




## 'కాకా' స్ఫూర్తితోనే.. ప్రజాప్రభుత్వం ముందుకు సాగుతోంది

### బిసి సంక్షేమ శాఖమంత్రి పొన్నం ప్రభాకర్

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** కేంద్ర మాజీమంత్రి జి.వెంకటస్వామి(కాకా) స్ఫూర్తితోనే ప్రజాప్రభుత్వం ముందుకు సాగుతోందని రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. దేశంలోనే గొప్ప కార్మిక నాయకుడిగా నిలిచిపోయారని కొనియాడారు. హైదరాబాద్ రవీంద్ర భారతిలో ఆదివారం కేంద్ర మాజీ మంత్రి జి.వెంకటస్వామి జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మంత్రులు పొన్నం ప్రభాకర్, జూపల్లి కృష్ణారావు, వివేక్ వెంకటస్వామి, ఎంపి వంశీకృష్ణ, ఎమ్మెల్యే వినోద్, పలువురు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వినోద్ జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలు ప్రారంభించారు. అనంతరం మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ రాజకీయ చరిత్రలో కొందరి పేర్లు చిరస్మరణీయంగా నిలిచిపోతాయన్నారు. అందులో కాకా పేరు అగ్రస్థానంలో ఉంటుందన్నారు. కార్యకర్తగా మొదలై కేంద్రమంత్రిగా ఎదిగారని తెలిపారు. కార్మిక రంగంలో కాకా తీసుకొచ్చిన సంస్కరణలు ఎవరు తేలేదన్నారు. బడుగు, బలహీన వర్గాల గొంతుకగా కాకా నిలిచారని కొనియాడారు. తెలంగాణ తొలి, మలి దశ ఉద్యమాల్లో పోరాటం చేసి, స్వరాష్ట్రంలోనే ప్రాణాలు వదిలిన గొప్ప వ్యక్తి కాకా అని కొనియాడారు. మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ కాకా వెంకటస్వామి అంబేద్కర్ బాటలో నడిచి పేద ప్రజలకు సేవ చేస్తే, ఆయన వారసులు మంత్రి వివేక్, వినోద్‌లు కాకాబాటలో ప్రజాసేవ చేస్తున్నారని అన్నారు. పేదవాళ్లపైన తపన, మక్కువతో ఆయన ఎంతో సేవ చేశారన్నారు. మంత్రి వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ కాకా నిరంతరం కార్మికుల గురించే ఆలోచించే వారని అన్నారు. కాంగ్రెస్‌లో కాకా అంచెలంచెలుగా ఎదిగారన్నారు. ప్రైవేట్ సెక్టార్‌లో పెన్షన్ స్కీం తీసుకొచ్చింది కాకానే అని తెలిపారు. ఆయన వల్లే సింగరేణి బతికి బయటపడిందన్నారు. రూ.400 కోట్ల రుణాలు ఇప్పించి సింగరేణిని కాపాడారని చెప్పారు. వైఎస్ఆర్‌తో మాట్లాడి ప్రాణహిత, చేవెళ్ల ప్రాజెక్టును తీసుకొచ్చారన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రాణహితను పక్కన పెట్టేసిందని విమర్శించారు. పేద పిల్లల విద్యకు అంబేద్కర్ విద్యాంస్థలు అందించారన్నారు. ఎంపి గడ్డం వంశీకృష్ణ మాట్లాడుతూ కాకా వెంకటస్వామి స్ఫూర్తితో ఆయన అడుగుజాడల్లో నడుస్తానని అన్నారు. కాకా మాటిస్తే తప్పలేదని, ఆయనను స్ఫూర్తిగా తీసుకుని ముందుకు సాగుతానని తెలిపారు.

## రాష్ట్రంలో సొంత పథకాలకు కేంద్రం నిధులు

### బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్ రావు



**ప్రజాపక్షం/హైదరాబాద్ :** కేంద్ర ప్రభుత్వం తెలంగాణకు అందిస్తున్న నిధును రాష్ట్ర పాలకులు తమ సొంత పథకాలకు మళ్లించుకుంటున్నారని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు అన్నారు. హైదరాబాద్ నాంపల్లిలోని పార్టీ రాష్ట్ర కార్యాలయంలో ఆదివారం బిజెపి పదాధికారుల సమావేశం నిర్వహించారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, పార్టీ ఎంపిలు, ఎమ్మెల్యేలు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహం, అభ్యర్థుల ఎంపికపై సమావేశంలో చర్చించారు. ఈ సందర్భంగా రాంచందర్ రావు మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో కూడా కేంద్రం నుంచి వచ్చిన నిధుల విషయంలో ప్రజలను మళ్లించారన్నారు. ఇప్పుడు కూడా రాష్ట్రంలో నిధులు లేక కేంద్ర ప్రభుత్వ నిధుల కోసం ఎదురు చూస్తున్నారని అన్నారు. సడక్ యోజనలో రోడ్లు, వనమహోత్సవానికి నర్సరీల ఏర్పాటు, శ్మశాన వాటికలకు కేంద్ర ప్రభుత్వ నిధులు అందించిందని తెలిపారు. ప్రధాని మోదీ వచ్చిన తరువాత రూరల్ తెలంగాణ ఎలా అభివృద్ధి అయ్యిందో బిజెపి కార్యకర్తలు ప్రజలకు వివరించాలని సూచించారు.



## రణనినాదం

(మూడవ పేజీ తరువాయి)

ఉందని ఆంధ్రా మహాసభ ద్వారా నైజాం పతనానికి నాంది పలికిన ఖమ్మంలో శత వసంత వేడుకల ముగింపు సభ జరగడం అభినందనీయమన్నారు. పలు చారిత్రిక ఉద్యమాలకు, పోరాటాలకు నిలయమైన ఖమ్మం శ్రామిక జనవాణిని వినిపించడంలో ముందువరుసలో నిలిచిందన్నారు. కమ్యూనిస్టు పార్టీ 1925లోనే దున్నే వానికే భూమి అనే నినాదంతో భూసమస్యను ఎజెండా మీదకు తెచ్చిందని నారాయణ తెలిపారు. భారతదేశ వ్యాప్తంగా జరిగిన బహు పోరాటాలకు వేదికగా కమ్యూనిస్టు పార్టీ నిలిచిందన్నారు. బ్రిటిష్‌కు వ్యతిరేకంగా పోరాడి సంపూర్ణ స్వాతంత్ర్య నినాదాన్ని ఇచ్చిందే కమ్యూనిస్టులని అటువంటి పార్టీ ఇప్పుడు దేశంలోని ప్రజాస్వామ్యక వ్యవస్థల పరిరక్షణకు పునరంకితమవుతుందని ఛండీఘడ్ మహాసభ ఇదే పిలుపునిచ్చిందని నారాయణ గుర్తు చేశారు. స్వాతంత్ర్య పోరాటంలోనూ ఆ తర్వాత సామాజిక చైతన్యం కోసం జరిగిన ఏ పోరాటంతో సంబంధం లేని దేశ ద్రోహులు దేశభక్తులుగా చెలామణి అవుతున్నారని ఆయన ఆరోపించారు. బ్రిటిష్‌లో అనుకూలురు దేశంలో అధికారంలో కొనసాగుతుంటే బ్రిటిష్ వ్యతిరేకులు బ్రిటిష్ అనుకూలురపై విపక్షంలో ఉండి పోరాటాలు సాగిస్తున్న ప్రత్యేక పరిస్థితి ఇప్పుడు దేశంలో నెలకొందన్నారు. ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వాలను ఆక్షేపిస్తున్న గవర్నర్లను చూస్తున్నామని వీళ్లు ప్రజాస్వామ్యక వ్యవస్థలను కాపాడతారా అని నారాయణ ప్రశ్నించారు. రాజ్యాంగాన్ని బిజెపి ధ్వంసం చేస్తుందని ఫెడరల్ స్ఫూర్తికి తిలోదకాలు ఇచ్చిందని ఆయన తెలిపారు. 12 మందిని చంపితే కానీ నిర్దోషిగా బయటకు రాలేని అమిత్‌షా మావోయిస్టులను తుదముట్టిస్తామని అంటున్నాడని మావోయిస్టులు అంతం కావచ్చు కానీ ఆ సిద్ధాంతం అంతం కాదని నారాయణ తేల్చి చెప్పారు. బ్లాక్‌మెయిల్ రాజకీయాలతో మోడీ పాలన సాగిస్తున్నారని ఈ దేశంలో ప్రభుత్వ రంగంలో ఒక సంస్థను నెలకొల్ప లేదని ఒక ప్రాజెక్టు నిర్మించ లేదని వంచనతోనే అధికారంలో కొనసాగుతున్నారన్నారు. డెకాయిట్లకు, దోపిడీదారులకు బెయిల్ వచ్చినా వరవరరావులాంటి వ్యక్తులకు రాకపోవడం శోచనీయమన్నారు. దేశాన్ని ముక్కలు కానివ్వం అనే నినాదంతో పాటు గ్రామ గ్రామానికి కమ్యూనిస్టు పార్టీ విస్తరణే లక్ష్యంగా శత వసంత సభను నిర్వహించడం జరుగుతుందని నారాయణ తెలిపారు.

అధ్యక్షత వహించిన సాంబశివరావు మాట్లాడుతూ త్యాగాల చరిత్రతో కమ్యూనిస్టులు ముందుకు సాగుతుంటే స్వార్థ చింతనతో ఆర్ఎస్ఎస్ అధికారమే లక్ష్యంగా పని చేస్తుందన్నారు. కమ్యూనిస్టులు ప్రజలను ఐక్యం చేస్తుంటే ఆర్ఎస్ఎస్ ప్రజలను విచ్ఛిన్నం చేసే దిశగా ముందుకు సాగుతుందన్నారు. గొప్ప మానవతా సిద్ధాంతం కమ్యూనిజమని దీనికి మరణం లేదన్నారు. సిపిఐ సీనియర్ నాయకులు పువ్వాడ నాగేశ్వరరావు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బాగం హేమంతరావు తదితరులు ప్రసంగించగా సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ ఆహుతులను వేదిక మీదకి ఆహ్వానించారు. ఈ సమావేశంలో సిపిఐ జాతీయ నాయకులు చాడ వెంకటరెడ్డి, అజీజ్‌పాషా, ఎంఎల్‌సి నెల్లికంటి సత్యం, అక్కినేని వనజ, ముప్పాల నాగేశ్వరరావు, జల్లి విల్సన్, రావుల వెంకయ్య, ఈశ్వరయ్య, జాతీయ సమితి సభ్యులు ఎస్‌కె సాబీర్‌పాషా ఖమ్మం నగర ప్రముఖులు ఎంఎఫ్ గోపీనాథ్, డాక్టర్ పి.గోర్కీ, డాక్టర్ వై.ప్రసాద్, రవి మారుత్, రమణారావు, కేసా వీరన్న, సాంబశివారెడ్డి, సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శులు తక్కెళ్లపల్లి శ్రీనివాసరావు, ఈటి నర్సింహా, కార్యదర్శి వర్గ సభ్యులు కె.శంకర్, బోస్, రాష్ట్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్ మౌలానా, ఏఐటియుసి నాయకులు సీతారామయ్య, యూసుఫ్, బాలరాజు, రాజ్‌కుమార్, వివిధ ప్రజా సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు. ముగింపు సభను పురస్కరించుకుని పలువురు భారీగా విరాళాలు సమర్పించారు.




### పుదుచ్చేరి, తమిళనాడు నుంచి జన సమీకరణ



పుదుచ్చేరి, తమిళనాడు రాష్ట్రాల నుంచి కూడా శతాబ్ది ఉత్సవ ముగింపు సభకు ప్రజలను సమీకరించనున్నట్లు ఆయా రాష్ట్రాల బాధ్యులు, జాతీయ కార్యవర్గ సభ్యులు టిఎం మూర్తి, పుదుచ్చేరి రాష్ట్ర కార్యదర్శి సలీంలు తెలిపారు. తెలంగాణ ప్రాంతంతో పుదుచ్చేరికి ఉద్యమ సారూప్యత ఉందని సలీం తెలిపారు. తెలంగాణ మాదిరే పుదుచ్చేరిలోనూ సాయుధ పోరాటం జరిగిందని సిపిఐ నాయకులు సుబ్బయ్య పుదుచ్చేరి జాతిపితగా పేరొందారన్నారు. టిఎం మూర్తి మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ స్ఫూర్తికి తగిన రీతిలో ఆహ్వాన సంఘ సన్నాహక సమావేశం జరుగుతుందని తమిళనాడు రాష్ట్రం నుంచి 10వేల మందికి పైగా కార్యకర్తలను తరలిస్తామని ఆయన తెలిపారు.


### సభ విజయవంతానికి సంపూర్ణ సహకారం : రామకృష్ణ



డిసెంబర్ 26న భారత కమ్యూనిస్టు పార్టీ శతాబ్ది ఉత్సవాల ముగింపు సందర్భంగా జరిగే సభకు ఆంధ్రప్రదేశ్ నుంచి సంపూర్ణ సహకారం అందిస్తామని సిపిఐ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శి, జాతీయ కార్యదర్శి వర్గ ఆహ్వానితులు కె. రామకృష్ణ తెలిపారు. ప్రస్తుత పరిస్థితుల్లో కమ్యూనిస్టుల అవసరం పెరుగుతుందని అవసరాలకు అనుగుణంగా ఉద్యమ కార్యాచరణతో ముందుకెళ్లాలని పిలుపునిచ్చారు. డిసెంబర్ 26 సభకు ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాల నుంచి ప్రజలను పెద్ద ఎత్తున కదిలిస్తామని బహిరంగ సభకు సంబంధించి అన్ని విషయాల్లోనూ పాలు పంచుకుంటామని రామకృష్ణ స్పష్టం చేశారు.

### ఆర్ఎస్ఎస్‌ది అధికార కాంక్ష

#### – పల్లా వెంకటరెడ్డి



ఆర్ఎస్ఎస్‌ది అధికార కాంక్ష అని వందేళ్ల చరిత్రలో ప్రజల గురించి ఏనాడు పనిచేసిన దాఖలాలు లేవని ఆర్ఎస్ఎస్ అంటే విభజన, విధ్వంసం మాత్రమేనని సిపిఐ జాతీయ కార్యదర్శి పల్లా వెంకటరెడ్డి తెలిపారు. సన్నాహక సమావేశంలో పల్లా వెంకటరెడ్డి మాట్లాడుతూ ఉద్యమ గుమ్మం ఖమ్మంలో శత వసంత ముగింపు సభ జరగనుండడం గొప్ప విశేషమని ఆయన అన్నారు. కమ్యూనిస్టులు ఒక సైద్ధాంతిక నిర్మాణంతో రాజకీయ లక్ష్యం కోసం పనిచేస్తున్నారని బలహీన పడవచ్చు కానీ పునరుత్తేజం తథ్యమని వెంకటరెడ్డి తెలిపారు. కమ్యూనిస్టులు ఉంటేనే ఈ సమాజానికి, ఈ దేశానికి రక్షా అని ఆయన తెలిపారు. కమ్యూనిస్టుల అవసరం పెరుగుతున్న దశలో మరింత ఐక్య ఉద్యమాలు అవసరమన్నారు. కొంత మంది అలవికాని హామీలు ధన ప్రభావం ఇతరత్రా కారణాలతో ఎన్నికల్లో సానుకూల ఫలితాలు సాధించి ఉండవచ్చునని ఆయన అభిప్రాయపడ్డారు. కమ్యూనిస్టులే ఈ దేశానికి రక్ష, రాజకీయ ప్రత్యామ్నాయం అని వెంకటరెడ్డి తెలిపారు.

## కార్యాచరణ రూపకల్పన

(మూడవ పేజీ తరువాయి)

సిపిఐ జాతీయ కంట్రోల్ కమిషన్ ఛైర్మన్ కె. నారాయణ ఆరోపించారు. బీహార్‌తో సహా పలు రాష్ట్రాల్లో ప్రోత్సాహాలను అందిస్తూ ప్రజలను వంచించేందుకు ప్రయత్నిస్తుందని ఇందు కొరకు వేల కోట్ల రూపాయలను డంపు చేసిందని ఆయన తెలిపారు. ఇప్పటికే బిజెపి దొల్లతనం దొంగ ఓట్లతో బయటపడిందన్నారు. బిజెపి అంతా బాగున్నట్లు భ్రమింపజేస్తుందని వాస్తవానికి క్షేత్రస్థాయిలో బిజెపి బలహీనపడుతుందని నారాయణ తెలిపారు. ప్రజల్లో ప్రజాస్వామ్యత భావజాలం బలంగా ఉందని బిజెపి ప్రజాస్వామ్య వ్యతిరేక చర్యలను ప్రజలు నిరసిస్తున్నారని ఆయన తెలిపారు. జిఎస్టి తగ్గింపు వ్యవహారం కార్పొరేట్ కంపెనీల పండుగ ఆఫర్ లాంటిదని కంపెనీలు ధర పెంచి తగ్గిస్తుదంటాయని జిఎస్టి తగ్గింపు కూడా అటువంటిదేనన్నారు. జిఎస్టి పేరుతో తొమ్మిదేళ్ల కాలం రూ.15లక్షల కోట్లు కేంద్ర ప్రభుత్వం ప్రజల నుంచి లూటీ చేసిందని నారాయణ తెలిపారు. రూ.16లక్షల కోట్లు దోపిడీ చేసిన 29 మంది కార్పొరేట్ అధిపతులకు కేంద్ర ప్రభుత్వానికి పెద్ద తేడా లేదన్నారు. దేశంలో డిజిటల్ దోపిడీ పెరిగి పోతున్నదని ఏఐ మాయాజాలం పెరిగిపోతున్నదని ఆయన తెలిపారు. ఏఐ పేరుతో ఒక మాయా ప్రపంచాన్ని సృష్టించి దోపిడీకి పాల్పడుతుందన్నారు. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పేరుతోనే ఒక ప్రకటన విడుదల చేసి వందల కోట్ల రూపాయలు దోపిడీ చేసేందుకు ప్రయత్నం జరుగుతుందన్నారు. కమ్యూనిస్టులుగా ఈ సాంకేతిక పరిజ్ఞానం గురించి ప్రజలను జాగృతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. సోషల్ మీడియాను విరివిగా వినియోగించుకోవాలని నారాయణ తెలిపారు. దేశంలో కమ్యూనిస్టులకు సామాజిక పునాది సానుకూలం కాకపోయినా కమ్యూనిస్టుల ద్వారానే సమాజ మార్పు జరుగుతుందని ఆయన తెలిపారు. ఆర్ఎస్ఎస్ వందేళ్లలో దోపిడీ వ్యవస్థను పదిలం చేసిందని తన భావజాలాన్ని ప్రచారం చేస్తుందని కాని కమ్యూనిస్టు పార్టీ దోపిడీ వ్యవస్థ అంతం కోసం ప్రయత్నిస్తున్నదని ఆర్ఎస్ఎస్ సిపిఐ పరస్పర విరుద్ధ భావాజాలం కలిగి ఉన్నాయని ఆయన తెలిపారు. మార్పు అనివార్యమని అది కమ్యూనిస్టుల ద్వారానే జరుగుతుందన్నారు. పార్టీ శత సంవత్సరాల సంబరాల సందర్భంగా దేశ వ్యాప్తంగా జన సేవాదళ్ కార్యక్రమాలను విస్తృత పర్చాలని వేల మంది కార్యకర్తలను తయారు చేయాలని నారాయణ పిలుపునిచ్చారు.

Printed & Published on behalf of M/s Navachethana Vignana Samithi by its president **Palla Venkat Reddy,** Printed at M/s Navachethana Vignana Samithi, 12-1-493/VA, Giriprasad Bhavan, Bandlaguda (Nagole), GSI Post Hyderabad-500068, Telangana State, Published at Baddam Yella Reddy Bhavan, Ganesh Nagar, KARIMNAGAR 505001 Telangana State. RNI TELTEL /2018/76746, **Editor : Makkena Subbarao,** E-mail : editorprajapaksham@gmail.com